# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక 219, | పేజీలు -12 | సోమవారం - 08 - జూన్ - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు.. భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!



భారతీయ యువత ఎవరి మాటలకు లొంగబోదన్న నితిన్ నబిన్
యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శలు
దేశ పురోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న బీజేపీ చీఫ్

## భారత్‌పై ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు.. తగ్గుతున్న జననాల రేటుపై ఆందోళన



భారత్‌లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందన్న మస్క్
మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను ప్రస్తావిస్తూ మస్క్ 'ఎక్స్' పోస్ట్
ప్రతిస్థాపన స్థాయి 2.1 కంటే కిందకు పడిపోయిన జననాల రేటు

## ఖనిజాన్వేషణలోనూ ఏఐ... రూ.100 కోట్లతో భారత్ భారీ ముందడుగు



ఖనిజాన్వేషణ కోసం రూ.100 కోట్లతో ప్రత్యేక కేంద్రం
బెంగళూరులో ఏర్పాటు చేయనున్న జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వినియోగం

## రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం
- మీకు హిట్లరే స్ఫూర్తి అంటూ ఎద్దేవా
- మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా అని విమర్శ
- తమ పాలన అంబేద్కర్, గాంధీ ఆశయాలకు అనుగుణమని వెల్లడి
- బెంగళూరులో రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా పోస్ట్



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డికి హిట్లరే స్ఫూర్తి అని, ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో

## 'హైడ్రా'కు హిట్లరే స్ఫూర్తి.. సీఎం రేవంత్ వ్యాఖ్యలతో దుమారం

- హిట్లర్ స్ఫూర్తితోనే హైడ్రా ఏజెన్సీని ఏర్పాటు చేశానన్న సీఎం రేవంత్
- బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యలు
- రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల తీవ్ర ఆగ్రహం
- ఇది కాంగ్రెస్ హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వానికి నిదర్శనమన్న బీజేపీ
- చారిత్రకంగా రేవంత్ వాదనలో నిజం లేదంటున్న నిపుణులు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో పెను దుమారం రేపుతున్నాయి. రాష్ట్రంలో ఆక్రమణల తొలగింపు, విపత్తుల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన 'హైడ్రా' (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) వ్యవస్థకు జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ స్ఫూర్తితో పేరు పెట్టానని ఆయన స్వయంగా చెప్పడమే ఈ వివాదానికి కారణమైంది. బెంగళూరులో నిన్న జరిగిన 'ది హిందూ' హడిల్ సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. చెరువులు, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలపై హైడ్రా ఏజెన్సీ తీసుకుంటున్న కఠిన చర్యలను సమర్థించుకుంటూ రేవంత్ రెడ్డి మాట్లాడారు. "హైడ్రా అనే పదం హిట్లర్‌కు చాలా ఇష్టమైనది. ఆయన కోర్ టీమ్‌ను హైడ్రా అని పిలిచేవారు, వారు ఎవరినైనా హతమార్చగలరు. అందుకే నేను హిట్లర్ నుంచి స్ఫూర్తి పొంది దీనికి హైడ్రా అని పేరు పెట్టాను" అని ఆయన వివరించారు. అయితే, రేవంత్ రెడ్డి వాదనలో

## మోదీ ఇచ్చిన వజ్రాన్ని సొంతం చేసుకోలేకపోయిన జిల్ బైడెన్.. ఆత్మకథలో ఆసక్తికర విషయాల వెల్లడి

- ప్రధాని మోదీ బహూకరించిన ల్యాబ్-గ్రోన్ వజ్రంపై జిల్ బైడెన్ ఆసక్తి
- యూఎస్ నిబంధనల ప్రకారం వజ్రం ప్రభుత్వ సొత్తుగా గుర్తింపు
- మోదీ చెప్పిన ధర కంటే అమెరికా అధికారులు కట్టిన విలువే ఎక్కువ
- ధర భారీగా ఉండటంతో సొంతం చేసుకోలేకపోయిన మాజీ ఫస్ట్ లేడీ
- అధికారిక ఈవెంట్లలో ధరించి, వైట్ హౌస్ వీడాక తిరిగి ప్రభుత్వానికి అప్పగింత



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ గతంలో తనకు బహూకరించిన ఒక అరుదైన వజ్రాన్ని తన వద్దే ఉంచుకోవాలని అనుకున్నానని, కానీ అమెరికా ప్రభుత్వ నిబంధనలు, దాని భారీ విలువల కారణంగా చివరికి దానిని వెనక్కి ఇచ్చేయాల్సి వచ్చిందని అమెరికా మాజీ ఫస్ట్ లేడీ డాక్టర్ జిల్ బైడెన్ వెల్లడించారు. ఈ వారం మార్కెట్లోకి విడుదలైన ఆమె ఆత్మకథ 'వ్యూ ఫ్రమ్ ద ఈస్ట్ వింగ్: ఎ మెమోయిర్' పుస్తకంలో వైట్ హౌస్ జీవితం, విదేశీ పర్యటనల్లో వచ్చే బహుమతులపై ఉండే కఠినమైన నిబంధనల గురించి ఆమె పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

## పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం.. ఉమ్మడి నెల్లూరు జిల్లా కమిటీల రద్దు



అమరావతి, : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పార్టీ నాయకత్వంలో క్రమశిక్షణ లోపించడం, పార్టీ విధి విధానాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

## కూటమి ప్రభుత్వానికి ఏపీజేఏసీ హెచ్చరిక.. డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే!



ప్రభుత్వ ఉద్యోగుల డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్
మధ్యంతర భృతి, కొత్త పీఆర్సీ అమలుపై ప్రభుత్వం స్పందించాలని సూచన
డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమానికి సిద్ధమని ఏపీ జేఏసీ హెచ్చరిక

## ఏపీలో రేర్ ఎర్త్ హబ్.. రష్యా సంస్థతో మాస్కోలో మంత్రి లోకేష్ కీలక భేటీ

- మాస్కోలో రష్యా రేర్ ఎర్త్ సంస్థ 'గిరెడ్‌మెట్'తో మంత్రి నారా లోకేష్ భేటీ
- ఉత్తరాంధ్రలో రేర్ ఎర్త్ రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు ప్రతిపాదన
- నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ల తయారీ కేంద్రంపై చర్చలు
- భారత ఈవీ, పవన విద్యుత్ మార్కెట్లే లక్ష్యంగా ప్రాజెక్టులు
- మాస్కోలోని అణుశక్తి మ్యూజియాన్ని సందర్శించిన లోకేష్



అమరావతి: రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రష్యాలో పర్యటిస్తున్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్, మాస్కోలో కీలక సమావేశంలో పాల్గొన్నారు. రష్యాకు చెందిన ప్రముఖ రేర్ ఎర్త్ ఖనిజాల సంస్థ 'గిరెడ్‌మెట్ ఇనిస్టిట్యూట్' ప్రతినిధులతో ఆయన భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెండు కీలక ప్రాజెక్టుల ఏర్పాటుకు గల అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో లభించే భారీ ఖనిజ వనరులను ఉపయోగించుకుని, ఒక డీప్ ప్రాసెసింగ్, రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్‌ను ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ప్రతిపాదించారు. అలాగే, భారతదేశంలో వేగంగా విస్తరిస్తున్న ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ), పవన విద్యుత్ మార్కెట్ల అవసరాలను తీర్చేందుకు గిరెడ్‌మెట్ సాంకేతికతతో నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి

## అవినీతిపై సీఎం విజయ్ ఉక్కుపాదం.. టాస్మాక్ అక్రమ వసూళ్లకు తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే చెక్!



- 'టాస్మాక్'పై విజయ్ కీలక నిర్ణయం
- మద్యం అమ్మకాల్లో లీకేజీలు, అనధికారిక 'పార్టీ ఫండ్' వసూళ్లను తక్షణమే అడ్డుకోవాలని ఆదేశం
- ఈ అక్రమ వసూళ్ల ద్వారా నెలకు రూ. 102 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాకు గండి

ఢిల్లీ: తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం అధినేత సి.జోసెఫ్ విజయ్ తన మార్క్ పాలనను ప్రారంభించారు. శుక్రవారం జరిగిన తన తొలి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే ప్రభుత్వ మద్యం విక్రయాల సంస్థ

## 'జగన్ పాలన సంక్షేమం.. చంద్రబాబు పాలన సంక్షోభం'



రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం ఐదేళ్లు పట్టి పీడిస్తూనే ఉంటుంది
సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ సిక్స్ మోసాలు..
కూటమి ప్రభుత్వాన్ని ముంచే ప్రభుత్వం
"చంద్రబాబు పాలనలో ఏ వర్గమూ సంతృప్తిగా లేదు

## విదేశీ శక్తుల చేతుల్లో కీలుబొమ్మలు కావద్దు..
# భారత యువతకు నితిన్ నబిన్ పిలుపు!

ఢిల్లీ: భారత యువత విదేశాల్లో కూర్చున్న కొందరు వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారిందని, వారు ఎవరి మాటలకూ లొంగరని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ పేర్కొన్నారు. ప్రతికూల రాజకీయాలకు యువత దూరంగా ఉంటూ, సానుకూల దృక్పథంతో దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నీట్-యూజీ , సీబీఎస్ఈ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై ఢిల్లీలో కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించిన భారీ నిరసన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో శనివారం జరిగిన 'మేధావుల సదస్సు' లో నితిన్ నబిన్ ప్రసంగించారు. విదేశీ శక్తులు ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా భారతీయ యువతను ప్రభావితం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. "విదేశాల్లో కూర్చుని తామే భారత యువతకు దిశా నిర్దేశం చేయగలమని, వారిని కీలుబొమ్మలుగా మార్చవచ్చని కొందరు భావిస్తున్నారు. కానీ, భారత యువత గ్రామాల్లోని రైతుల మధ్య, కోచింగ్ సెంటర్లలో, కాలేజీ క్యాంపస్‌లలో నివసిస్తున్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం వారు కీలుబొమ్మలుగా మారడానికి సిద్ధంగా లేరు" అని ఆయన ఉద్ఘాటించారు.

ప్రజాస్వామ్య నిరసనలు ఒకే.. కానీ..

దేశ ఫలోగతి యువత కష్టపడే తత్వంపైనే ఆధారపడి ఉందన్న నబిన్.. వారిని ప్రతికూల రాజకీయాల్లోకి లాగాలని చూస్తున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలిపే హక్కు అందరికీ ఉందని, అయితే ప్రజాస్వామ్య ప్రమాణాలను కాలరాసే ప్రయత్నాలను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికలను దేశభక్తికి ఉపయోగించాలి తప్ప, సమాజంలో అలజడులు సృష్టించడానికి కాదని హితవు పలికారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన పొలిటికల్ స్ట్రాటజిస్ట్ అభిజీత్ దిప్కే స్థాపించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' కి సోషల్ మీడియాలో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద భారీ నిరసన కార్యక్రమం జరిగింది. పరీక్షల అక్రమాలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనల వేడి దేశవ్యాప్తంగా రాజకీయ చర్చకు దారితీసిన తరుణంలో.. బీజేపీ జాతీయ అధ్యక్షుడి వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి.

## భారత్‌పై ఎలాన్ మస్క్ కీలక వ్యాఖ్యలు..
# తగ్గుతున్న జననాల రేటుపై ఆందోళన

ఢిల్లీ: ప్రపంచ కుబేరుడు, స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ భారత్‌కు సంబంధించి చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. భారత్‌లో జననాల రేటు గణనీయంగా తగ్గుతోందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన ప్రతిస్థాపన స్థాయి (రీప్లేస్‌మెంట్ లెవెల్) కంటే కిందకు పడిపోయిందని ఆయన హైలైట్ చేశారు. ఈ అంశంపై మీడియా సంస్థ 'ఏఎఫ్ పోస్ట్' షేర్ చేసిన డేటాను ప్రస్తావిస్తూ మస్క్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "భారత్‌లో జననాల రేటు ప్రతిస్థాపన స్థాయి కంటే తగ్గింది. ముఖ్యంగా, బాగా చదువుకున్న వారిలో ఈ రేటు చాలా ఎక్కువ క్రితమే పడిపోయింది" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. భారతదేశ చరిత్రలో తొలిసారిగా మొత్తం సంతానోత్పత్తి రేటు (టీఎఫ్ఆర్) ప్రతి మహిళకు 2.1 పిల్లలు అనే ప్రతిస్థాపన స్థాయి కంటే కిందకు పడిపోయిందని 'ఏఎఫ్ పోస్ట్' నివేదిక వెల్లడించింది. గత దశాబ్ద కాలంలోనే ఈ రేటు 2.3 నుంచి 1.95 క్షీణించిందని తెలిపింది. ఢిల్లీలో అయితే ఈ రేటు 1.28 పడిపోయిందని, ఇది ఫిన్‌లాండ్ కంటే కూడా తక్కువని నివేదిక పేర్కొంది. ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ (యూఎన్ఎఫ్‌పీఏ) విడుదల చేసిన 'స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్ట్ 2025' కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించింది. భారతదేశంలో సంతానోత్పత్తి రేటు 1.9గా నమోదైందని, ఇది జనాభా స్థిరత్వానికి అవసరమైన 2.1 కంటే తక్కువ అని స్పష్టం చేసింది. సంతానోత్పత్తి రేటు ఇలాగే కొనసాగితే, భవిష్యత్తులో ప్రతి తరం మునుపటి తరం కంటే చిన్నదిగా మారి, దేశ జనాభా క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని నివేదిక విశ్లేషించింది. అయితే, జననాల రేటు తగ్గుతున్నప్పటికీ, 146 కోట్లకు పైగా జనాభాతో భారత్ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా కొనసాగుతోంది. 2023లో చైనాను అధిగమించి భారత్ ఈ స్థానానికి చేరుకుంది. విద్య, పట్టణీకరణ పెరగడం, మహిళలు ఉద్యోగాల్లో చేరడం, మారుతున్న కుటుంబ ప్రాధాన్యతలు వంటివి జననాల రేటు తగ్గడానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు, దేశంలో ఇప్పటికీ సామాజిక, ఆర్థిక అసమానతలు, ప్రసూతి మరణాలు, లింగ వివక్ష వంటి సవాళ్లు ఉన్నాయని యూఎన్ఎఫ్‌పీఏ నివేదిక తెలిపింది.

## ఖనిజాన్వేషణలోనూ ఏఐ..
# రూ.100 కోట్లతో భారత్ భారీ ముందడుగు

ఢిల్లీ: భారత ఖనిజాన్వేషణ రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటూ కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో కీలకమైన, భూగర్భంలో లోతుగా ఉన్న ఖనిజ నిక్షేపాలను గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ.100 కోట్ల వ్యయంతో బెంగళూరులో "డేటా ప్రాసెసింగ్, ఇంటర్‌ప్రిటేషన్ అండ్ ఇంటిగ్రేషన్ సెంటర్" (డీపీఐఐసీ)ను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) నెలకొల్పనుంది. ఈ కేంద్రం దశాబ్దాలుగా సేకరించిన భూగర్భ, భౌగోళిక, రసాయన, ఉపగ్రహ డేటాను విశ్లేషించడానికి ఒక ప్రధాన హబ్‌గా పనిచేస్తుంది. ఏఐ, మెషీన్ లెర్నింగ్ టెక్నాలజీల సహాయంతో ఖనిజాలు లభించే అధిక సంభావ్యత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక మ్యాపులను రూపొందిస్తుంది. దీనివల్ల సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు నష్టభయం కూడా తగ్గుతుంది. రాబోయే ఐదేళ్లలో దాదాపు 8.5 లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో ఖనిజ సంభావ్యతపై ఈ కేంద్రం విశ్లేషణ చేయనుంది. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనం, సెమీకండక్టర్లు, రక్షణ రంగాలకు అవసరమైన కీలక ఖనిజాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలన్న జాతీయ లక్ష్యంలో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌లో ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఈ అత్యాధునిక కేంద్రం ఏర్పాటు ప్రణాళికలు కొంతకాలంగా కొనసాగుతుండగా, జూన్ 7న దీనిపై స్పష్టమైన ప్రకటన వెలువడింది. ఈ పరిణామం ఖనిజ భద్రత కోసం సాంకేతికతను ఉపయోగించుకోవడంలో ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని, ఇది దేశ ఖనిజాన్వేషణలో ఒక గేమ్-ఛేంజర్‌గా నిలుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# రేవంత్ 'హిట్లర్' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్

మొదటి పేజి తరువాయి

ఆయన నియంతలను పూజిస్తారని ఆరోపించారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "మీ స్ఫూర్తి హిట్లర్! మీ హంతక ఏజెన్సీ పేరు హైడ్రా! మీరు నియంతలను పూజిస్తూ, ఉక్కుపాదం మోపుతూ గొప్పగా చెప్పుకుంటున్నారు" అని కేటీఆర్ తన పోస్టులో ఘాటుగా విమర్శించారు. "మేం మీ అంత తెలివైన వాళ్లం కాదు రేవంత్! అందుకే మేం అంబేద్కర్ రాజ్యాంగం, గాంధీజీ దార్శనికత, ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పాలించాం" అని పేర్కొన్నారు. నిన్న బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైడ్రా పేరు వెనుక తనకు స్ఫూర్తి హిట్లర్ అని వెల్లడించారు. హిట్లర్ కు హైడ్రా అనే టీమ్ ఉండేదని, హిట్లర్ ప్రత్యర్థుల పనిబట్టడమే ఆ టీమ్ పని అని పేర్కొన్నారు. రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది.

## 'హైడ్రా'కు హిట్లరే స్ఫూర్తి..
## సీఎం రేవంత్ వ్యాఖ్యలతో దుమారం

మొదటి పేజి తరువాయి

అందుకే నేను హిట్లర్ నుంచి స్ఫూర్తి పొంది దీనికి 'హైడ్రా' అని పేరు పెట్టాను" అని ఆయన వివరించారు. అయితే, రేవంత్ రెడ్డి వాదనలో చారిత్రక నిజం లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో హిట్లర్‌కు 'హైడ్రా' పేరుతో ఎలాంటి హంతక బృందం లేదని, వాస్తవానికి నాజీ జర్మనీపై బ్రిటన్ వైమానిక దళం జరిపిన బాంబు దాడి ఆపరేషన్‌కు ఆ పేరుందని చరిత్రకారులు చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఇది కాంగ్రెస్ పార్టీ 'హిట్లర్, ఎమర్జెన్సీ మనస్తత్వానికి' నిదర్శనమని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. దీన్ని 'తానాషాహి' (నియంతృత్వం) అని అభివర్ణించారు. గతంలో ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీని గుర్తుచేస్తూ, ఇది కాంగ్రెస్ నైజమని విమర్శించారు. అటు బీఆర్ఎస్ పార్టీ కూడా రేవంత్ వ్యాఖ్యలను ఖండించింది. సోషల్ మీడియాలో సైతం ఈ వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

## పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం.. ఉమ్మడి నెల్లూరు జిల్లా కమిటీల రద్దు

మొదటి పేజి తరువాయి

జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ఉన్న అన్ని కమిటీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. పార్టీ మద్దతుదారులు, జనసైనికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. జనసేన సిద్ధాంతాలు, విధానాలకు ఆకర్షితులై పార్టీని బలోపేతం చేశామని, అయితే కొందరు నాయకుల ప్రవర్తన ఆ లక్ష్యాలకు విరుద్ధంగా ఉందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారని పేర్కొన్నారు. జిల్లాలో నాయకుల మధ్య విభేదాలు, సమన్వయ లోపం, క్రమశిక్షణరాహిత్యం కారణంగా పార్టీ కార్యకర్తలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ పరిస్థితుల్లో పార్టీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉమ్మడి నెల్లూరు జిల్లా, నగర, మండల, గ్రామస్థాయి కమిటీలన్నింటినీ రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే జిల్లా సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తున్న వారితో పాటు కమిటీల్లోని ఇతర సభ్యులను కూడా తమ బాధ్యతల నుంచి తప్పిస్తున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయం వెంటనే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ లేని చోట పార్టీ వ్యవస్థ సక్రమంగా నడవదని, అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని పవన్ కల్యాణ్ వివరించారు. కొద్ది రోజుల క్రితం ఉమ్మడి ప్రకాశం జిల్లా కమిటీని కూడా ఇదే కారణాలతో రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కొత్త కమిటీ నియామకం జరిగే వరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా పార్టీ వ్యవహారాలను జనసేన కేంద్ర కార్యాలయం నేరుగా పర్యవేక్షిస్తుందని పవన్ కల్యాణ్ ప్రకటించారు.

# మోదీ ఇచ్చిన వజ్రాన్ని సొంతం చేసుకోలేకపోయిన జిల్ బైడెన్.. ఆత్మకథలో ఆసక్తికర విషయాల వెల్లడి

మొదటి పేజి తరువాయి



విదేశీ పర్యటనల్లో వచ్చే బహుమతులపై ఉండే కఠినమైన నిబంధనల గురించి ఆమె పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. 2023 జూన్‌లో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఆయన జిల్ బైడెన్‌కు భారతదేశంలో స్వదేశీ సాంకేతికతతో తయారు చేసిన 7.5 క్యారెట్ల కృత్రిమ వజ్రాన్ని బహుమతిగా ఇచ్చారు. "ఆ వజ్రం చాలా అద్భుతంగా ఉంది. ల్యాబ్-గ్రోన్ వజ్రాల తయారీలో భారత్ సాధించిన ప్రగతికి అది ఒక ప్రతిరూపం. ఆ గిఫ్ట్ నన్ను ఎంతగానో ఆకర్షించింది" అని జిల్ బైడెన్ తన పుస్తకంలో రాసుకొచ్చారు.

రూల్స్ అడ్డుపడ్డాయి

అమెరికా నైతిక నిబంధనల ప్రకారం వైట్ హౌస్ అధికారిక హోదాలో అందుకునే ఏ బహుమతి అయినా వ్యక్తిగత సొత్తు కాదు, అది అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికే చెందుతుంది. అయితే, సదరు బహుమతిని మార్కెట్ ధర చెల్లించి సొంతం చేసుకునే అవకాశం ఉంటుంది. "ఈ వజ్రం తన సొంత ఊరిలో 2,500 డాలర్ల (దాదాపు రూ. 2 లక్షలు)తో తయారైందని, దానికి సంబంధించిన బిల్లు కూడా ఉందని ప్రధాని మోదీ నాతో చెప్పారు. దాంతో, అంత తక్కువ ధర అయితే నేనే డబ్బులు కట్టి ఆ వజ్రాన్ని కొనేద్దామని అనుకున్నాను" అని జిల్ బైడెన్ పేర్కొన్నారు. కానీ, ఆమె ప్లాన్ కాస్తా అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ వాల్యుయేషన్‌తో మారిపోయింది. అమెరికా అధికారులు ఆ వజ్రాన్ని పరిశీలించి దాని విలువ ఏకంగా 20,000 డాలర్లు (సుమారు రూ. 16.6 లక్షలు) గా నిర్ధారించారు. మోదీ చెప్పిన ధర కంటే అధికారులు కట్టిన విలువ చాలా ఎక్కువగా ఉండటంతో ఆమె ఆ వజ్రాన్ని సొంతంగా కొనాలనే ఆలోచనను విరమించుకున్నారు. ఆ తర్వాత నిబంధనల ప్రకారం ఆ వజ్రాన్ని కేవలం అధికారిక వేడుకల కోసం అద్దెకు తీసుకునే వెసులుబాటు ఉండటంతో.. జిల్ బైడెన్ దాన్ని ఒక ఉంగరంలో చేయించుకుని వైట్ హౌస్ ఈవెంట్లలో ధరించారు. అయితే, బైడెన్ ప్రభుత్వం ముగిసి వైట్ హౌస్ నుంచి బయటకు వచ్చేటప్పుడు ఆ ఉంగరాన్ని తిరిగి ప్రభుత్వ స్టోరేజ్ రూమ్‌కు అప్పగించినట్లు ఆమె తెలిపారు. ఇదే సందర్భంలో ఫ్రెంచ్ ఫస్ట్ లేడీ బ్రిగిట్టే మాక్రాన్ ఇచ్చిన బ్రాస్‌లెట్ ధర తక్కువగా ఉండటంతో తానే సొంత డబ్బులు పెట్టి కొనుక్కున్నానని, ఉక్రెయిన్ ఇచ్చిన ఒక బ్రోచ్ విలువను అధికారులు 14,063 డాలర్లుగా తేల్చారని జిల్ బైడెన్ తన పుస్తకంలో గుర్తు చేసుకున్నారు.

## కూటమి ప్రభుత్వానికి ఏపీజేఏసీ హెచ్చరిక..
# డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమమే!

అమరావతి: ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన పెండింగ్ ఆర్థిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణకు దిగుతామని ఏపీజేఏసీ అమరావతి ప్రభుత్వాన్ని హెచ్చరించింది. విజయవాడలో ఆదివారం ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 28 జిల్లాల ప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన కరవు భత్యం (డీఏ) బకాయిలను వెంటనే విడుదల చేయాలని, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని, కొత్త వేతన సవరణ సంఘం (పీఆర్సీ)ను అమలు చేయాలని నాయకులు ప్రధానంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ అంశాలపై త్వరగా స్పందించకపోతే ఉద్యమించడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం 13 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ సోమవారం జూన్ 8 నుంచి తన కార్యాచరణను ప్రారంభిస్తుందని వెల్లడించారు. తమ పోరాటానికి ఇతర ఉద్యోగ సంఘాల నుంచి మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు సంబంధించిన ఈ కీలక అంశాలపై ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. కాగా, ఏపీఎస్ఆర్టీసీ భవిష్యత్తు కార్యాచరణపై సోమవారం మరో ప్రత్యేక సమావేశం జరగనున్నట్లు నాయకులు తెలిపారు.

## 'జగన్ పాలన సంక్షేమం.. చంద్రబాబు పాలన సంక్షోభం'




తిరుపతి: రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం ఐదేళ్లు పట్టి పీడిస్తూనే ఉంటుందని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. టీడీపీ అంటే తెలివిగా దోచుకునే పార్టీ, తెలుగు దొంగల పార్టీగా అభివర్ణించారు. కార్యకర్తల పేరుతో రౌడీలను పెంచిపోషిస్తున్నారంటూ భూమన మండిపడ్డారు. "వైఎస్ జగన్ పాలన సంక్షేమం.. కూటమి పాలన సంక్షోభం. సూపర్ సిక్స్ పథకాలు.. సూపర్ సిక్స్ మోసాలు. కూటమి ప్రభుత్వాన్ని ముంచే ప్రభుత్వమని ప్రజలు అనుకుంటున్నారు. ఆడబిడ్డ నిధి ఎక్కడని మహిళలు ప్రశ్నిస్తున్నారు. నిరుద్యోగ భృతి ఎక్కడని నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. తల్లికి వందనం పథకాన్ని చంద్రబాబు ఎగ్గొట్టారు. ఫ్రీ బస్సు కస్సుబుస్సులా తయారైంది. దీపం పథకం పేదల పాలిట శాపంగా మారింది. గ్రాఫిక్‌తో గ్యాస్ కొడుతూ వెలగని దీపాన్ని చంద్రబాబు ఇస్తున్నారు" అంటూ భూమన ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు పాలనలో ఏ వర్గమూ సంతృప్తిగా లేదు. అన్నదాతలకు కష్టకాలం.. చంద్రన్న దాతలకు సుఖీభవ. ప్రభుత్వ ఉద్యోగులను నిండా ముంచారు. విద్యారంగం కూటమి పాలనలో హీన దశకు వెళ్లింది. కూటమి పాలనలో పాఠశాలలు నిర్వీర్యమయ్యాయి, ప్రభుత్వ పాఠశాలలకు చంద్రగ్రహణం పట్టింది. ఆంధ్రప్రదేశ్‌ను అప్పులప్రదేశ్‌గా మార్చారు. తాగుదాం ఆంధ్రాగా రాష్ట్రాన్ని చంద్రబాబు మార్చారు. ఇంటింటికి కాదు.. వీధివీధికి బెల్ట్ షాపు తెచ్చారు. గోల్కొండ కట్టింది నేనే, సముద్రాన్ని తవ్వించింది నేనే అని బాబు చెప్పగలరు" అని భూమన ఎద్దేవా చేశారు. "ఎన్టీఆర్‌ను ఒక్కసారి వెన్నుపోటు పొడిచారు, ప్రజలను అనునిత్యం పొడుస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులను బానిసలుగా చూస్తున్నారు. చంద్రబాబు ధర్మపరిరక్షకుడు పవన్ కల్యాణ్. లోకేష్ సేవలో పవన్ లోకాలు మరిచిపోతున్నారు" అంటూ భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## అవినీతిపై సీఎం విజయ్ ఉక్కుపాదం..
## టాస్మాక్ అక్రమ వసూళ్లకు తొలి క్యాబినెట్ మీటింగ్‌లోనే చెక్!

మొదటి పేజి తరువాయి



శుక్రవారం జరిగిన తన తొలి క్యాబినెట్ సమావేశంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే ప్రభుత్వ మద్యం విక్రయాల సంస్థ 'టాస్మాక్' ప్రక్షాళనపై ఆయన ఉక్కుపాదం మోపారు. టాస్మాక్ హోల్‌సేల్, రవాణా, రిటైల్ విక్రయాలలో జరుగుతున్న భారీ నిధుల మళ్లింపును, అనధికారిక 'పార్టీ ఫండ్' వసూళ్లను తక్షణమే నిలిపివేయాలని అధికారులను ఆదేశించారు. మద్యం విక్రయాల ద్వారా వచ్చే ప్రతి రూపాయి నేరుగా ప్రభుత్వ ఖజానాకే చేరాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఉన్నతాధికారులు సీఎం విజయ్‌కు సమర్పించిన నివేదికల ప్రకారం.. టాస్మాక్ సరఫరా వ్యవస్థలో నెలకు సుమారు రూ. 102 కోట్ల మేర అనధికారిక వసూళ్లు జరుగుతున్నట్లు తేలింది. ఈ లెక్కన గత ఐదేళ్లలో దాదాపు రూ. 1,600 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు కాకుండా పక్కదారి పట్టినట్లు అంచనా వేస్తున్నారు. మద్యం తయారీదారుల నుంచి రిటైల్ దుకాణాల వరకు ప్రతి లిక్కర్ కేస్‌పై రూ. 90, బీర్ కేస్‌పై రూ. 40, వైన్ కేస్‌పై రూ. 20 చొప్పున ఈ అక్రమ వసూళ్ల నెట్‌వర్క్ నడుస్తోంది. దీనితో పాటు వివాదాస్పదంగా మారిన 'రూ. 10 ఖాళీ సీసాల డిపాజిట్ స్కీమ్'లో కూడా పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని గుర్తించారు. ఈ అక్రమాలను అరికట్టేందుకు జూన్ చివరి నాటికి డిపాజిట్ మొత్తాన్ని నేరుగా ఎంఆర్‌పీ (వీక్రా) లో కలపడం లేదా డిజిటల్ రీఫండ్స్ ప్రవేశపెట్టడం వంటి సంస్కరణలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

ఆదాయం పోయినా పర్లేదు

ఎన్నికల హామీల్లో భాగంగా పాఠశాలలు, ప్రార్థనా మందిరాలు, బస్టాండ్‌లకు 500 మీటర్ల పరిధిలో ఉన్న 717 మద్యం షాపులను మూసివేయాలని సీఎం విజయ్ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఏడాదికి సుమారు రూ. 8,000 కోట్ల ఆదాయం తగ్గనుంది. అయినప్పటికీ, ఆ నష్టాన్ని పూడ్చడానికి మద్యం ధరలను పెంచే ఆలోచన లేదని క్యాబినెట్ స్పష్టం చేసింది. ఈ సంస్కరణలపై మద్య నిషేధం, అబ్కారీ శాఖ మంత్రి కె. విగ్నేష్ మాట్లాడుతూ.. "అవినీతి ద్వారా లేదా ప్రజల బాధల ద్వారా వచ్చే ఆదాయం మా ప్రభుత్వానికి అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. లీకేజీలను తక్షణమే అరికట్టి, ప్రజల సొమ్మును తిరిగి ప్రభుత్వ ఖజానాకు చేర్చడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. 'మద్య రహిత తమిళనాడు' లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రక్షాళనలో టాస్మాక్ తర్వాత మైనింగ్ శాఖలోని అక్రమాలపై సీఎం విజయ్ దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. ఈ తొలి క్యాబినెట్ సమావేశంలో ఎన్నికల హామీలకు సంబంధించిన 436 పథకాలపై కూడా మంత్రుల బృందం సమగ్ర సమీక్ష నిర్వహించింది.

## ఏపీలో రేర్ ఎర్త్ హబ్..
## రష్యా సంస్థతో మాస్కోలో మంత్రి లోకేష్ కీలక భేటీ

మొదటి పేజి తరువాయి



పవన విద్యుత్ మార్కెట్ల అవసరాలను తీర్చేందుకు గిరెడ్‌మెట్ సాంకేతికతతో నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పేందుకు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ, "విశాఖపట్నం, శ్రీకాకుళం ప్రాంతాల్లో ఉన్న భారీ ఖనిజ వనరులను ఆధారంగా డీప్ ప్రాసెసింగ్ ఒ రేర్ ఎర్త్ ఎలిమెంట్ (ఆర్ఈఈ) రిఫైనింగ్ హబ్ ఏర్పాటుకు, నెల్లూరులో నియోడైమియం మాగ్నెట్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు భాగస్వామ్యం వహించాలని కోరాను" అని తెలిపారు. మాస్కోలోని అతిపెద్ద అణుశక్తి మ్యూజియాన్ని కూడా లోకేష్ సందర్శించారు. ఈ పర్యటన తనకు ఒక ప్రత్యేక అనుభూతినిచ్చిందని, విజ్ఞానం, చరిత్ర, సాంకేతికతల సమన్వయ వేదికగా ఈ మ్యూజియం నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

## కూటమి నేతలతో జూమ్ మీటింగ్..
# సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



అమరావతి,: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు, నరేంద్ర మోదీ ప్రధానిగా పాలన పగ్గాలు చేపట్టి 12 ఏళ్ల అయింది. ఈ నేపథ్యంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పాలన విజయాలపై రాష్ట్రంలో నిర్వహించే బహిరంగసభలను విజయవంతం చేయాలని కూటమిలోని రాజకీయ పక్షాల నేతలకు టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఆదివారం రాజధాని అమరావతిలో కూటమి పక్షాల నేతలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జూన్ 9 వ తేదీన తిరుపతి వేదికగా జరగనున్న భారీ బహిరంగ సభ గురించి వారితో చర్చించారు. ఈ సభకు ఆయా పార్టీల కార్యకర్తలందరిని ఆహ్వానించాలని వారిని కోరారు. అలాగే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వారికి సోదాహరణగా వివరించాలని వారికి సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మూడు ప్రాంతాలలో నిర్వహించే సభలను విజయవంతం చేయాలని వారిని సీఎం చంద్రబాబు కోరారు. టీడీపీ నుంచి పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, జనసేన నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ పి. హరిప్రసాద్, బీజేపీ నుంచి పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు. జూన్ 4వ తేదీన ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసంలో కూటమిలోని పార్టీల అగ్రనేతలు సమావేశమయ్యారు. ఏపీలో రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనతోపాటు కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పాటై 12 ఏళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ నేపథ్యంలో డబుల్ ఇంజిన్ సర్కార్ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఈ సమావేశంలో నేతలు చర్చించారు. అలాగే కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతల విమర్శల జోరుకు అడ్డుకట్ట వేయాలని భావించారు. ఈ నేపథ్యంలో డబుల్ ఇంజిన్ సర్కార్ పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్రంలోని మూడు ప్రాంతాల్లో జూన్ 9వ తేదీన తిరుపతిలో.. జూన్12వ తేదీన రాజధాని అమరావతిలో.. జూన్ 15వ తేదీన విశాఖపట్నం వేదికగా ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. దాంతో ఈ సభలను విజయవంతం చేయాలని ఈ జూమ్ మీటింగ్‌లో ఆయా పార్టీల అగ్రనేతలను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## వేమగిరి అభివృద్ధికి కృషి చేస్తున్నాం: హోంమంత్రి అనిత



అనకాపల్లి జిల్లా, : వేమగిరి అభివృద్ధికి ఎంతగానో తాము కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. వేమగిరిలో చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆదివారం ఎస్ రాయవరం మండలం వేమగిరిలో హోం మంత్రి అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనితకు ఘన స్వాగతం పలికారు గ్రామస్తులు. అడుగడుగున హారతులతో స్వాగతం పలికారు మహిళలు. వేమగిరిలో సాయిబాబా ఆలయంలో పూజలు చేశారు. రూ.70 లక్షల నిధులతో వేమగిరిలోని ధర్మవరం-యలమంచిలిలో నిర్మించిన రోడ్డును ప్రారంభించారు. అనంతరం విశాఖ డైరీ నిధులతో నిర్మించిన శ్రీ తులసి కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో మంచి మెజార్టీతో తాను గెలిచానని హోంమంత్రి అనిత చెప్పుకొచ్చారు. ఎన్నో కుటుంబాలకు వెలుగులు నింపిన వ్యక్తి ఆడారి తులసిరావు అని కొనియాడారు. తనను సొంత కూతురులాగే తులసిరావు చూసుకునేవారని చెప్పుకొచ్చారు. విశాఖ డైరీ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేస్తుంటారని ప్రస్తావించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో కూడా చాలా కార్యక్రమాలు చేశారని తెలిపారు. వేమగిరిలో రూ.70 లక్షలతో రోడ్డు నిర్మించామని అన్నారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానని.. ఇచ్చిన హామీ ప్రకారం రూ.70 లక్షలతో రోడ్డు వేశామని వెల్లడించారు. రూ.40 లక్షలతో రామాలయానికి నిధులు మంజూరయ్యాయని వివరించారు. రైతులకు సాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అడ్డరోడ్డు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. ఉపమాక ఆలయంలో చోరీ జరిగిన రెండు రోజుల్లో దొంగలను పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులను హోంమంత్రి అనిత అభినందించారు.

## విజయ్ ప్రభుత్వం మూడు నెలలు కూడా ఉండకపోవచ్చు..
# స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు..



ఢిల్లీ: డీఎంకే అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రస్తుత తమిళనాడు ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం మూడు నెలలైనా కొనసాగుతుందా అనే చర్చ ప్రజల్లో మొదలైందని అన్నారు. తమ కూటమిలోని పార్టీల మద్దతుతోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని పేర్కొన్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడిన స్టాలిన్.. విజయ్ ప్రభుత్వం పనితీరు గురించి స్పందించారు. 'విజయ్ ప్రభుత్వ పనితీరును ఆరు నెలల వరకు విమర్శించకూడదని నిర్ణయించుకున్నాం. అయితే ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించే పరిస్థితిని తీసుకొచ్చాయి. ఐదు, ఆరు నెలలు కాదు.. మూడు నెలలైనా ఈ ప్రభుత్వం నిలుస్తుందా అనే సందేహం ప్రజల్లో కనిపిస్తోంది' అని స్టాలిన్ విమర్శించారు. ఓటర్లను కలవకుండా, బూత్ ఏజెంట్లను కూడా నియమించకుండా గెలిచిన పార్టీ ఎక్కువ రోజులు ఉంటుందని తాను అనుకోవడం లేదన్నారు. తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధించడాన్ని అడ్డుకోవాలనే ఏకైక లక్ష్యంతోనే టీవీకేకు మద్దతిచ్చేందుకు తమ కూటమిలోని భాగస్వామ్య పక్షాలను అనుమతించామని స్టాలిన్ తెలిపారు (ఖఎఅశ్రీ చీఖంఎబ జూశీశ్రీఱఅఎం). తాము అలా చేయకపోతే తమిళనాడులో బీజేపీ పాలనకు మార్గం సుగమమయ్యేదని, తమ కూటమిలోని పార్టీల మద్దతుతోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని స్టాలిన్ పేర్కొన్నారు.

## రూ.1,511కోట్ల అభివృద్ధి పనులకు
# సీఎం రేవంత్ శంకుస్థాపన




హైదరాబాద్: ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో రూ.1,511 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. 10 ఎకరాల్లో రూ.98కోట్లతో నిర్మించే మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణానికి రేవంత్ శంకుస్థాపన చేశారు. రూ.960 కోట్లతో ఏవోసీ సెంటర్‌లో ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టారు. అలాగే రూ.416కోట్లతో టీకేఆర్ కాలేజ్ జంక్షన్‌లో 6 లేన్ల ఫ్లై ఓవర్ నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ చేశారు. రూ.37.50కోట్లతో 100పడకల మల్కాజ్‌గిరి జిల్లా ఆస్పత్రి నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మరోవైపు క్యూర్ వన్ యాప్‌ను ప్రారంభించారు. కాగా, ఈ కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంత రావు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు. అలాగే భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, శ్రీ గణేశ్ పాల్గొన్నారు.

# సర్కార్ దవాఖానాలో ప్రైవేట్ మాఫియా



గద్వాల లోకల్ గైడ్ ':ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యవస్థ పూర్తిగా చచ్చిపోయిందని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేషెంట్లను ఇక్కడి సిబ్బంది కావాలనే ప్రైవేట్ ఆసుపత్రులకు పంపుతున్నారని, ఇదొక పెద్ద సిస్టమ్‌లా మారిందని బీఆర్ఎస్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడే మర్రిచెట్టులా పాతుకుపోయిన వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధుల అండతో రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులను వెంటనే ఇక్కడి నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. "క్యాన్సర్ వచ్చింది రోగులకు కాదు.. ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రికి, డాక్టర్లకు, వారిని కాపాడుతున్న ప్రజాప్రతినిధులకు రోగం వచ్చింది" అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మరణించిన ఇందు అనే అమ్మాయి సాధారణ మహిళ కాదని, ఇటీవల నీట్ పరీక్ష రాసి డాక్టర్ అవ్వాలనుకున్న విద్యార్థిని అని.. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది చేసిన హత్యేనే అని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్లక్ష్యంపై గతంలో కూడా అనేక ధర్నాలు జరిగాయని, అయినా మార్పు రాలేదని అన్నారు. ప్రస్తుతం అక్కడ భారీగా పోలీసులు మోహరించినప్పటికీ, సమస్య పరిష్కారానికి పోలీసులు సరిపోరని.. జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని స్పష్టం చేశారు. కలెక్టర్ వస్తే ఐదు నిమిషాల్లో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడ్డారు.?బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయం వేయాలని, నిర్లక్ష్యానికి కారణమైన డాక్టర్లు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# సంగారెడ్డిలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవితకు ఘన స్వాగతం పలికిన తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు

సంగారెడ్డి లోకల్ గైడ్ :చౌరస్తా నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ, బతుకమ్మలు, బోనాలతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికిన మహిళలుతెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసిన కల్వకుంట్ల కవిత.. అనంతరం పార్టీ జెండా ఎగురవేసిన టీఆర్ఎస్ చీఫ్‌కవిత గారి కామెంట్స్ఉచిత విద్య, ఉచిత వైద్యం ఇవ్వకపోతే తెల్లాపూర్ శాసనానికి కట్టేసి రాళ్లతో కొట్టండిఈ ప్రాంతాన్ని ప్రేమించే కొత్త రాజకీయ శక్తి గెలవాల్సిన అవసరం ఉందిసంగారెడ్డిలో మొత్తం మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలే బుల్లెట్ ట్రైన్ ఇస్తామని ఇవ్వకపోతే ఎంపీ రఘునందన్ రావు నోరు మెదపరు?బీజేపీని ప్రశ్నించాల్సిన మిగతా పార్టీలు సైలెంట్ ఉంటాయి అన్ని పార్టీల నాయకులు దోచుకుంటూ ప్రజలను ఆగం చేస్తున్నారుసంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట లోనే తొలిదశ ఉద్యమం రగిలింది. ఇక్కడ యువకులపై కాల్పులు జరపటంతోనే ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది. ఈ నేల చాలా చరిత్ర కలిగినది. కొండాపూర్ కు వందల ఏళ్ల చరిత్ర ఉంది. తెలంగాణ ఉద్యమం సమయంలో ఆంధ్రావాళ్లు తెలంగాణ పదం ఎక్కడిదంటూ ప్రశ్నించారు. అప్పుడు తెలంగాణ జాగృతియే చరిత్రకారులతో కలిసి తెల్లపూర్ లో ఉన్న తెలంగాణ శాసనాన్ని బయటపెట్టింది. దానికి గుడి మాదిరిగా మండపం కట్టి ఇదిరా మా తెలంగాణ చరిత్ర అని చాటి చెప్పాం. సంగారెడ్డి యువత మన చరిత్రను తెలుసుకోవాలి. చరిత్ర తెలిసిన వాళ్లే భవిష్యత్ ను నిర్మిస్తారు. సంగారెడ్డి లాంటి చరిత్ర కలిగిన ప్రాంతంలో పుట్టిన వారంతా అదృష్టవంతులు. ఈ ప్రాంతంలో టీఆర్ఎస్ జెండా ఎగురవేయటాన్ని గర్వంగా భావిస్తూ మీ అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. మన హక్కులు, ఉద్యోగాలు, వనరుల కోసం మనం బిడికిలి బిగించి కొట్లాడాలి. ఇవ్వాళ తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ లు ఉన్నాయి. కొత్త పార్టీ అవసరం ఏంటనీ అడుగుతున్నారు?మూడు ప్రధాన పార్టీలు ఉన్న సరే పేద ప్రజలు చదువుకునేందుకు ఇబ్బంది పడే పరిస్థితి ఎందుకు ఉంది? సర్కార్ స్కూళ్లలో పరిస్థితి ఏ మాత్రం బాగాలేదు. చదువుకుంటామని పిల్లలు అడిగితే అవకాశం కల్పించలేని పార్టీలు ఉంటే ఎంత లేకుంటే ఎంత?ఇవ్వాళ ఒక ప్రమాదం జరిగితే ప్రైవేట్ హాస్పిటల్ లో లక్షల్లో ఖర్చు అవుతుంది. ప్రభుత్వ హాస్పిటల్ లో సూది ఉంటే దూది లేని పరిస్థితి ఉంది. ఈ బాధలన్నీ ఒక తల్లి మాదిరిగా ఆలోచిస్తేనే అర్థం అవుతాయి. మీ ఆడబిడ్డగా నేను ముందుకు వచ్చా. తెలంగాణ ఆడబిడ్డల మీద నమ్మకంతో పార్టీ పెట్టాను. కచ్చితంగా మేము మార్పు తీసుకొస్తాం. రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా టీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది. అధికారంలోకి వచ్చాక ఉచిత విద్య, ఉచిత వైద్యం ఇవ్వకపోతే తెల్లాపూర్ శాసనానికి కట్టేసి రాళ్లతో కొట్టండి. తెలంగాణ వస్తే పేద బిడ్డలు జేబు చూసుకోవాల్సిన పరిస్థితి రాదని అనుకున్నాం. కానీ అలా జరగలేదు. పేద ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. సింగూరు ప్రాజెక్ట్ 15 ఏళ్లుగా కుంగుతూనే ఉంది. ఇరిగేషన్ శాఖ మంత్రి గా హరీష్ రావు ఉన్నప్పటికీ ఒక్క రూపాయి ఇవ్వలేదు. 60 వేల ఎకరాలు ఈ ప్రాజెక్ట్ కింద సాగు అవుతాయి. హైదరాబాద్ కు ఇక్కడ నుంచే నీళ్లు రావాలి. ఆంధ్రావాళ్లు ఇవ్వలేదంటూ వాళ్లను తిట్టాం. కానీ ఇప్పుడు ఎందుకు మనం బాగు చేసుకోలేదు. 2016-2017 లో సింగూర్ ఎండిపోయింది. అప్పుడు బాగు చేసుకునే అవకాశం ఉండే. ఇప్పుడు నిండా ఉన్న సింగూర్ ను ఆపి రిపేర్ చేసుకునే పరిస్థితి తెచ్చారు. అంటే శ్రద్ధ, ప్రేమ లేని కారణంగానే ఈ పరిస్థితి వచ్చింది. అందుకే మన ప్రాంతాన్ని ప్రేమించే కొత్త రాజకీయ శక్తి రావాల్సిన అవసరం ఉంది. సంగారెడ్డి లో అన్ని పార్టీలకు చెందిన పెద్ద నాయకులు ఉన్నారు. కానీ అందరూ కూడా మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు చేసే వారే.జహీరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ ఇవ్వకపోతే ఎంపీ రఘునందన్ రావు నోరు మెదపటం లేదు. అన్నింటికీ నోరు వేసుకొని పడిపోయే రఘునందన్ రావు ఇప్పుడు ఎందుకు నోటి తాళం వేసుకున్నారు. బుల్లెట్ ట్రైన్ ఇవ్వని బీజేపీని మిగతా రాజకీయ పార్టీలు ఎందుకు ప్రశ్నించటం లేదు. జహీరాబాద్ కు బుల్లెట్ ట్రైన్ వచ్చే వరకు మేము కొట్లాడుతాం. ఎంఎంటీఎస్ ట్రైన్ తెస్తామని పేదవాళ్ల ఇండ్లు తీసుకొని వాళ్లను రోడ్డున పడేశారు. కానీ ఇప్పటి వరకు ట్రైన్ రాలేదు. వారికి పరిహారం అందలేదు. పటాన్ చెరు ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో తెలియదు. సంగారెడ్డి ఎమ్మెల్యే ఒక పార్టీ గెలిచే ఇంకో పార్టీ పనులకు వెళ్తారు. ఆందోల్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి వచ్చిందని సంతోషిద్దామంటే వాళ్ల బావమరిది సింగూర్ ఎఫ్టీఎల్ కింద 2 వంద ఎకరాలు కబ్జా చేసిండు.కానీ వీటిని ఏ పార్టీల వాళ్లు అడగకుండా మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు చేస్తున్నారు. వాళ్లంతా కూడా రాజకీయంగా ఎదిగి, ప్రజలకు మాత్రం ఏమీ చేయటం లేదు. సంగారెడ్డి లో మ్యాచ్ ఫిక్సింగ్ లేని రాజకీయాల అవసరం ఉంది. మేము పాంచజన్యం అనే ఐదు కీలక అంశాలను ప్రాధాన్యంగా పెట్టుకున్నాం. ఉచిత విద్య, వైద్యం ప్రజలందరికీ ఇస్తానని నేను మాట ఇస్తున్నా. రైతుల కల్లాల దగ్గర గుండెపోటు తో చనిపోతే అడిగే గుండె ధైర్యం ఏ పార్టీకి లేదు. వారికోసం మేము కొట్లాడుతాం. రైతును గౌరవించే జవాబుదారీ ప్రభుత్వాన్ని నడిపిస్తాం. తెలంగాణ యువత మొదటి ఏడాదిలోనే 4 లక్షల ఉద్యోగాలు వేస్తాం. యువత వ్యాపారం చేసుకునేందుకు 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణాలు అందిస్తాం. తెలంగాణ వస్తే అందరికీ రాజకీయంగా అవకాశాలు వస్తాయని అనుకున్నాం. కానీ అలా జరగలేదు. మేము మాత్రం ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు పెద్ద పీట వేస్తాం.

అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇస్తాం. సామాజిక న్యాయ తెలంగాణను సాధిస్తాం.

## ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 17 వార్డులకు 'ప్రజా దర్బార్'



లోకల్ గైడ్ ' ఖమ్మం-వరంగల్ క్రాస్ రోడ్డు సెయింట్ జోసెఫ్స్ హైస్కూల్ మైదానంలో నిర్వహణ- వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఖమ్మం : సామాన్యుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలనే సంకల్పంతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమం పాలేరు నియోజకవర్గంలో విజయవంతంగా జరుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా, అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి వినతులు స్వీకరిస్తుండటంతో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా రేపు (సోమవారం) మధ్యాహ్నం 2:00 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు ప్రాంతంలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ మైదానంలో చివరి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ దర్బార్‌కు మున్సిపాలిటీ పరిధిలోని 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 25, 26, 27, 28, 29 వార్డుల ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కోరారు.

### వేదికలపైనే పరిష్కారం!

ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కార దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు ఈ వేదికపై అందుబాటులో ఉంటారు. ప్రజల ప్రతి విన్నపాన్ని నేరుగా పర్యవేక్షిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. పైన పేర్కొన్న 17 వార్డుల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా వార్డుల కౌన్సిలర్లు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## బాలిక వైద్యానికి సర్పంచ్ శ్రీలత లక్ష్మణ్ బాబు చేయూత



ఏటూరునాగారం : లోకల్ గైడ్ :ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు మరోసారి తమ మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన జాడి సమిరెడ్డి, సారమ్మల కుమార్తె అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం, మందుల ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ ఆదేశాల మేరకు ఐదో వార్డు సభ్యుడు కొండాయి చిన్ని, మండల నాయకులు బాలిక నివాసానికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, తల్లిదండ్రులు జాడి సమిరెడ్డి, సారమ్మలను పరామర్శించారు. అనంతరం సర్పంచ్ తరఫున మందుల ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అవసర సమయంలో అండగా నిలిచిన సర్పంచ్‌కు బాలిక కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాడూరి రఘు, కుమ్మరి చంద్రబాబు, తాళ్లపెల్లి మోహన్, శ్రీను, జాడి హరిబాబు, రామటెంకి రాజ్‌కుమార్, కుమ్మరి నరేష్, రాజేష్, కుమ్మరి బాబు, సమ్మయ్య, కుమ్మరి చంద్రరావు, కొండాయి ప్రశాంత్, కుమ్మరి నర్సింగరావు, అంజి నీరజ్, గడదాసు శశి తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం...



లోకల్ గైడ్ ' ఖమ్మం లక్ష్మీపురం గురుకుల విద్యాలయ నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి విద్యపై పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాల కోసం చేసే పెట్టుబడిబోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం బోనకల్, అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి నిర్మాణ పనుల పురోగతిని వివరించారు.విద్యాలయ ఆవరణలో కాలినడకన తిరుగుతూ పరిపాలనా భవనం, జూనియర్, సీనియర్ హాస్టళ్లు, తరగతి గదులు, ల్యాబ్ గదుల నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి విద్యకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి వ్యయం కాదని, భవిష్యత్ తరాలను శక్తివంతంగా తీర్చిదిద్దే పెట్టుబడి అని అన్నారు. దేశంలోనే అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని ప్రభుత్వ విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు.నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతూ నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా అత్యున్నత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.విద్యార్థుల భవిష్యత్‌కు పునాదిగా నిలిచే ఈ విద్యా సంస్థ నిర్మాణంలో, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు.పనుల పురోగతిపై అధికారులు పరిపాలనా భవనానికి సంబంధించిన బ్లాక్-2, 3, 4 ల్యాబ్ భవనాల జీ ప్లస్ వన్ స్లాబ్ పనులు పూర్తయ్యాయని, బ్లాక్-4 తరగతి గదుల జీ ప్లస్ టూ స్లాబ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సీనియర్ హాస్టళ్లలో ఒక బ్లాక్‌లో గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ పనులుకొనసాగుతుండగా, మూడు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యాయని వివరించారు.జూనియర్ హాస్టళ్లలో రెండు బ్లాక్‌ల నిర్మాణ పనులు పూర్తికాగా, మరో రెండు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా ఛైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యతతో గడువు లోగా పూర్తి చేయాలి...

# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



లోకల్ గైడ్ ' ఖమ్మం:రూ. 3.15 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శ్రీకారంరూ. 33 కోట్లతో రహదారుల అభివృద్ధి, జాతీయ రహదారుల అనుసంధాన పనులకు భూమిపూజ50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఉపముఖ్యమంత్రిముదిగొండ,క్షేత్ర స్థాయిలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో గడువులోగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండలంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి స్వాగతం పలికి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముదిగొండ మండలంలోని యడవల్లి గ్రామంలో రూ.3.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు, ముదిగొండ మండల కేంద్రంలో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈఆర్వో కార్యాలయ భవనానికి, మండలంలో రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.33 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు రహదారుల అభివృద్ధి పనులకు కూడా ఉప ముఖ్యమంత్రి భూమిపూజ నిర్వహించారు. అనంతరం యడవల్లి లక్ష్మీపురం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ముదిగొండ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని ఉప ముఖ్యమంత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రావడం ద్వారా పరిసర గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని, గ్రామ ప్రజలకు మెరుగైన పరిపాలనా సేవలు అందించేందుకు గ్రామ పంచాయతీ భవనం భవనం ఉపయోగపడనుందని తెలిపారు. ప్రజలకు విద్యుత్ సంబంధిత సేవలు మరింత సులభంగా అందించేందుకు ఈఆర్ఓ భవనం దోహదపడనుందని అన్నారు. ముదిగొండ మండలంలో 33 కోట్లతో చేపట్టిన రహదారుల నిర్మాణం పనులు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగు పడటంతో పాటు జాతీయ రహదారులతో అనుసంధానం బలోపేతం కానుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అన్నారు. ఆసుపత్రి భవన నిర్మాణ అన్ని పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్మాణ పనుల నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని, సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో క్రమం తప్పకుండా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతర సమీక్ష నిర్వహిస్తూ, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రజలకు మెరుగైన మౌళిక సదుపాయాలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా ఛైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఇతర స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# సిఎం పర్యటన నేపథ్యంలో మియాపూర్‌లో ట్రాఫిక్ ఆంక్షలు

-సోమవారం సాయంత్రం 4:30 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రత్యామ్నాయ మార్గాలను

-వినియోగించాలి సైబరాబాద్ పోలీస్ కమిషనర్..ఏం రమేష్




హైదరాబాద్, జూన్ 7 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే మియాపూర్ ఫ్లైఓవర్ శంకుస్థాపన కార్యక్రమం, బహిరంగ సభ నేపథ్యంలో సోమవారం (జూన్ 8) సాయంత్రం 4:30 గంటల నుంచి రాత్రి 9:00 గంటల వరకు మియాపూర్ పరిసర ప్రాంతాలలో భారీ ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ తెలిపారు. మియాపూర్ బస్ స్టాప్ సమీపంలోని శివాలయం వద్ద నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, వాహనాలు తరలివచ్చే అవకాశం ఉన్నందున జాతీయ రహదారి-65 తో పాటు మియాపూర్ పరిసర ప్రాంతాలలో వాహనాల రాకపోకలు అధికంగా ఉండనున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నగర వాసులు, ప్రయాణికులు సోమవారం సాయంత్రం 4:30 గంటల నుంచి రాత్రి 9:00 గంటల వరకు మియాపూర్ మార్గాన్ని వీలైనంత వరకు నివారించి ప్రత్యామ్నాయ రహదారులను ఉపయోగించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు ప్రజల భద్రతను కాపాడేందుకు అవకాశం ఉంటుందని కమిషనర్ తెలిపారు. ప్రజల సహకారంతో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలమని, ట్రాఫిక్ పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 284 మందిపై కేసులు



సైబరాబాద్, జూన్ 7 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించి 284 మందిపై కేసులు నమోదు చేసినట్లు సైబరాబాద్ ట్రాఫిక్ ఏడిసిపి ట్రాఫిక్- జి.హన్మంతరావు తెలిపారు. పట్టుబడిన వారిలో 247 మంది ద్విచక్ర వాహనదారులు, ముగ్గురు ఆటో డ్రైవర్లు, 34 మంది కార్ల డ్రైవర్లు ఉన్నారు. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఏసి) ఆధారంగా 223 మంది 36-200 ఎంజీ/100 ఎంఎల్, 33 మంది 201-300 ఎంజీ/100 ఎంఎల్, 28 మంది 301-550 ఎంజీ/100 ఎంఎల్ స్థాయిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరందరినీ కోర్టుకు హాజరుపరుస్తామని అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం తీవ్రమైన నేరమని, మద్యం మత్తులో ప్రమాదాలకు కారణమై ప్రాణనష్టం జరిగితే భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)-2023 సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసి గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉందని జి.హన్మంతరావు హెచ్చరించారు. గత వారం (01.06.2026 నుంచి 06.06.2026 వరకు) 164 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించగా, ఇద్దరికి జరిమానాతో పాటు జైలు శిక్ష, 16 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 146 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ అధికారులు వెల్లడించారు.

# సీఎంసీ ప్రజావాణి కార్యక్రమం రద్దు

-ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జూన్ 8న ప్రజావాణి నిర్వహణకు విరామం




హైదరాబాద్, జూన్ 7 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో సీఎం రేవంత్ రెడ్డి అధికారిక కార్యక్రమాలు నిర్వహించబడనున్న నేపథ్యంలో 2026 జూన్ 08వ తేదీ సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి, సీఎంసీ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు సీఎంసీ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు, అధికార యంత్రాంగం నిమగ్నమవడం వంటి కారణాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలు, వినతులు స్వీకరించే ప్రజావాణి కార్యక్రమం తదుపరి తేదీన యథావిధిగా నిర్వహించబడుతుందని తెలిపారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం, ఆహారాన్ని వృథా చేయొద్దు..కొండల్ రెడ్డి బద్ధం

-ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిద్దాం



శేరిలింగంపల్లి, జూన్ 7 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆహారం విలువను గుర్తించి, దానిని వృథా చేయకుండా బాధ్యతాయుతంగా వినియోగించాలని సామాజికవేత్త బద్ధం కొండల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.."అన్నం పరబ్రహ్మ స్వరూపం" అని మన పెద్దలు చెప్పిన మాటలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు సరిపడా ఆహారం లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితులలో ఆహారాన్ని వృథా చేయడం సమాజానికి నష్టకరమని పేర్కొన్నారు. ఆహార భద్రత అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా అని ఆయన తెలిపారు. ఇంట్లో, హోటళ్లలో, వేడుకలలో అవసరానికి మించి ఆహారాన్ని తయారు చేసి వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మిగిలిన ఆహారాన్ని అవసరమైన వారికి అందించే కార్యక్రమాలను ప్రోత్సహించాలని కోరారు. నాణ్యమైన, సురక్షితమైన ఆహారం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా కృషి చేయడం ద్వారా ఆరోగ్యవంత మైన సమాజ నిర్మాణానికి తోడ్పడవచ్చని ఆయన అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజ వెనుక వారి కష్టం, చెమట దాగి ఉంటుందని, ఆహారాన్ని గౌరవించడం అంటే రైతును గౌరవించినట్టేనని తెలిపారు. ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా ఆహార పరిరక్షణ, పోషకాహార ప్రాధాన్యత, ఆహార వృథా నివారణపై ప్రజలలో మరింత అవగాహన పెరగాలని బద్ధం కొండల్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఎస్ ఎస్ కే సమాజ్ సభకు తరలిన పేట సమాజ్ సభ్యులు



నారాయణపేట జూన్ 7:హైదరాబాద్ లో ఎస్ ఎస్ కే సమాజ్ తెలంగాణ రాష్ట్ర భవనం,ఉత్తమ విద్యార్థుల సన్మాన సభకు నారాయణపేట జిల్లా,పట్టణం నుంచి ఎస్ ఎస్ కే సమాజ్ సభ్యులు భారీ ఎత్తున తరలి వెళ్లారు.ఈ సభలో నారాయణపేట పట్టణానికి చెందిన 15 మంది ఉత్తమ విద్యార్థులను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్,ఎంపి.ఈటెల రాజేందర్ ,ఎమ్మెల్యేలు,ఎస్ ఎస్ కే సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్ రవీంద్ర,ఉపాధ్యక్షుడు నాగురావు నామాజీ,ప్రధాన కార్యదర్శి టాంక్ విష్ణు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పేదల సంక్షేమం కోసం సహకారం అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట నుంచి ఎస్ ఎస్ కే సమాజ్ సభ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# అభివృద్ధి పదంలో ముందంజలో భాగ్యనగర్ తండా సర్పంచ్ హిరలాల్

### రైతులు, వ్యవసాయ కూలీల కొరకు రహదారి శుభ్రం



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 7 : భాగ్యనగర్ తండా గ్రామం నుండి వయ గాజులతండా మీదుగా సీతారాంపురం వేళ్ళు రహదారికీ ఇరువైపులా పిచ్చి మొక్కలు , సర్కార్ తుమ్మలు ఎపుగా పెరిగి ఆ మార్గం గుండా వెళ్లే వారికీ ఇబ్బందిగా మారడం , ఈ రహదారి గుండా ప్రధానంగా రైతులు నిత్యం పంట పొల్లలకు వేళ్ళు దారి గనుక వ్యవసాయ సీజన్ మొదలుకానునందున ముందస్తుగానే స్పందించిన భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హిరలాల్ జేసీబీ తో మూళ్ళ పొదలు తొలగించి, రహదారి పై ఉన్న గుంతలను పూడ్చిందుకు గ్రావెల్ ను తొలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్ , మాజీ ఎంపీటీసీ బానోత్ రాంచందర్ , గుగులోత్ ఈశ్వర్ , పంచాయతీ సిబ్బంది హేంచంద్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు ప్రజలతో ఉన్నాం, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షాన పోరాడుతాం

### మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్....వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్07(లోకల్ గైడ్ న్యూస్):ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూప్రపంచీకరణ కారణంగా సంఘటిత అసంఘటిత కార్మికుల జీవితాలు ఆగం అయ్యాయి అన్నారు. కేసీఆర్ పాలన్లో ఆటో కార్మికులకు అండగా నిలిచారు. ఆటో కార్మికులకు 77 కోట్ల టాక్స్ లను మాఫీ చేశారు. ఆటో కార్మికులకు 5 లక్షల ప్రమాద బీమా చేయించడం జరిగింది అన్నారు. ఆటో అడ్డాలు ఏర్పాటు, ట్రాఫిక్ పోలీసుల వేధింపులు లేకుండా చేశారు. కానీ కాంగ్రెస్ 2023లో ఆటో కార్మికులకు అనేక హామీలు ఇచ్చింది కానీ ఆ హామీలు అమలు కావడం లేదు, కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ ని ఈ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. రాహుల్ గాంధీ ఎక్కడ ఎన్నికలు జరిగినా ఆటో కార్మికుల ఆటో ఎక్కారు, భోజనం చేశారు కానీ తెలంగాణాలో ఇచ్చిన హామీ అమలు మరిచారు. ఆటో కార్మికులకు ఇస్తామన్నా సంవత్సరానికి 12 వేలు ఇవ్వడం లేదు, ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదు, ఆటో కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు, ఆదివారం రోజున శ్రీ చైతన్య ఆటో కార్మిక పరస్పర సహకార సంఘం వార్షికోత్సవాన్ని పూర్తి చేసుకోవడం జరిగింది వారికి నా వ్యక్తిగత తోడ్పాటును అందించడం జరిగిందని తెలిపారు. రాబోవు తెలంగాణ ఏర్పడే బీఆర్ఎస్ ప్రభుత్వంలో సహకార, కార్మిక సంఘాల కోసం ప్రత్యేక ప్రభుత్వ పాలసీలను రూపొందిస్తాం అన్నారు. ఈ రోజు నుంచి 10 రోజుల పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని డివిజన్లు వారీగా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నాం అన్నారు. అధికారంలో ఉన్నా ప్రజలతో ఉన్నాం ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలతోనే ఉన్నాం ప్రజల పక్షాన పోరాడుతాం అని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు పులి రజినీకాంత్, ఇమ్మడి రాజు, ఆటో కార్మిక సంఘం నాయకులు ఉప్పుల రాజేందర్, రామ్ చందర్, రవీందర్, సురేష్, గణేష్, రవి, సుదర్శన్, సమీర్, శరత్, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి... జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య

### వర్షాలు ఆలస్యమైతే ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక అమలు చేయాలి

### గ్రామసభల ద్వారా రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ

ఖమ్మం, జూన్-07:లోకల్ గైడ్ :ప్రస్తుతం వాతావరణ శాఖ అంచనాల ప్రకారం 2026 వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం వల్ల సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని జిల్లావ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ, ఉద్యానవన శాఖ, భూగర్భ జల వనరుల శాఖలు సంయుక్తంగా గ్రామాల్లో రైతులకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికను సిద్ధం చేసిందన్నారు.జూలై 15 వరకు వర్షాలు పడకపోతే సాగు చేయవలసిన పంటలు, జూలై 30 వరకు వర్షాలు ఆలస్యమైతే చేపట్టాల్సిన పంటల ప్రణాళిక, అలాగే ఆగస్టు 15 వరకు వర్షపాతం నమోదుకాకపోతే సాగు చేయాల్సిన పంటలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.వర్షాలు ఆలస్యమైన పరిస్థితుల్లో వరి సాగు చేసే రైతులు సంప్రదాయ నాటు విధానానికి బదులుగా వెదజల్లే పద్ధతిని అనుసరించాలని సూచించారు.స్వల్పకాలిక వరి రకాలైన బీపీటీ-5204, ఆర్ఎన్ఆర్-15048, డబ్ల్యూజీఎల్-44, జేజీఎల్-1978, ఎంటీయూ-1010, జై శ్రీరామ్, హెచ్ఎంటీ సోనా వంటి రకాలను సాగు చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు పొందవచ్చని తెలిపారు.వర్షాభావ పరిస్థితుల కారణంగా వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటల సాగు విస్తీర్ణం తగ్గిన పక్షంలో వాటి స్థానంలో పెసర, మినుము, బొబ్బర, కంది, వేరుశనగ వంటి పంటలను సాగు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు అవసరమైన పెసర విత్తనాలను ఆత్మనిర్భరత మిషన్ పథకం క్రింద రాయితీపై అందజేయనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామసభల ద్వారా రైతులకు విస్తృత అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పత్తి సాగు చేసే రైతులు తొందరపడి విత్తనాలు వేయవద్దని, భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడే విత్తనాలు వేయాలని సూచించారు. కనీసం 60 నుంచి 70 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైన తర్వాతే పత్తివిత్తనాలు వేయడం మంచిదని, జూలై 15 వరకు పత్తి సాగుకు అనుకూల సమయం ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం... ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

### లక్ష్మీపురం గురుకుల విద్యాలయ నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి

### విద్యపై పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాల కోసం చేసే పెట్టుబడి

### బోనకల్ మండలం లక్ష్మీపురంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల భవన నిర్మాణ పనులను పరిశీలించిన డిప్యూటీ సీఎం

బోనకల్, జూన్ 07:లోకల్ గైడ్ :అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., సంబంధిత శాఖల అధికారులు ఉప ముఖ్యమంత్రికి నిర్మాణ పనుల పురోగతిని వివరించారు.విద్యాలయ ఆవరణలో కాలినడకన తిరుగుతూ పరిపాలనా భవనం, జూనియర్, సీనియర్ హాస్టళ్లు, తరగతి గదులు, ల్యాబ్ గదుల నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యకు ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి వ్యయం కాదని, భవిష్యత్ తరాలను శక్తివంతంగా తీర్చిదిద్దే పెట్టుబడి అని అన్నారు. దేశంలోనే అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని ప్రభుత్వ విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు.నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతూ నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా అత్యున్నత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.విద్యార్థుల భవిష్యత్‌కు పునాదిగా నిలిచే ఈ విద్యా సంస్థ నిర్మాణంలో, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండరాదని స్పష్టం చేశారు.పనుల పురోగతిపై అధికారులు పరిపాలనా భవనానికి సంబంధించిన బ్లాక్-2, 3, 4 ల్యాబ్ భవనాల జీ ప్లస్ వన్ స్లాబ్ పనులు పూర్తయ్యాయని, బ్లాక్-4 తరగతి గదుల జీ ప్లస్ టూ స్లాబ్ పనులు పూర్తయ్యాయని తెలిపారు. సీనియర్ హాస్టళ్లలో ఒక బ్లాక్‌లో గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ పనులుకొనసాగుతుండగా, మూడు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యా యని వివరించారు.జూనియర్ హాస్టళ్లలో రెండు బ్లాక్‌ల నిర్మాణ పనులు పూర్తికాగా, మరో రెండు బ్లాక్‌ల పునాది పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సుడా చైర్మెన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీతో చారిత్రాత్మక ఒప్పందం, తెలంగాణ యువతకు అంతర్జాతీయ ఉద్యోగ అవకాశాల బాటలు.. సీఎం రేవంత్ రెడ్డి

### -యంగ్ ఇండియా, ఫ్యూచర్ సిటీతో యువత భవిష్యత్తుకు బంగారు బాటలు..మిరియాల ప్రీతం






హైదరాబాద్, జూన్ 7 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి విదేశీ పెట్టుబడులు, ఉపాధి అవకాశాల కల్పన, యువత నైపుణ్యాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్ర భవిష్యత్తును కొత్త దిశగా తీసుకెళ్తున్నాయని కాంగ్రెస్ యువ నాయకుడు మిరియాల ప్రీతం అన్నారు. జర్మనీ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి జర్మనీకి చెందిన మంత్రి మరియో మెగాట్తో జరిపిన చర్చలు, కుదుర్చుకున్న ఒప్పందాలు తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాల ద్వారాలు తెరవనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు లండన్, అమెరికా వంటి దేశాలతో వివిధ రంగాలలో ఒప్పందాలు జరిగినప్పటికీ, జర్మనీతో కుదిరిన ఈ ఒప్పందం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుందని మిరియాల ప్రీతం వివరించారు. ప్రపంచంలో అత్యంత అభివృద్ధి చెందిన పారిశ్రామిక దేశాలలో ఒకటైన జర్మనీలో ఉద్యోగాలు పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను తెలంగాణ యువతకు ఇక్కడే అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందన్నారు. జర్మనీలో ఉద్యోగ అవకాశాలను పొందాలంటే జర్మన్ భాషపై పట్టు తప్పనిసరి కావడంతో, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు జర్మన్ భాషా శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. భాషా పరిజ్ఞానంతో పాటు జర్మనీ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను కూడా అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. దీని ద్వారా తెలంగాణ యువత ప్రపంచ స్థాయి ఉద్యోగ మార్కెట్‌లో పోటీ పడగల సామర్థ్యాన్ని సొంతం చేసుకుంటారని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన యంగ్ ఇండియా కార్యక్రమం ద్వారా విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జర్మనీ విద్యా ప్రమాణాలను అధ్యయనం చేసి, వాటిలోని ఉత్తమ విధానాలను తెలంగాణ విద్యా వ్యవస్థలో అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులు చదువు పూర్తిచేసిన వెంటనే ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా విద్యా విధానాన్ని రూపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో జర్మనీతో పాటు జపాన్, దక్షిణ కొరియా వంటి అభివృద్ధి చెందిన దేశాలతో కూడా తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మక భాగస్వామ్యాలు కుదుర్చుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే ఆ దిశగా తొలి అడుగుగా జర్మనీతో కుదిరిన ఒప్పందం రాష్ట్రానికి ఎంతో మేలు చేయనుందన్నారు. రాబోయే రోజులలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఫ్యూచర్ సిటీలో సుమారు 500 అంతర్జాతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టే అవకాశాలు ఉన్నాయని మిరియాల ప్రీతం పేర్కొన్నారు. ఈ కంపెనీల రాకతో భారీ స్థాయిలో ఉపాధి అవకాశాలు ఏర్పడి తెలంగాణ యువతకు స్వదేశంలోనే ప్రపంచ స్థాయి ఉద్యోగాలు లభించే పరిస్థితులు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం యువత ఉపాధి, పారిశ్రామికాభివృద్ధి, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడుల కేంద్రంగా, యువతకు అవకాశాల నిలయంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మిరియాల ప్రీతం తెలిపారు. రాష్ట్ర యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, భవిష్యత్తు ప్రపంచ అవసరాలకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# అశ్వారావుపేటలో వరి సాగు విప్లవం నేడు రైతు వేదికలో భారీ అవగాహన సదస్సు!

### ఖర్చులు తగ్గించి, లాభాలు పెంచే 'గ్రీన్ ప్యాడీ ప్రాజెక్ట్'

### హాజరుకానున్న ఢిల్లీ దేశీయ వ్యవసాయ శాస్త్రవేత్తలు

### తడి-పొడి సాగు పద్ధతిపై ప్రత్యక్ష అవగాహన

### పర్యావరణాన్ని కాపాడితే నేరుగా బ్యాంకు ఖాతాల్లోకే కార్బన్ క్రెడిట్స్ బోనస్!



అశ్వారావుపేట, లోకల్ గైడ్ : సాంప్రదాయ వరి సాగులో పెట్టుబడులు పెరిగిపోయి, నీటి లభ్యత తగ్గిపోతున్న తరుణంలో అశ్వారావుపేట మండల వరి రైతులకు సరికొత్త సాంకేతికతను పరిచయం చేసేందుకు వేదిక సిద్ధమైంది. చేంజ్ అలయన్స్, డి బి ఆర్ సి మరియు వరాహ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ (సోమవారం) ఉదయం పది గంటలకు స్థానిక రైతు వేదికలో ఒక భారీ అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. దేశ రాజధాని ఢిల్లీ నుండి రానున్న ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు ఈ సదస్సులో పాల్గొని రైతులకు ప్రత్యక్షంగా దిశానిర్దేశం చేయనున్నారు.వరి సాగులో ఏ డబ్బు డి విప్లవంప్రస్తుత రోజుల్లో నీటి కొరత, విద్యుత్ ఛార్జీల భారం రైతులకు పెద్ద సవాలుగా మారాయి. వీటికి పరిష్కారంగా గ్రీన్ ప్యాడీ ప్రాజెక్ట్‌లో భాగంగా తడి-పొడి సాగు పద్ధతి ను శాస్త్రవేత్తలు ఈ సదస్సులో వివరించనున్నారు. ఈ పద్ధతి ద్వారా వరి దిగుబడి ఏమాత్రం తగ్గకుండానే, అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ పద్ధతి వల్ల రైతులకు కలిగే ముఖ్య ప్రయోజనాలు30 శాతం నీటి పొదుపు సాంప్రదాయ పద్ధతితో పోలిస్తే వరి సాగులో నీటి వినియోగం దాదాపు 30 శాతం వరకు తగ్గుతుంది.పెట్టుబడి, కరెంట్ ఆదా సేచన నీటి వినియోగం తగ్గడం వల్ల మోటార్ల వాడకం తగ్గి, కరెంట్ బిల్లులు మరియు మోటార్ల అరుగుదల ఖర్చులు ఆదా అవుతాయి.స్థిరమైన దిగుబడి శాస్త్రీయ పద్ధతుల ద్వారా తక్కువ నీటితోనే నాణ్యమైన, స్థిరమైన వరి దిగుబడిని సాధించవచ్చు.రైతులకు అదనపు లాభం.. 'కార్బన్ క్రెడిట్స్'!ఈ ప్రాజెక్టులోని అత్యంత ఆకర్షణీయమైన అంశం పర్యావరణ పరిరక్షణతో కూడిన అదనపు ఆదాయం. తడి-పొడి సాగు పద్ధతి ద్వారా భూమి నుండి విడుదలయ్యే ప్రమాదకర మిథేన్ ఉద్గారాలను 48శాతం వరకు తగ్గించవచ్చు. ఇలా పర్యావరణాన్ని కాపాడుతూ వరి పండించే రైతులకు కార్బన్ క్రెడిట్స్' రూపంలో ప్రభుత్వం/సంస్థల నుండి నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోకే అదనపు నగదు ప్రోత్సాహకం (బోనస్ ఆదాయం) అందుతుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు.సదస్సు వివరాలుఈనెల 8వ తేదీ, సోమవారం ఉదయం 10 గంటలకు రైతు వేదిక, అశ్వారావుపేటకు వరి రైతులు ?తరలిరావాలని పిలుపునిచ్చారు. ?అశ్వారావుపేట మండలంలోని వరి రైతులందరూ, ముఖ్యంగా ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేస్తూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు సాధించాలనుకునే ప్రతీ ఒక్క రైతు సోదరుడూ ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహక సంస్థలైన చేంజ్ అలయన్స్, డి.వి.ఆర్.సి మరియు వరాహ ప్రతినిధులు కోరారు. ఆధునిక సాంకేతికతను తెలుసుకొని, లాభాల బాట పట్టేందుకు ఈ మహా సదస్సును జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# మల్కాసింగ్ అకాడమీ కృషి అభినందనీయం

### 40 మంది అగ్నివీర్ లుగా ఎంపిక

### బాపన్ పల్లి లో ఘన సన్మానం



నారాయణపేట జూన్ 7: మల్కాసింగ్ అకాడమీ కృషి అభినందనీయమని 40 మంది అగ్నివీర్ లను దేశానికి అందించిందని ద్రోణాచార్య అవార్డు గ్రహీత రమేష్ అన్నారు.నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం బాపన్ పల్లి గ్రామం లో మిల్క సింగ్ అకాడమీ - పల్లె పల్లె కు ఆట ఆధ్వర్యంలో మొన్న జరిగిన భారత ఆర్మీ ఎంపిక లో అకాడమీ నుండి 40 మంది అగ్నివీర్ లుగా ఎంపిక కావడం జరిగింది వీరందరిని ఆదివారం బాప న్ పల్లి గ్రామం లో గ్రామ సర్పంచ్ గవి నో ళ్ల శ్రీనివాస్ అధ్యక్ష తన జరిగిన కార్యక్రమం లో భారత అథ్లెటిక్స్ కోచ్, ద్రోణచార్య అవార్డు గ్రహీత రమేష్ చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేశారు, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం లో యిలా అకాడమీ ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణ యిచ్చి ఆర్మీ కి ఎంపిక చేయడం గొప్ప విషయం అన్నారు అదే విధంగా ఈ అకాడమీ డైరెక్టర్ కావలి మహేష్ సభ్యులు ఉదయ్ కిరణ్ లను అభినందించారు. దేశ సేవ చేయడం గొప్ప విష యం అన్నారు ఈ అకాడమీ అభివృద్ధి సహాయం అందిస్తా ను అన్నారు, అదే విధంగా ఈ కార్యక్రమం లో బాపన్ పల్లి గ్రామ సర్పంచ్. తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు గవి నో ళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మా గ్రామానికి ఈరోజు ఇండియా అథ్లెటిక్స్ కోచ్, ద్రోణచార్య అవార్డు గ్రహీత రమేష్ రావడం గర్వకారణం అన్నారు.రమేష్ , పుల్లెల గోపీచంద్, సానియా మీర్జా, పీవీ సింధు లకు కోచ్ గా శిక్షణ యిచ్చారన్నారు. దేశం తరపున ఓలంపిక్స్ లో పథకాలు వచ్చుటకు కృషి చేశారన్నారు. గ్రామీణ ప్రాంతం లో ఎంతో మందిని గుర్తించి వారిని క్రీడాకారు లగా తయారు చేసారనీ అన్నారు. ధన్యవాదములు తెలిపారు, మా గ్రామం లో ఈ అకాడమీ ద్వారా ఇప్పటి వరకు 100 మంది ఎంపిక కావడం జరిగిందనీ దీనికి కృషి చేసిన మహేష్, ఉదయ్ లను అభినందించారు. గ్రామీణ ప్రాంతం లో ఉన్న వారికీ శిక్షణ యిచ్చి సహా యం చేయడం గొప్ప విష యం అన్నారు, ఈ అకాడమీ కి పూర్తి సహాయం అందిస్తా మనీ అన్నారు, ఈ కార్య క్రమం లో ఈనాడు లక్ష్య సంస్థ ప్రతి నిధులు దామర్ గిద్ద సర్పంచ్ కనికి రెడ్డి,పి ఈ టి.రమణ,రఘువేంద్ర రెడ్డి మాజి సర్పంచ్ దేశాయ్ పల్లి సత్యనారాయణ రెడ్డి, నాగేందర్, సంస్థ ఫాకల్టీ ప్రభాకర్ సార్, కృష్ణా ఆర్ ఎంపీ వైద్యులు వెంకట్రాములు, ముంకన్ పల్లి మజి సర్పంచ్ మొగుళప్ప ఆర్మీ కి ఎంపిక అయినా 40 మంది అగ్నివీర్ లు వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# నగర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది ..... తిలక్

### మేధన్ష్ ఫుడ్ జోన్ ను టాంగో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్ రావు తో కలిసి ప్రారంభించిన ఎర్రం బాలగంగాధర్ తిలక్...



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం నగర ప్రజలకు సరికొత్త రుచులను, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి 'మేధన్ష్ ఫుడ్ జోన్' సిద్ధమైంది. ఖమ్మం నగరం గుట్టల బజార్, కిన్నెరసాని థియేటర్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ హోటల్‌ను ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, త్రీ టౌన్ ఏరియా కో-ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ మరియు ఖుఅస్త్రశీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ప్రారంభించారు. హోటల్ నిర్వాహకులకు వారు శుభాకాంక్షలు తెలిపారు. హోటల్‌ను ప్రారంభించిన అనంతరం యర్రం బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి చొరవతో ఖమ్మం నగరం రోజురోజుకూ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. పెరుగుతున్న జనాభా, నగర విస్తరణకు అనుగుణంగా ఇలాంటి ఆధునిక వసతులతో కూడిన హోటళ్లు రావడం శుభపరిణామన్నారు. వ్యాపార రంగాలు విస్తరించడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, నగర ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు."ప్రజలకు కేవలం ఆహారాన్ని రుచిగా అందించడమే కాకుండా.. నాణ్యత, శుభ్రత పాటించినప్పుడే వ్యాపారం దీర్ఘకాలం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. మేధాన్ష్ ఫుడ్ జోన్ నిర్వాహకులు కూడా అదే బాటలో పయనించి కస్టమర్ల మనసులు గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు శ్రీనివాసరావు మరియు బాలగంగాధర్ తిలక్ మేధాన్ష్ ఫుడ్ జోన్ యొక్క ప్రోప్రైటర్స్ కూచిపూడి శ్రీనివాసరావు,కూచిపూడి ఉదయ్ కుమార్ ను అభినందించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఖుఅస్త్రశీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఖుఅస్త్రశీ జిల్లా కార్యదర్శి కొనిదేనా శ్రీనివాస్, ఖుఅస్త్రశీ అసోసియేషన్ అధ్యక్షులు కోమగిరే దుర్గ ప్రసాద్,ఖుఅస్త్రశీ జాయింట్ సెక్రటరీ వల్లూరి శ్రీకాంత్,కూరపాటి రుక్మారావు, జిల్లా సెక్రెటరీ కాంగ్రెస్ పార్టీ డి.శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి ముద్దు కృష్ణ, మెట్టు సల్మాన్, కూచిపూడి ప్రవీణ్ కుమార్, కూచిపూడి ఉపేందర్, దేవరకొండ ఫణి, సురవెల్లి శ్రీనివాస్, కలకోట వెంకన్న, వెంపటి సాయి తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణిం చాలి: ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య



నారాయణపేట జూన్ 7:ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా నారాయణపేట జిల్లా ట్రాఫిక్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారు లు, ఆటో డ్రైవర్లు మరియు సాధారణ ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ వాహనదా రులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ధరించాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయని పేర్కొన్నారు.ఆటో రిక్షాలలో అనుమతించిన సంఖ్య కంటే ఎక్కువ మంది ప్రయాణికుల ను ఎక్కించకూడదని హెచ్చ రించారు. ముఖ్యంగా ప్రస్తుత వర్షాకాలంలో అధిక సంఖ్య లో ప్రయాణికులను ఎక్కిం చడం వల్ల వాహన సమతు ల్యత దెబ్బతిని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఆటో డ్రైవర్లు రవాణా నిబం ధనలను కచ్చితంగా పాటిం చాలనిసూచించారు.వర్షాకాలంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద నిలబడటం లేదా ఆశ్రయం పొందడం ప్రమాదకరమని తెలిపారు. పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉన్నం దున వర్షం పడుతున్న సమయంలో చెట్ల కింద నిలబడకుండా సురక్షితమైన ప్రదేశాల్లో ఉండాలని సూచిం చారు.అలాగే విద్యుత్ తీగ లు, కరెంట్ స్తంభాలు లేదా తెగిపోయిన విద్యుత్ వైర్ల సమీపంలో ఉండరాదని హెచ్చరించారు. వర్షాల కారణంగా విద్యుత్ ప్రమా దాలు సంభవించే అవకాశం ఉన్నందున అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచా రం అందించాలని తెలిపారు.రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతా ల్లో వాహనాలను నెమ్మదిగా నడపాలని, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రోడ్డు భద్రతా సూచికలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబం ధనలు పాటించి, వర్షాకా లంలో అప్రమత్తంగా వ్యవ హరిస్తే ప్రమాదాలను నివా రించవచ్చని ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తెలిపారు.

## గంగ దేవి గుట్టను మళ్ళీ అక్రమంగా మట్టిని త్రవ్వి అమ్ముకుంటున్న గిడ్డంగి కాంట్రాక్టర్

తిరగబడ్డ గ్రామస్థులు , సహాయాన్ని కోరిన కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతి రావు నీ



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, జూన్ 7 : సింగరేణి మండల గుట్టకింద గుంపు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గంగాదేవి గుట్టను గోదాం పేరుతో గుట్టను త్రవ్వి మట్టి నీ అమ్ముకుంటున్నారు.ప్రకృతిని పరవసింపజేసె గంగాదేవి గుట్టను నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోబోమని గ్రామస్థులు కన్నెర్ర చేశారు . అక్రమ మట్టి తోలకం ఆపకపోతే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అవుతామని గ్రామస్థులు పెత్తందరులను హెచ్చరించారు . అధికారులు జోక్యం చేసుకొని మట్టి దందా ఆపాలి అని కోరారు , ఎటువంటి అనుమతులు లేకుండా పట్టపగలు గుట్టను త్రవ్వి సదరు కాంట్రాక్టర్ మట్టిని అమ్ముకుంటుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు అని అన్నారు . ఇప్పటి కైన మట్టి దందా ఆపకపోతే తహసిల్దార్ ఆఫీస్ ముందు బైఠాయించి ఉద్యమం చేస్తామని గ్రామస్థులు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గుట్టకింద గుంపు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్



తల్లాడ :లోకల్ గైడ్ :మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం 63 మంది లబ్ధిదారులకు రూ.17,41,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యం మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే గారు వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో కూడా ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో 'ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవం'



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 7: ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఫుడ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి నవిత పర్యవేక్షణలో స్థానిక ఐడీఓసీ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో ఆహార భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం,ఫోస్టాక్ శిక్షణా తరగతులను ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న దాదాపు 160 మంది ఫుడ్ హ్యాండ్లర్లు (ఆహార నిర్వాహకులు), అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.నాణ్యమైన ఆహారమే లక్ష్యం!ప్రజలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆహారాన్ని తయారు చేసేటప్పుడు, పంపిణీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన ప్రమాణాల గురించి ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

## వరంగల్ పశ్చిమ నియోజకవర్గ 4వ డివిజన్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడుతాం, కాంగ్రెస్ మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్07(లోకల్ గైడ్ న్యూస్):భారత రాష్ట్ర సమితి పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ 4వ డివిజన్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ...అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజా జీవితంలో ప్రజా క్షేత్రంలో ఉన్నా అధికార కాంగ్రెస్ తాటాకు చప్పుళ్లకు భయపడం, కుట్రపూరితంగా కేసుల పాలు చేసిన అదరం బెదరం. 30 ఏండ్ల ప్రజా జీవితంలో కక్షపూరిత రాజకీయాలు చేయలేదు. మా మాజీ కార్పొరేటర్ బొంగు అశోక్ పై కుట్రపూరితంగా కేసులు పెట్టారు. మా హయాంలో పార్టీలు, మత, కుల బేధాలు చూడలేదు అందరికి సంక్షేమ పథకాలు అందించాం. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, సీపీఐ, సీపీఎం పార్టీ వాళ్లకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అందించాం. 4వ డివిజన్ పరిధిలో 55 కోట్ల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అన్నారు. చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చెప్పుకోక పోవడం వల్ల ఇటీవల ఎన్నికల్లో ఓటమి ఎదురైంది అన్నారు. నాకు, పార్టీ కి ప్రస్తుతం అండగా ఉన్నవారిని కాపాడుకుంటా, గులాబీ జెండా అండగా ఉంటుందని ఆయన తెలిపారు. పదవులు, పైసలు లబ్ధి పొందిన వారు పార్టీలు మారొచ్చు అయినా ఇప్పుడు నిబద్ధత కలిగిన నాయకులు ఉన్నారు. అన్ని వర్గాల ప్రజల పక్షాన పోరాడుతాం. కాంగ్రెస్ మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడుదాం. ఈ సందర్భంగా పార్టీ కోసం పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మాజీ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ ని సన్మానించారు.అనంతరం డివిజన్ మాజీ అధ్యక్షులు డా. కంజర్ల మనోజ్ కుమార్ రూపొందించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ, జోరిక రమేష్, డివిజన్ ఇంచార్జ్ ప్రదీప్ రెడ్డి, నాయకులు డా. కంజర్ల మనోజ్ కుమార్, ఇస్మాయిల్, పార్వతి, దశరథ్, బైరపాక ప్రశాంత్, సారిక, శ్యామ్ సుందర్ రెడ్డి, బూత్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి కడుపులను అక్కున చేర్చుకొని అన్నం పెట్టింది ముంబాయి.

- టియుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ.



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): ముంబైలో తెలుగు సంస్కృతి అనేది కేవలం సంప్రదాయాల సమాహారం మాత్రమే కాదని, అది ఒక జీవన విధానం, ఒక భావోద్వేగ బంధమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అన్నారు.ముంబైలో దాదాపు 12లక్షల మంది తెలుగు వాసులకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆంధ్ర మహాసభ సంస్థ, దాదర్ లో మూడు రోజుల పాటు సాంస్కృతిక సంబరాలను కనుల పండగలా నిర్వహిస్తుంది. ఈ సభకు హాజరైన విరాహత్ అలీ మాట్లాడుతూ...ముంబాయి మహానగరం తెలుగు ప్రజలతో బంధం అనే అంశంపై ప్రసంగించారు. మాడిపోయిన కడుపులు చేత బట్టుకొని ఆకలితీర్చే దారులు వెతుక్కుంటూ కన్నీళ్ళతో బయలుదేరిన తెలుగు బిడ్డలకు దారి చూపించి అక్కున చేర్చుకొని కన్నీళ్లను తూడ్చిఆకలితీర్చిన ముంబాయి తల్లి రుణం వెల కట్టలేనిదన్నారు. ముంబై తో తెలుగు ప్రజలకు దాదాపు మూడు వందల సంవత్సరాల బంధం ఉందని, నాడు మహారాష్ట్ర ఉమ్మడి రాష్ట్రం కోసం మరాఠిలు చేసిన మహా ఉద్యమంలో తెలుగు ప్రజలు భాగస్వామ్యమై, ప్రాణ త్యాగం చేసిన చేసిన చరిత్రను విరాహత్ అలీ గుర్తుచేసారు.



స్వస్థలానికి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ తెలుగు ప్రజలు తమ భాషను, కళలను, పండుగలను, కుటుంబ విలువలను కాపాడుకుంటూ, ముంబై నగర సాంస్కృతిక వైవిధ్యాన్ని మరింత సుసంపన్నం చేయడం అభినందనీయమన్నారు. తెలుగు సంస్కృతికి ముంబై ఒక ముఖ్యమైన కేంద్రంగా వెలుగొందడం, తెలుగు జాతికి గర్వకారణమన్నారు. ముంబైలో తెలుగు ప్రజల భవిష్యత్తు ఆశాజనకంగానే ఉన్నప్పటికీ, భాషా పరిరక్షణ, సాంస్కృతిక వారసత్వం, యువత భాగస్వామ్యం, ఆర్థిక స్థిరత్వం వంటి అంశాలు కీలక సవాళ్లుగా నిలుస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సవాళ్లను సమిష్టిగా ఎదుర్కొని, సంఘటితంగా ముందుకు సాగితేనే ముంబైలో తెలుగు సమాజం మరింత బలపడుతుందన్నారు. తమ మూలాలను కాపాడుకుంటూనే ఆధునిక ప్రపంచ అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా తెలుగు ప్రజలు భవిష్యత్తులో కూడా ముంబై అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించే అవకాశం ఉంటుందని విరాహత్ అలీ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ గజల్ గాయకుడు గజల్ శ్రీనివాస్, తెలుగు కవి, సినీ గేయరచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు, ముంబై ఆంధ్ర మహాసభ అధ్యక్షులు బి. కొండారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పై నారాయ ణపేట జట్టు గెలుపు



నారాయణపేట జూన్ 7:సమ్మర్ క్రికెట్ క్యాంపు లో భాగంగా ఆదివారం నారాయణపేట బాలాజీ ఐ టి ఐ కాలేజీ మైదానంలో ఎం డి సి ఎ ఆధ్వర్యంలో అండర్ 16 నాగర్ కర్నూల్ నారాయణపేట జట్ల మధ్య జరిగిన క్రికెట్ పోటీలో నారాయణపేట జట్టు విజయం సాధించిందనీ సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఇంఛార్జి రమణ తెలిపారు.అలాగే అండర్ 14 పోటీలోను నాగర్ కర్నూల్ పై నారాయణపేట జట్టు విజయం సాధించిందని తెలిపారు.ఈ మ్యాచ్ పరిశీలకులు మాట్లాడుతూ క్రికెటర్లు వైభవ్ సూర్యను స్ఫూర్తిగా తీసుకుని రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ సమ్మర్ క్యాంప్ ఇంఛార్జి సుధాకర్ కోచ్ లు అజయ్,కార్తీక్,సురేష్,జహీర్,అర్చన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన బూర్గుల ప్రీమియర్ లీగ్ సీజన్ 9



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం బూర్గుల గ్రామంలో గత 15 రోజులుగా జరుగుతున్న బూర్గుల ప్రీమియర్ లీగ్ సీజన్ 9 ఈరోజుతో ఘనంగా ముగిసింది. ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ మరియు సన్రైజర్ హైదరాబాద్ జట్లు హోరాహోరీగా తలబడ్డాయి. అయితే ఫైనల్ మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ ఘన విజయం సాధించింది. అనంతరం విజయం సాధించిన పంజాబ్ కింగ్స్ జట్టుకు బూర్గుల గ్రామ సర్పంచ్ చిలుకమర్రి రాజగోపాల్ రెడ్డి మరియు చింతగూడెం సర్పంచ్ నరేష్ చేతుల మీదుగా మొదటి బహుమతిని బూర్గుల గ్రామానికి చెందిన చిన్నయ్య గారి ఎల్లయ్య పంజాబ్ జట్టుకు ట్రోఫీతో పాటు నగదు బహుమతిని అందజేయడం జరిగింది. అదేవిధంగా రెండో బహుమతిని గెలుపొందిన సన్రైజర్ హైదరాబాద్ జట్టుకు గ్రామ పెద్దలు సర్పంచ్లు కలిసి బూర్గుల గ్రామానికి చెందిన ఎండి సాబేర్ సన్రైజర్ హైదరాబాద్ జట్టుకు ట్రోఫీ మరియు నగదు బహుమతిని అందజేయడం జరిగింది. అదేవిధంగా సీజన్లో అత్యుత్తమగా రాణించిన క్రీడాకారులను ప్రత్యేక బహుమతులతో అభినందించారు. బెస్ట్ బ్యాట్ మాన్ గా రాజు గౌడ్ బెస్ట్ బౌలర్ గా ప్రవీణ్ మరియు బెస్ట్ వికెట్ కీపర్ గా శ్రీను మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్ గా శివ ఫైనల్ మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా శ్రీ చరణ్ గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బూర్గుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... యువత అన్ని రంగాల్లో రాణించాలని అదే విధంగా తమకు నచ్చిన క్రీడా రంగాల్లో కూడా రాణించాలని అన్నారు. ఉమ్మడి బూర్గుల స్థాయి క్రికెట్ పోటీలో సత్తా చాటిన క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగాలని వారికి ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసాని ఇచ్చారు.



చింతగూడెం సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువకులు మొబైల్ ఫోన్ల కి ఎక్కువ సమయం కేటాయిస్తున్నారని అలాంటిది మన దగ్గర ప్రతి ఒక్కరూ క్రీడలపై మక్కువతో దాదాపు 15 రోజులుగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం గర్వకారణమని అన్నారు. యువకులు మొబైల్ల కంటే క్రీడల వైపు ముగ్గు చూపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గుల సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి చింతగూడెం సర్పంచ్ నరేష్ బురుగుల ఉప సర్పంచ్ శివ లీల రాజేందర్ మరియు నేరెళ్ల చెరువు ఉప సర్పంచ్ జావిద్ మరియు బూర్గుల వార్డు సభ్యులు మరియు మాజీ సర్పంచ్ అరుణ శివకుమార్ మరియు ఆర్గనైజర్ మల్లేష్ అలీమ్ రమేష్ మల్లేష్ మరియు స్పాన్సర్స్ మరియు గ్రామ పెద్దలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కార్యకలాపాలకు కేంద్రంగా మారిన పబ్‌పై పోలీసుల ఆకస్మిక తనిఖీలు

-9 మంది సిబ్బంది అదుపులోకి..యజమానిపై కేసు నమోదు



సైబరాబాద్, జూన్ 7 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలోని కింగ్స్ అండ్ క్వీన్స్ (క్లబ్ మస్తీ) పబ్‌పై కూకట్‌పల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రితిరాజ్, ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అదనపు డీసీపీ షమీర్, డివిజనల్ ఇన్‌స్పెక్టర్ కె.ఎస్. రవి తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. తనిఖీల సందర్భంగా పబ్ యాజమాన్యం పలు నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. వ్యభిచార కార్యకలాపాలకు సహకరించడం, మైనర్లు మద్యం సేవించే ప్రాంగణంలోకి ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకోకపోవడం, ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా నిర్ణీత సమయం దాటిన తర్వాత కూడా మద్యం, ఆహార పదార్థాల విక్రయాలు కొనసాగించడం, చెల్లుబాటు అయ్యే పోలీస్ ఎన్‌వోసీ లేకుండా పబ్ నిర్వహించడం వంటి ఉల్లంఘనలు బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో పబ్‌లో పనిచేస్తున్న మొత్తం 9 మంది సిబ్బందిని (నలుగురు మహిళలు, ఐదుగురు పురుషులు) పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ప్రాథమిక విచారణలో పబ్ యజమాని మహిళలను ఉపయోగించి పురుష కస్టమర్లను ఆకర్షించడం ద్వారా అధిక బిల్లులు వసూలు చేసి అక్రమ లాభాలు పొందుతున్నట్లు, అలాగే వినియోగదారులకు మహిళలను సమకూర్చుతూ అనైతిక కార్యకలాపాలకు ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు ఆధారాలు లభించినట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటికే ఈ పబ్‌పై గతంలో కూడా కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో పలు కేసులు నమోదైనట్లు వెల్లడించారు. తాజా ఘటనపై క్రైం నెంబర్ 716/2026 కింద భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 223, 292, 318(4) రీడ్ విత్ 3(5), అలాగే పీఐటీ చట్టంలోని సెక్షన్లు 5, 8 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడు శీల చంద్రశేఖర్ రెడ్డి సంతాప సభ



నారాయణపేట జూన్ 7:నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శీల చంద్రశేఖర్ రెడ్డి ఏకాదశ దిన ఖర్మ సందర్భంగా ఈ నెల 8న ఆయన నివాసం వద్ద స్నేహ మిత్ర మండలి ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12.30 గంటలకు సంతాప సభ నిర్వహిస్తున్నట్లు దేగుల్ మడి మల్లేష్ ఒక ప్రకటలో తెలిపారు.స్నేహశీలి మిత్రమండలి సభ్యులు అయిన చంద్రశేఖర్ రెడ్డి ఆత్మశాంతి కోసం మిత్రమండలి సభ్యులు అందరూ పాల్గొని సంతాపం ప్రకటించాలని కోరారు.

## ఈరోజు స్థానిక 20 వ డివిజన్ రాంచంద్రయ్య'



లోకల్ గైడ్ ' ఖమ్మం' నగర్ లో 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారు మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు, సుడా ఛైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ గారు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండీ ఖాదర్ బాబా గారు,ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి గారు,మాజీ మేయర్ పునుకొల్లు నీరజ గారు,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## బీసీలకు అన్ని రంగాలలో న్యాయం కోసం ఏకమై అధికారం సాధిద్దాం..బేరి రామచంద్ర యాదవ్

-ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి..బీసీ ఐక్యవేదిక డిమాండ్



శేరిలింగంపల్లి, జూన్ 7 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బీసీ కులాలు, బీసీ సంఘాల తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక కార్యవర్గ సమావేశం శేరిలింగంపల్లి నేతాజీనగర్‌లోని గుల్మోహార్ పార్క్‌లో రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఐక్యవేదికను బలోపేతం చేసి సామాజిక న్యాయం కోసం పోరాటాలు నిర్వహించాలని, బీసీలకు ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య రంగాలలో సముచిత న్యాయం జరిగేలా బీసీలు ఏకమై అధికారం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రి అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని, బీసీలకు విద్య, ఉద్యోగం, ఉపాధి, వైద్యం తదితర రంగాలలో పూర్తి న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల హామీని అమలు చేయాలని, బీసీల జనాభాకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. సమావేశంలో ఓ.నర్సింహులు, ఐలేష్ యాదవ్, సురేష్ ముదిరాజ్, హరికృష్ణ చారి, నర్సింగ్, సాయిలు, వెంకటేశ్వర్లు, నర్సింగ్ రావు, ఆర్కే సాయన్న ముదిరాజ్ తదితరులు ప్రసంగించారు. పాత పది జిల్లాలలో బీసీ ఐక్యవేదిక కమిటీలను ఏర్పాటు చేసి బీసీల అభివృద్ధి కోసం ఉద్యమాన్ని విస్తరించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్, ఆర్కే సాయన్న ముదిరాజ్, నర్సింగ్ రావు, సురేష్ కుమార్, సందీప్, మనోజ్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు. నర్సింగ్ రావు పాటతో, వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

## ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్‌కు సన్మానం

వెల్ జర్ల సర్పంచ్ ఆర్ బాబు నాయక్ కాంగ్రెస్ నేతల ఘన సన్మానం



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్‌నగర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన రాయికల్ శ్రీనివాస్‌ను వెల్ జర్ల గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తూ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాయికల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు తీసుకురావడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా సర్పంచులు కృషి చేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు వెంకట్ రాంరెడ్డి, మాజీ ఎంపీపీ ఇద్రిస్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్,ఫరూక్‌నగర్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు, చించోడ్ సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్ ,వెల్జర్ల గ్రామ నేతలు గణేష్ గౌడ్,జాంగారి రవి ,కెవి ఎం, రమేష్, శ్రీనివాస్ యాదవ్, మహేష్ యాదవ్, వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## నేరాల నియంత్రణలో పౌరుల భాగస్వామ్యం కీలకం

నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 7: ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ముఖ్యంగా శాంతి భద్రతల పరిరక్షణలో పౌరుల బాధ్యత ఎంతో కీలకమని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య స్పష్టం చేశారు. శనివారం ఆర్మూర్ లోని సాయి గార్డెన్స్ లో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శాంతియుత వాతావరణం ఉన్న చోటే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. నేరాలను ప్రాథమిక దశలోనే అరికట్టేందుకు, నేరాలు జరిగినప్పుడు నిందితులను త్వరితగతిన గుర్తించేందుకు ప్రతి వీధిలో, కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు అత్యవసరమ"ని సూచించారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ హెచ్చరించారు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ నమ్మి వ్యక్తిగత సమాచారం ఇవ్వొద్దని, అనుమానాస్పద కాల్స్ వస్తే వెంటనే సంబంధిత విలేజ్ పోలీస్ ఆఫీసర్(వీపీఓ)ను సంప్రదించాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలు, ఇతర దురలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడ జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలకు భద్రత కల్పించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి, ఆర్మూర్ ఎస్ ఎచ్ వో సత్యనారాయణ గౌడ్, ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ గోనెల హరి, వైస్ చైర్మన్ కాట్పల్లి వెంకటరెడ్డి, అగ్రికల్చర్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్ నాట్ ఎండ్ షార్ట్ మూవీ పోస్టర్ ఆవిష్కరించిన గణేష్ ముదిరాజ్

–చిత్రం ఘనవిజయం సాధించాలని ఆకాంక్షలు..చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు




శేరిలింగంపల్లి, జూన్ 7 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆదివారం "ఫ్రెండ్ నాట్ ఎండ్" షార్ట్ మూవీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందుతూ ఘన విజయాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ షార్ట్ మూవీలో అంజి హీరోగా, స్మార్ట్ సుప్రియ హీరోయిన్‌గా నటించారు. అరుణ్ చిరుమణి కథా రచయితగా, దర్శకుడిగా బాధ్యతలు నిర్వహించారు. పోస్టర్ ఆవిష్కరణ అనంతరం గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ..యువ కళాకారులు, సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించడం సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. నూతన ఆలోచనలతో రూపొందించిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిత్ర నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి కృషి ఫలించి, ఈ షార్ట్ మూవీ మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరుకుంటూ చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.నితిన్,శంకర్, సాయి నరసింహ, నీలకంఠ, చిన్న నాని, నరసింహ, చింటూ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరగగా, చిత్ర బృందం గణేష్ ముదిరాజ్‌కు కృతజ్ఞతలు తెలిపింది.

## ధరల పెరుగుదల నిరసిస్తూ జూన్ 10న రాష్ట్రవ్యాప్త ఆందోళన

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్07(లోకల్ గైడ్ న్యూస్):ధరల పెరుగుదలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 10న రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు.రోజు రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా పోయిందని,బియ్యం, పప్పులు, నూనెలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, చివరకు కూరగాయల ధరలు కూడా సామాన్య, మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్‌ను అతలాకుతలం చేస్తున్నాయని తెలిపారు. ఈ ధరల పెరుగుదలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని పేర్కొన్నారు. దీంతో ఇల్లు గడవడమే భారంగా మారిన పేద ప్రజల భవిష్యత్తు మరింత అంధకారమవుతున్నదని, తక్షణమే నిత్యావసరాల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ?పేద, మధ్యతరగతి కుటుంబాలకు సబ్సిడీపై రేషన్ వస్తువులను అందించాలని,పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలపై పన్నులను తగ్గించి, సామాన్యుడికి ఉపశమనం కలిగించాలని కోరారు.?మార్కెట్‌లో నల్లబజారు, కృత్రిమ కొరత సృష్టిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ జూన్ 10న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు, ఈ ఆందోళన కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలపాలని ఆయన కోరారు.

## శారదాంబను దర్శించుకున్న కేంద్ర ప్రభుత్వ న్యాయవాది



నారాయణపేట జూన్ 7:తన వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి కర్ణాటకలోని శృంగేరి శారదాంబ దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే గోకర్ణ, మురుడేశ్వర్ ముకాంబిక ఆలయాలను దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో నారాయ ణపేట బసవేశ్వర మందిర్ వంశపారంపర్య ధర్మకర్త బుసయ్య స్వామి, టీవీ5 రిపోర్టర్ జాజాపూర్ రవి కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈశుభ సందర్భంగా రాబో యే రోజులలో నారాయణ పేట పట్టణాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు జరిపించారు

## వంగర గ్రామాన్ని ప్రముఖ పర్యాటక, విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూన్07(లోకల్ గైడ్ న్యూస్):భారత రత్న, దివంగత మాజీ ప్రధానమంత్రి పి. వి. నర్సింహా రావు స్వగ్రామమైన హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం వంగర లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న "పీవీ విజ్ఞాన వేదిక" (పీవీ జ్ఞాన కేంద్రం) అభివృద్ధి పనులను కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకొని పనుల పురోగతిని మంత్రి స్వయంగా నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. పీవీ నర్సింహా రావు కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం చేసేలా, వంగర గ్రామాన్ని ఒక ప్రముఖ పర్యాటక, విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.వంగర పర్యటనలో భాగంగా విజ్ఞాన వేదికలో నిర్మిస్తున్న పలు విభాగాలను సందర్శించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల నిర్వహణ కోసం సిద్ధమవుతున్న పెద్ద ఆడిటోరియం అండ్ సెమినార్ హాల్, పీవీ నర్సింహా రావు అరుదైన జీవిత విశేషాలు, ఆయన రాజకీయ ప్రస్థానాన్ని ప్రతిబింబించేలా ఏర్పాటు చేస్తున్న ఫోటో గ్యాలరీ, సందర్శకులకు మానసిక ప్రశాంతతను చేకూర్చే ధ్యాన కేంద్రాన్ని సందర్శించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న సైన్స్ మ్యూజియం పనులను అడిగి తెలుసుకున్నారు.

## ఆరికేపూడి గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి..జనసేన నాయకుల డిమాండ్

-దేశ వ్యతిరేక వ్యాఖ్యలపై స్పష్టత ఇవ్వాలని హెచ్చరిక..లేనిపక్షంలో ప్రజాస్వామ్యబద్ధ ఆందోళన చేపడతామని వెల్లడి



శేరిలింగంపల్లి, జూన్ 7 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సభ నిర్వహించేందుకు అనుమతి కోరగా, శాంతి భద్రతలకు భంగం కలుగుతుందనే కారణంతో అనుమతి నిరాకరించారని జనసేన నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికేపూడి గాంధీ చేసినట్లుగా ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై ఆయన దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని, అవసరమైతే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దేశ వ్యతిరేక శక్తులను సమర్థించేలా, పాకిస్తానీ ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తానంటూ వ్యాఖ్యలు చేసినట్లు వస్తున్న ఆరోపణలపై ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని కోరారు. అదేవిధంగా, ప్రస్తుతం తాను ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తో ప్రజలకు వెల్లడించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి నిర్వహించనున్న సభకు హాజరయ్యే ముందు ఈ అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. లేనిపక్షంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేస్తామని, సభా వేదిక వద్ద తమ ఆందోళనను తెలియజేస్తామని హెచ్చరించారు. దేశ సమగ్రత, భద్రత, అభివృద్ధిని కోరుకునే ప్రతి భారతీయుడు ఈ అంశంపై స్పందించాలని, దేశ వ్యతిరేక ధోరణులను ఖండించాలని కోరారు. "భారత్ మాతాకీ జై" "జై హింద్" నినాదాలతో తమ ప్రకటనను ముగించారు.

## అధిక మాస వేడుకల్లో భక్తి పారవశ్యం.

– నగరేశ్వర ఆలయంలో అమ్మవారికి 33 వాయనాల సమర్పణ.

– 33మంది దంపతులకు వాయనాల పంపిణీ.

– నగరేశ్వర మహిళా సంఘం అధ్యక్షురాలు ప్రగతి ఆధ్వర్యంలో నిర్వాహన.



లోకల్ గైడ్/తాండూర్: తాండూర్ పట్టణంలోని నగరేశ్వర దేవాలయంలో అధిక మాసాన్ని పురస్కరించుకొని నగేశ్వర మహిళా మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. నగరేశ్వర దేవాలయ మహిళా మండలి అధ్యక్షురాలు గుబ్బ ప్రగతి నేతృత్వంలో అమ్మవారికి 33 వాయనాలను సమర్పించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం 33 మంది దంపతులకు వాయనాలు అందజేశారు.కార్యక్రమానికి ముందుగా గోమాత పూజ నిర్వహించి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆరాధిస్తూ వేడుకలను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభలో మహిళా మండలి అధ్యక్షురాలు గుబ్బ ప్రగతి మాట్లాడుతూ.... ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చే అధిక మాసం తనకు ఎంతో ప్రత్యేకమని అన్నారు. గత కార్యవర్గంలో కార్యదర్శిగా ఉన్న సమయంలోనూ అధిక మాసం వచ్చిందని, ప్రస్తుతం అధ్యక్షురాలిగా ఉన్న సమయంలో మరోసారి అధిక మాసం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అమ్మవారికి వాయనాలు సమర్పించే అవకాశం దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరంఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కోట మురళీకృష్ణ మాట్లాడుతూ... మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు ఆదర్శప్రాయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. మహిళా మండలి సభ్యులకు అమ్మవారు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి కోట్రికే కిరణ్, నగరేశ్వర పాలకమండలి చైర్మన్ సతీష్, మహిళా మండలి కార్యదర్శి కవిత, కోశాధికారి పల్లవి, పాలకమండలి సభ్యులు, మహిళా మండలి సభ్యులు, భక్తులు పెద్ద తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో కాంగ్రెస్ బూత్ స్థాయి ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ శిబిరం ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై అవగాహన



దుబ్బాక (లోకల్ గైడ్) జూన్ 7: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులకు (బీఎల్ఏలు) ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా బీఎల్ఏల శిక్షణ కార్యక్రమాన్ని దుబ్బాక నియోజకవర్గంలో నిర్వహించడం విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సెల్ కార్పొరేషన్ చైర్మన్, ఉమ్మడి మెదక్ జిల్లా బీఎల్ఏ శిక్షణ ఇన్‌చార్జి నగరి ప్రీతం ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ శిక్షణ కార్యక్రమం జూన్ 8వ తేదీ సోమవారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు దుబ్బాకలోని సీఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ప్రతినిధులు తమ పరిధిలోని బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002, 2025 సంవత్సరాలకు సంబంధించిన ఓటరు జాబితాలను సేకరించి, వాటి జిరాక్స్ ప్రతులతో శిక్షణకు హాజరు కావాలని సూచించారు.దుబ్బాక నియోజకవర్గంలోని 253 బూత్‌లకు చెందిన కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు, అన్ని మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఆత్మ కమిటీ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, వార్డు ఇన్‌చార్జులు తప్పనిసరిగా హాజరై ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి కోరారు.

## దేవక్కపల్లిలో ఆడబిడ్డల ఆత్మీయ సమ్మేళనం.. చిన్ననాటి జ్ఞాపకాలతో భావోద్వేగ క్షణాలు



బెజ్జంకి (లోకల్ గైడ్)జూన్ 7: సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి గ్రామంలో నిర్వహించిన ఆడబిడ్డల ఆత్మీయ సమ్మేళనం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒకే గ్రామంలో పుట్టి పెరిగి, వివాహాల అనంతరం వివిధ ప్రాంతాలకు వెళ్లిన మహిళలంతా ఎన్నో ఏళ్ల తర్వాత ఒకేచోట చేరి ఆనందోత్సాహాల మధ్య వేడుకను జరుపుకున్నారు.చిన్ననాటి స్నేహితులు, సహచరులుగా కలిసి పెరిగిన ఆడపడుచులు కుటుంబ బాధ్యతలు, ఉద్యోగాలు, పిల్లల పెంపకం వంటి కారణాలతో దూరమైనప్పటికీ, ఈ సమ్మేళనం ద్వారా మళ్లీ కలుసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చిన్ననాటి ఆటలు, పాఠశాల రోజుల విశేషాలు గుర్తుచేసుకుంటూ పాటలు పాడి, నృత్యాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు.ఈ సందర్భంగా ఆడబిడ్డల సందడి చూసిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ కుమార్తెలు, స్నేహితులు ఇన్నేళ్ల తర్వాత ఒకేచోట చేరి ఆనందంగా గడపడం చూసి పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.గ్రామంలో ఎంతో ఆత్మీయ వాతావరణంలో సాగిన ఈ సమ్మేళనం అందరి హృదయాలను హత్తుకుంది. ఆడబిడ్డల అనుబంధానికి, గ్రామీణ సంస్కృతిలోని కుటుంబ విలువలకు ఈ కార్యక్రమం ప్రతీకగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

## మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం బస్తీ వాసుల నరక యాతన

బోర్ వెల్ రిపేరింగ్ ,లీకేజ్, వీధిలైట్లు, చెత్త బండి, లేని ఇబ్బందులు



బెల్లంపల్లి లోకల్ గైడ్:బెల్లంపల్లి రవీంద్ర నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 3 వ మరియు 17వ వార్డులోని ప్రజల మౌలిక సదుపాయాల కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్యవంతమైన వాతావరణ కల్పించాలని లక్ష్యంతో పని చేస్తున్న స్థానిక మున్సిపల్ అధికారులు మాత్రం సమస్యలను పట్టించుకోకపోవడం ఆందోళన కలిగిస్తుంది. ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం బోర్ వెల్ మోటార్ పది రోజుల నుండి రిపేర్ కావడం వల్ల ప్రజలు నీటి సమస్యలు తలెత్తుతున్నాయి. మున్సిపల్ అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదు. మిషన్ భగీరథ వాటర్ కానీ, గంగా వాటర్ కానీ, సమయానికి అందించలేకపోతున్నారు. పైపులు లీకేజ్ కావడంతో మురికి నీరు త్రాగునీటిలో కలుస్తుంది. దీనివల్ల జంతువులు త్రాగిన నీరు మళ్లీ బిందెలోకి చేరి ఇంటింటికి వ్యాధుల రూపంలో వ్యాపిస్తుంది. ఈ సమస్యలు ఎన్నిసార్లు తెలియజేసిన అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చెత్త బండి సమయానికి రాకపోవడం వల్ల చెత్తకుప్పలు పేర్కొంటూ దుర్వాసన కలిగిస్తుంది. వీధిలైట్లు మానేయడంతో రాత్రిపూట భయాందోళనలు పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. కావున మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి లీకేజ్ సమస్య, చెత్త బండి, వీధిలైట్లు, తదితర సమస్యలను పరిష్కరించాలని బస్తివాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణ దర్శన్ పర్యటనలో కాకతీయ వైభవాన్ని అధ్యయనం చేసిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు



హనుమకొండ టౌన్ శ్రీనివాస్,జూన్07(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్,తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "తెలంగాణ దర్శన్" అధ్యయన పర్యటనలో భాగంగా 2025 బ్యాచ్‌కు చెందిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు రెండు రోజుల పాటు కాకతీయుల చారిత్రక రాజధాని వరంగల్ నగరంలో విస్తృతంగా



పర్యటించారు. ఈ సందర్భంగా వారు జిల్లాలోని పలు చారిత్రక, పర్యాటక, సామాజిక అభివృద్ధి కేంద్రాలను సందర్శించి స్థానిక పరిపాలన, ప్రజా పాలన, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై అవగాహన పొందారు.పర్యటన సందర్భంగా అధికారులు ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప దేవాలయం, వరంగల్ కోట, వెయ్యి స్తంభాల దేవాలయం, భద్రకాళి దేవాలయం తదితర కాకతీయుల వైభవాన్ని ప్రతిబింబించే చారిత్రక ప్రదేశాలను సందర్శించారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఆదర్శ సహకార సంస్థగా గుర్తింపు పొందిన ముల్కనూర్ సహకార సంఘాన్ని సందర్శించి, గ్రామీణాభివృద్ధి, సహకార వ్యవస్థల నిర్వహణపై అధ్యయనం చేశారు.ఈ సందర్భంగా ట్రైనీ అధికారులు హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లను కలిసి జిల్లా పరిపాలన, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు, శాంతిభద్రతల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ పర్యటనకు లైజన్ అధికారిగా వ్యవహరించిన డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, కాకతీయుల చరిత్ర, వారి పరిపాలనా దక్షత, సాగునీటి వనరుల అభివృద్ధి, దేవాలయ నిర్మాణ శిల్పకళ, సాంస్కృతిక వారసత్వం, ప్రజా సంక్షేమ దృక్పథం వంటి అంశాలను ట్రైనీ అధికారులకు సమగ్రంగా వివరించారు.కాకతీయులు నిర్మించిన చెరువులు, సాగునీటి వ్యవస్థలు, అద్భుతమైన శిల్పకళా సంపద, దేవాలయ నిర్మాణాలు నేటికీ ప్రజలకు ఉపయోగపడుతున్నాయని, వారి పరిపాలనా విధానం సమాజాభివృద్ధికి ఆదర్శంగా నిలిచిందని ట్రైనీ అధికారులు అభిప్రాయపడ్డారు.పర్యటన ముగింపు సందర్భంగా హరిత హోటల్‌లో బస చేసిన ట్రైనీ అధికారులకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ తరఫున రామప్ప దేవాలయం, భద్రకాళి దేవాలయాల ప్రతిరూపాలతో రూపొందించిన ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు.ఈ పర్యటన విజయవంతం కావడంలో స్థానిక ఆర్డీవో వెంకటేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి, హనుమకొండ ఆర్ఐ దశరథరాం రెడ్డి, హరిత హోటల్ మేనేజర్ అశోక్ రెడ్డి, హోటల్ సిబ్బంది నరేశ్, కిరణ్, సాయి, రచన, భవాని, సంధ్య, రాజు, రెవెన్యూ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, పోలీస్ శాఖ అధికారులు, ఇతర సిబ్బంది విశేష కృషి చేశారని ఆయన తెలిపారు.

## రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ సేవలనీ విస్తరిస్తాం




బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి పటేల్

నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూన్ 07: రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వివిధ కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది శ్రీరామ్ చక్రవర్తి పటేల్ ఉద్ఘాటించారు. తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల మరియు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిజామాబాదు లో చేపట్టిన ఉత్తమ ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కొత్తగా ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్పొరేషన్ విధివిధానాలను త్వరలోనే అందరికీ అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. పూర్తిస్థాయి కార్యాలయం ఏర్పడ్డ తర్వాత మున్నూరు కాపులు ఎవరైనా సమస్యల పరిష్కారానికి తమ వద్దకు వస్తే ఆ దిశలో తమ వంతు సాకారం అందిస్తామన్నారు. ప్రతి జిల్లాలో కాపు సంఘాలు కార్యాలయాల్లో కళ్యాణ మండపాల్లో కార్పొరేషన్ కు సంబంధించిన సమాచారాన్ని నోటీసులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న ప్రభుత్వ జీవో కాపులకు అందుబాటులో ఉన్న రెండు ఎకరాల వారి వసతి గృహాలకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండమన్నారు. జిల్లాలోని ఆయా సంఘాల ప్రతినిధులు దృష్టికి తీసుకు వస్తే ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ కాపు సోదరుల కుటుంబాల అభ్యున్నతికి జిల్లా కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కాపు విద్యార్థులు అందరూ రానించి వివిధ స్థాయిలో ప్రభుత్వ సేవకులు కావాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్సి తదితర కోర్సుల్లో చేరి ప్రాథమిక పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి మెయిన్స్ పరీక్షల్లో అభ్యసించడానికి జిల్లా సంఘం కమిటీ సభ్యులతో సంప్రదించి తగు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా తోట రాజశేఖర్ అధ్యక్షులు వ్యవహరించగా జిల్లా మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగుల మరియు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ అబ్బపూర్ రవీందర్ ప్రతిభ అవార్డ్స్ నివేదికను సమర్పించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బుస ఆంజనేయులు, నగర డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, పిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నరసయ్య, మాజీ జెడ్పిటిసి గోపి, సంఘం కోశాధికారి సురేష్, ఉపాధ్యక్షులు ఆర్.నరేష్, కె.హరిచరణ్, సలహాదారులు అబ్బాయి లింబాద్రి, చిట్టి నారాయణరెడ్డి, శేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు సల్ల సత్యనారాయణ, అర్జున్ శేఖర్, మహిళ సెక్రటరీలు స్వర్ణలత, ఎండల స్వప్న, పట్టణంలోని వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు బంటు బలరాం, బుదుగు కిషన్ రెడ్డి, కురువ నరసయ్య, సంతోష్, సూదం సాయన్న, మిద్దె రవికుమార్, కొరటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.సమావేశం అనంతరం ప్రతిభా పురస్కారాలు ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్, పీజీ సెట్ క్రీడల అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రంతో గోల్డ్ మెడల్ శాలువాతో సత్కరించడం జరిగింది. ముందుగా రెంజర్ల జిగిషా పటేల్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించినందుకు ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్య అతిధులను గౌరవ అతిథులను కూడా ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పాటలతో మంత్రముగ్ధుల్ని చేసిన లింగం అర్సపల్లి గారిని 50 వేల నగదు తో సత్కరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను తన కార్యాలయానికి ఆహ్వానించి వారితో ఆప్యాయంగా ముచ్చటించిన చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్



ఏలూరు జిల్లా ,చింతలపూడి ,జూన్ 7 ఈ సందర్భంగా విద్యార్థులకు వారు చదువుతున్న పాఠశాలలో అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన మెను నాణ్యత గురించి మరియు హాస్టల్‌లో అందుతున్న సౌకర్యాలు, భోజన వసతులు, విద్యా పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థుల చదివే నైపుణ్యాలను (రీడింగ్ స్కిల్స్ ) స్వయంగా పరిశీలించి, మరింత శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారికి సూచించారు.విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధిపై విద్యాశాఖ మాత్యులు గౌ శ్రీ నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టారని తెలియజేశారు, వారి సమస్యలు తెలుసుకుని, అవసరమైన చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు హామీ ఇచ్చారు.

## రీ సర్వేలో తమ స్వాధీనంలో ఉన్న భూములకు సేద్యపు పట్టాలు ఇప్పించాలంటూ ఎమ్మెల్యే రోషన్ కుమార్ ని కలసిన గిరిజనులు



ఏలూరు జిల్లా ,నామవరం ,జూన్ 7 నామవరం పంచాయతీలో గతంలో ప్రభుత్వము తమకు సేద్యపు పట్టాలి ఇచ్చారని రీ సర్వే లో వాటికి పూర్తి హక్కులు కల్పిస్తూ పాస్ పుస్తకాలు మంజూరు చేయించాలని చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ని ఆదివారం ఉదయం చింతలపూడి మండలం పట్టాయిగూడెం చెందిన గిరిజనులు కలిసి విన్నవించారు. ప్రభుత్వం పట్టాలు ఇచ్చినప్పుడు పోడు భూముగా ఉందని దశలవారీగా తాము అభివృద్ధి చేసుకొని సాగులోకి తీసుకొస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న ఈ సర్వే విధానంలో పాస్ పుస్తకాలు మంజూరు చేయించాలని గిరిజనులు విజ్ఞప్తి చేశారు. స్పందించిన శాసనసభ్యులు రోషన్ కుమార్ రెవెన్యూ అధికారులతో మాట్లాడి గిరిజనులకు అనుకూలంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు

## కలుషిత నీరు తాగి 50 గొర్రెల మృతి

### లబోదిబోమంటున్న దివ్యాంగ గొర్రెల కాపరి పూజారి కిష్టప్ప



ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోలు



కళ్యాణదుర్గంజూన్ 7ఘటనా స్థలాన్ని పరిశీలించిన టీడీపీ నాయకులు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసాఅనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండల పరిధిలోని మల్లికార్జునపల్లి గ్రామంలో ఆదివారం విషాదకర ఘటన చోటుచేసుకుంది. కలుషితమైన లేదా మందు కలిసిన నీటిని తాగిన కారణంగా సుమారు 50 గొర్రెలు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీదేవి భర్త గోళ్ళ రమేష్, మండల అధ్యక్షుడు గోళ్ళ వెంకటేశు, పార్టీ సీనియర్ నాయకుడు పాపంపల్లి రామాంజనేయులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపడవద్దని, పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అలాగే ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.బాధితుడు పూజారి కిష్టప్ప దివ్యాంగుడు. జీవనోపాధి కోసం గొర్రెల పెంపకాన్ని నమ్ముకొని జీవిస్తున్నాడు. తన కుటుంబ బాధ్యతలతో పాటు అన్న పిల్లల యోగక్షేమాలను కూడా చూసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఆదివారం రోజువారీ దినచర్యలో భాగంగా గొర్రెలను మేత కోసం సమీప అటవీ ప్రాంతానికి తీసుకెళ్లగా, అక్కడ ఉన్న నీటిని తాగిన అనంతరం ఒక్కసారిగా గొర్రెలు అస్వస్థతకు గురై వరుసగా మృతి చెందాయి. క్షణాల్లోనే సుమారు 50 గొర్రెలు చనిపోవడంతో బాధితుడు తీవ్ర ఆవేదనకు గురయ్యాడు.ఈ ఘటనతో తనకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని, కుటుంబ పోషణకు ఆధారమైన గొర్రెలను కోల్పోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నానని కిష్టప్ప కన్నీటి పర్యంతమయ్యాడు.ఈ ఘటనపై ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, పశుసంవర్ధక శాఖ మరియు రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టాలని బాధితుడు కోరుతున్నాడు. గొర్రెల మరణానికి గల అసలు కారణాలను నిర్ధారించి, తనకు తగిన నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశాడు.గ్రామస్తులు కూడా ఈ ఘటనపై అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, పశుసంవర్ధక శాఖ ద్వారా సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటన గ్రామంలో విషాద ఛాయలు అలుముకునేలా చేసింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శ్రీ కృష్ణదేవరాయ హైస్కూల్ 2000-2001



కళ్యాణదుర్గం జూన్ 725 ఏళ్ళ ప్రయాణం - మళ్ళీ కలసిన బాల్యం, 25

ఏళ్ళ ప్రయాణం -- మళ్ళీ కలసిన బాల్యం మరిచి పోలేని స్కూలురోజులు.మనందరికలయికపూర్వ విద్యార్థుల బృందం తమ పాఠశాల రోజుల నుండి 25 సంవత్సరాల మైలురాయిని జరుపుకోవడం జరిగింది.వారు తమ చిన్ననాటి జ్ఞాపకాలను, పాఠశాల జీవితాన్ని గుర్తుచేసుకోవడానికి సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో, తమ మార్గదర్శకత్వానికి కృతజ్ఞతను తెలియజేస్తూ తమపూర్వ ఉపాధ్యాయులను సత్కరించటం జరిగింది

## బుద్ధి నాయక్ సేవలు ప్రశంసనీయం ఆపద్బాంధవుడు జన్మదిన శుభాకాంక్షలు



కళ్యాణదుర్గం జూన్ 7:నిరుపేదల జీవితాల్లో పేదరికాన్ని తరిమికొట్టడానికి విద్య, ఆరోగ్యం రెండు

కళ్లు లాంటివి అన్ని భావించిన. బుద్ధి నాయక్ సరైన విద్య వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తే, మంచి ఆరోగ్యం ఆ జీవితాలకు శ్రీరామరక్షగా నిలుస్తుంది.విద్య జీవితాన్ని మారుస్తుందనీ నాణ్యమైన విద్య పేదరికాన్ని నిర్మూలించి,పేద విద్యార్థుల్లో ధైర్యం నింపడానికి, ఉన్నత విద్యను అందించడానికి బుద్ధి నాయక్ సేవల ప్రశంసనీయం ట్రస్ట్ ద్వారా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు.ఆరోగ్యం పేద కుటుంబాలను ఆకస్మిక రోగాలు, ఖరీదైన వైద్య ఖర్చుల నుండి రక్షించడానికి : కార్పొరేట్ వైద్యం అందుకోలేని నిరుపేదలకు ఆపద్బాంధవుడుగా కొండంత అండగా నిలుస్తున్నాడు ఈ రెండింటి కలయికతోనే నిరుపేదలు సమాజంలో సగర్వంగా, ఆరోగ్యంగా, ఉన్నతంగా జీవించే అవకాశం కలుగుతుందనీ భావించి ముందుకు వెళు తున్నా ఈరోజు ఈ ఆపద్బాంధవుడు బుద్దే నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుచున్నాను జేపీసీ చలమప్ప కళ్యాణదుర్గం

## పని ఒత్తిడితో వీఆర్వో ఆత్మహత్య తహసీల్దార్‌పై చర్యలకు డిమాండ్



కర్నూలు అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో గ్రేడ్-2 వీఆర్వోగా పనిచేస్తున్న ఎస్.ఎం.డి. మహమ్మద్ హుస్సేన్ బాషా పని ఒత్తిడితో ఆత్మహత్య చేసుకోవడాన్ని వీఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎన్జీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హుస్సేన్ బాషా గత కొంతకాలంగా విధుల భారంతో సతమవుతున్నారని తెలిపారు. అనారోగ్య సమస్యలు ఉన్నా పట్టించుకోకుండా అధిక పని భారం మోపారని ఆరోపించారు. దీంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనకు కర్నూలు అర్బన్ తహసీల్దార్ రవికుమార్ బాధ్యత వహించాలని, ఆయనపై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి న్యాయం చేసి, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించి, మానవీయ కోణంలో అధికారులు వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఉద్యోగుల ఆత్మహత్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, లేకుంటే ఉద్యమిస్తామని సంఘం నేతలు హెచ్చరించారు.

## మారెళ్లలో తాగునీటి కష్టాలు బోరు మరమ్మతుకు నోచుకోలే



తుగ్గలి జూన్ 07.మండలంలోని మారెళ్ల గ్రామంలో గత కొన్ని నెలలుగా బోరు పాడైపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా మారింది. గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామంలో ఉన్న తాగునీటి బోరు నెలల తరబడి మరమ్మతుకు గురై నీరు రావడం లేదు. దీంతో మహిళలు, వృద్ధులు చాలాదూరంలో ఉన్న బోర్ల వద్దకు నడిచి వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోంది. సమస్య మరింత తీవ్రమైంది. ఉదయం, సాయంత్రం వేళల్లో బిందెలతో క్యూ కట్టాల్సి వస్తోందని మహిళలు వాపోతున్నారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. పాడైపోయిన బోరును వెంటనే మరమ్మతు చేయించి తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించకపోతే తీవ్ర ఇబ్బందులు తప్పవని, అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సంబంధిత అధికారులు గ్రామాన్ని సందర్శించి బోరు మరమ్మతు పనులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సోల్జర్ రమేష్ బాబుకు సీపీఐ నాయకుల ఘన సన్మానం



తుగ్గలి జూన్ 07. దేశ సేవలో ఇటీవల పదవీ విరమణ పొందిన సోల్జర్ రమేష్ బాబును సీపీఐ నాయకులు ఆదివారం అమ్మినాబాద్ గ్రామంలో ఘనంగా సన్మానించారు.గ్రామంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీఐ మండలాధ్యక్షుడు సుల్తాన్, సీనియర్ నాయకులు నబీ రసూల్, రోళ్లపాడు వెంకటేష్,ఇతర నాయకులు పాల్గొన్నారు. రమేష్ బాబును శాలువా, పూలమాలతో సత్కరించి ఆయన చేసిన దేశ సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం యువతను సైన్యంలో చేరి సేవలందించిన రమేష్ బాబు త్యాగం మరువలేనిదన్నారు. సరిహద్దుల్లో కష్టనష్టాలకు ఓర్చి దేశ ప్రజల రక్షణకు పాటుపడిన ఆయన స్ఫూర్తిదాయకమని తెలిపారు. పదవీ విరమణ తర్వాత కూడా సమాజ సేవలో ముందుండాలని ఆకాంక్షించారు.సన్మానానికి స్పందించిన రమేష్ బాబు, దేశ సేవ చేయడం తన అదృష్టమని, ఈ గౌరవం తనకే కాకుండా సైన్యంలో పనిచేసే ప్రతి జవానుకూ దక్కినట్లేనని పేర్కొన్నారు. గ్రామ యువత దేశభక్తితో మెలగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యకర్తలు, ఎం బాయ్ రామాంజనేయులు, హనుమేష్,గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు,యువకులు పాల్గొని రమేష్ బాబుకు అభినందనలు తెలిపారు.

## పొగాకు రైతులకు కిలోకు రూ.360 గిట్టుబాటు ధర కల్పించాలి..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోవాలి..

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి బలరాం..



పోలవరం జూన్ 7 ( ఆర్టీఐఏలూరు జిల్లాలో పొగాకు రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయారని, ప్రస్తుతం జరుగుతున్న పొగాకు వేలంల్లో కిలోకు రూ.200 కూడా రాని దుస్థితి నెలకొందని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి బలరాం ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సోయం గంగులు ప్రజా సంఘాల కార్యాలయంలో రైతు సంఘం మండల కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి బలరాం మాట్లాడుతూ పొగాకు రైతులు పెట్టుబడుల కోసం అధిక వడ్డీలకు అప్పులు చేసి పంట సాగు చేస్తున్నారని గుర్తు చేశారు.రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు.గత సంవత్సరం 360పైబడి పొగాకు కొనుగోలు చేసారని ప్రస్తుతం 200-240 మధ్యలో కొనుగోలు చేస్తున్నారని దీని ప్రభావం రైతులపై చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు కనీసం కిలోకు సగటున రూ.360 పైబడిన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ పొగాకు బోర్డు తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని ముఖ్యంగా యూరియా ధరలు కిలోకు రూ,,6 నుండి రూ,,15 వరకు పెరగడం రైతులపై అదనపు భారంగా మారిందని విమర్శించారు.అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న యూరియా పంపిణీ విధానంలో మార్పులు చేసి, కార్డుల ఆధారంగా కాకుండా నేరుగా పంటలు సాగు చేస్తున్న రైతులకు యూరియా అందించే విధానం చేపట్టాలని కోరారు. దీనివల్ల సన్నకారు, చిన్నకారు మరియు కౌలు రైతులకు ఎక్కువ ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.రైతాంగాన్ని ఆదుకునే దిశగా ప్రభుత్వాలు వెంటనే చర్యలు తీసుకొని, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర, ఎరువుల ధరల నియంత్రణ, వ్యవసాయానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు తెల్లం రామకృష్ణ,జిల్లా సహాయ కార్యదర్శి కారం భాస్కర్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గూడెల్లీ వెంకట్రావు, సీఐటీయూ మండల కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు తదితరులు పాల్గొన్నారు..

## 16వ శతాబ్దంలో నాగపట్నంలో సముద్ర తీరాన వెలంకాని మాత పుణ్యక్షేత్రం దర్శించుకున్న గురువులు తంబి ఫాదర్

కాళిపట్నం కోమటి తిప్ప దెయ్యాల దెబ్బ ఆర్.సి.యం సంఘస్తులు







జూన్ 7.6.20206 న్యూస్ రిపోర్టర్ నాగేశ్వరావు నాగపట్నం నుండి వెలంకని మాత దర్శనాన్ని వెలంకరణ మాత చేసినటువంటి అద్భుతాలు 16 శతాబ్దం నుండి 20206 తల్లి చేసినటువంటి అద్భుతాలు వివరంగా వివరించి ఆరవ రోజు యాత్ర ముగించుకుని ఆ తల్లి అద్భుతాలు ఆర్టిఏ న్యూస్ కి తెలియపరిచారు భక్తులు వివరాలు బాలస్వామి గారు అనిల్ ప్రేమ కుమార్ స్త్రీలు అద్భుతాలు గురించి క్లుప్తంగా వివరించారు

## ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయ నిధి -- 9 కుటుంబాలకు రూ.4.73 లక్షల ఆర్థిక భరోసా

అవసర సమయంలో ఆర్థిక చేయూత -- 9 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నెల్లిమర్ల నియోజకవర్గం జూన్ 07 )9 మంది లబ్ధిదారులకు రూ.4.73 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ ఒ నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జి



కర్రోతు బంగార్రాజు తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఈరోజు 9 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం రూ.4,73,807/- ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబాలకు అందజేశారు.

**లబ్ధిదారుల వివరాలు:**

గుడివాడ గ్రామానికి చెందిన చిల్లా కాంతమ్మకు -- రూ.3,00,000/-చింతపల్లి గ్రామానికి చెందిన బర్రె కొర్లయ్యకు -- రూ.22,900/-చింతపల్లి గ్రామానికి చెందిన బర్రి అప్పన్నకు -- రూ.17,000/-చింతపల్లి గ్రామానికి చెందిన బర్రె చిన్న ఎర్రయ్యకు -- రూ.22,795/-చింతపల్లి గ్రామానికి చెందిన బర్రె అప్పయ్యకు -- రూ.30,028/-చింతపల్లి గ్రామానికి చెందిన మైలపల్లి హరికి -- రూ.30,000/-చింతపల్లి గ్రామానికి చెందిన బర్రి అప్పయ్యకు -- రూ.20,000/-చింతపల్లి గ్రామానికి చెందిన కొమర శరణ్యకు -- రూ.15,000/-చింతపల్లి గ్రామానికి చెందిన బర్రి కొర్లయ్యకు -- రూ.16,084/-ఈ సందర్భంగా కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి కన్వీనర్ మైలపల్లి సింహాచలం, పూసపాటిరేగ మండల పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఒ ఎంపీటీసీ మైలపల్లి తాత, యూనిట్ ఇంచార్జి కొండపు ఈశ్వరరావు, గుడివాడ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిల్లా పరశురాం మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి 'ఇన్స్పైర్' సైన్స్ పోటీలకు పోలవరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎంపిక..

ఎంపికైన ఎం నవీన్ ను అభినందించిన ఎంఈఓ సత్యనారాయణ..



పోలవరం జూన్ 7 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన'ఇన్స్పైర్' సైన్స్ పోటీల్లోపోలవరం మండలం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్ధి ఎం నవీన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాయని పోలవరం మండల విద్యాశాఖ అధికారి ఎల్ సత్యనారాయణ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎం నవీన్ ను ఎంఈఓ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ మంచి ప్రతిభను కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ గత కొంతకాలం క్రితం జరిగిన జిల్లాస్థాయి పోటీలలో మొత్తం 75 ప్రాజెక్టులు పాల్గొనగా 8 ప్రాజెక్టులు మాత్రమే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాయని 8 ప్రాజెక్టుల్లో పోలవరం మండలం ప్రభుత్వ పాఠశాల విద్యార్థు ఎం నవీన్ ప్రదర్శించిన ఫింగర్ ప్రింట్ బేస్ట్ ఎలివేటర్ ఆపరేటింగ్ సిస్టం ప్రాజెక్టు ఎంపిక కావడం ఆనందంగా ఉందని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఎం నవీన్ ను, ప్రాజెక్టు విజయంలో కీలక పాత్ర పోషించిన( గైడ్ టీచర్) పిఎస్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ అరుణ శాంతిని ఈ సందర్భంగాఎంఈఓ, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు అభినందించారు

## బ్రిటిష్ కాలం నాటి చెక్‌డ్యామ్‌లకు పునర్జన్మ..

## రైతుల చిరకాల కలను సాకారం చేస్తున్న

# వరుపుల గిరి నీటి సంఘం అధ్యక్షుడు

**మట్టిలో కలిసిన మూడు చెక్‌డ్యామ్‌లు మళ్లీ సజీవం.. రూ.9 లక్షలతో చారిత్రక పునరుద్ధరణ!**

**దశాబ్దాల నిర్లక్ష్యానికి ముగింపు.. రైతుల కలలను సాకారం చేస్తున్న చెక్‌డ్యామ్‌ల పునర్నిర్మాణం!**



భోగాపురం జూన్ 07 భోగాపురం మండలం భోగాపురం గ్రామ పరిధిలోని సుందరపేట సమీపంలో ఉన్న బంగారం చెరువు ప్రాంతం వ్యవసాయానికి జీవనాడిగా గుర్తింపు పొందింది. బ్రిటిష్ పాలనా కాలంలో నిర్మించిన ఐదు చెక్‌డ్యామ్‌లు దశాబ్దాలుగా వేల ఎకరాల సాగుభూములకు నీటి వనరుగా, భూగర్భ జలాల పెరుగుదలకు ఆధారంగా నిలిచాయి.అయితే కాలక్రమేణా నిర్వహణ లోపం, వరదలు, పూడిక పేరుకుపోవడం వంటి కారణాలతో ఐదు చెక్‌డ్యామ్‌లలో మూడు పూర్తిగా మట్టిలో కలిసిపోయి తమ ఉనికినే కోల్పోయే పరిస్థితికి చేరుకున్నాయి. దీంతో పరిసర ప్రాంత రైతులు



సాగునీటి సమస్యలను ఎదుర్కొంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని గమనించిన వరుపుల గిరి నీటి సంఘం అధ్యక్షుడు రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సుమారు రూ.9 లక్షల వ్యయంతో మూడు చెక్‌డ్యామ్‌లకు పూర్తిస్థాయి మరమ్మతులు, పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతున్నాయి.ఈ చెక్‌డ్యామ్‌ల పునరుద్ధరణ పూర్తయిన అనంతరం వర్షపు నీరు అధికంగా నిల్వ ఉండటంతో భూగర్భ జలమట్టం పెరగనుంది. బోర్లు, బావుల్లో నీటి లభ్యత మెరుగుపడటంతో పాటు రైతులకు సాగునీటి సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయి. అంతేకాకుండా భవిష్యత్ తరాలకు కూడా ఈ నీటి వనరులు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నారు.దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన చారిత్రక చెక్‌డ్యామ్‌లకు మళ్లీ జీవం పోస్తూ రైతులకు శాశ్వత ప్రయోజనం కలిగించే ఈ కార్యక్రమంపై స్థానిక రైతులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతు సంక్షేమం కోసం చేపట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమం ఆదర్శప్రాయమని కొనియాడుతున్నారు.బంగారం చెరువు పరిసర ప్రాంత రైతులు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యకు ఇప్పుడు పరిష్కారం లభిస్తోందని, చెక్‌డ్యామ్‌ల పునరుద్ధరణతో వ్యవసాయ రంగానికి కొత్త ఊపు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పకృతి గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమం.

కార్యక్రమంలో పాల్గొన్న అటవీశాఖ అధికారులు.

అనంతపురం ప్రతినిధి/ జూన్ 07పర్యావరణ దినోత్సవశీ- 2026 సందర్భం గా ఆంధ్ర ప్రదేశ్ అటవీశాఖ




చేపట్టిన విస్తృత స్థాయి సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమం ను కూడేరు నర్సరీ లో అటవీశాఖ ఆధ్వర్యం లో ప్రకృతి గ్లోబల్ ఫౌండేషన్ తరుపున ఈనాటి పిల్లలకు ప్రకృతి పైన అవగాహన కల్పిస్తూ హరితాంధ్ర ప్రదేశ్ కావడానికి పిల్లలు కు అవగహన కల్పించారు..పిల్లల కు సీడ్ బాల్స్ తయారు చేయడం వాటి అవశ్యకత ను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శివరాం గారు వివరించారు.బాల్యం నుంచి విద్యార్థులు ఇలాంటి వాటిమీద ఆసక్తిని కనపరచడం సంతోషదాయకం అని అభిప్రాయ పడ్డారు. పిల్లలు ఈ కార్యక్రమం లో 2000 వరకు సీడ్ బాల్స్ ను తయారు చేశారు పాల్గోన్న వారికి సర్టిఫికేట్స్ ని ప్రదానం చేశారు ఈ కార్యక్రమం ఫౌండేషన్ స్థాపకురాలు డా.సుప్రజ చౌదరీ,మహిళా విభాగం అధ్యక్షురాలు డా.వి. అనిత,ప్రతాప్ మరియు కల్పన అటవీశాఖ ఆఫీసర్ శివరాం , ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అక్బర్,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మాధవి,తేజేశ్వర్ రెడ్డి ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ టచ్.. బ్యాడ్ టచ్‌పై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై నరేష్, ఎన్ సి మల్లికార్జున,





తుగ్గలి జూన్ 07. తుగ్గలి, జొన్నగిరి,పోలీస్ స్టేషన్ పరిధిలోని మహిళలు, బాలికలు "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్"పై పూర్తి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సబ్ ఇన్‌స్పెక్టర్లు నరేష్, మల్లికార్జున, తెలిపారు. వారు మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో చిన్నారులు, బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. పిల్లలకు మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాను చిన్నప్పటి నుంచే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వివరించాలని సూచించారు.ఎవరైనా ఇష్టం లేకుండా తాకినా, ఇబ్బందిగా అనిపించేలా ప్రవర్తించినా వెంటనే గట్టిగా ఎదిరించాలని, ఆ ప్రదేశం నుంచి సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోవాలని తెలిపారు. అంతేకాకుండా జరిగిన విషయాన్ని భయపడకుండా తల్లికి, కుటుంబ సభ్యులకు లేదా ఉపాధ్యాయులకు తప్పనిసరిగా చెప్పాలని స్పష్టం చేశారు.బాలికల భద్రత విషయంలో నిర్లక్ష్యం వద్దని, అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని కోరారు. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగితే వెంటనే డయల్ 100కు లేదా తుగ్గలి పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై లు నరేష్, మల్లికార్జున,విజ్ఞప్తి చేశారు. చిన్నారుల భద్రత కోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఏ డి పై వరల్డ్ స్కూలును ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు గారు పాకా సత్యనారాయణ



భీమవరం జూన్ 7 నాగేశ్వరరావు అత్యాధునిక ప్రమాణాలతో విద్యార్థులకు విద్యాబోధన అందించడమే లక్ష్యంగా ఏడి పై వరల్డ్ స్కూలు మన ప్రాంతంలో ప్రారంభించుకోవడం అర్పించదగ్గ విషయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే కొలపర్తి రామాంజనేయులు రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ అన్నారు భీమవరం పెదమిరంలో ఆదివారం ఏడి పై వరల్డ్ స్కూలును ఎమ్మెల్యే అంజిబాబు ఎంపీ సత్యనారాయణ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురాం కృష్ణంరాజు ప్రారంభించారు పాన్ ఇండియా ఉపాధ్యాయులు ఏసీ క్యాంప్ ఆఫీస్ ఐజిసి ఏ ఎస్ సి తో విద్యాబోధన అమేఘమని అన్నారు ఎడిపై వరల్డ్ స్కూల్ యాజమాన్యం కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళా తెలుగు మహిళలు పాల్గొన్నారు



# పదవి బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ బి.హనుమంతు



అమరాపురం జూన్ 7 మండల కేంద్రంలో ఉన్న స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఇటీవల బదిలీపై వచ్చినటువంటి నూతన తహసిల్దార్ బి హనుమంతు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎల్లప్పుడు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ సమయంలో వీఆర్వోలు తహసిల్దార్ కు పూలమాలలు వేసి సన్మానం చేశారు. ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు రవికుమార్ శివన్న అమ్మజమ్మ మహేంద్ర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన రహదారి మారలేదు అధికారులు విన్నవించిన ఫలితం శూన్యం



అమరాపురం జూన్ 7 మండల కేంద్రం నుంచి విరుప సముద్రం కర్ణాటక సరిహద్దు వరకు కొద్దిపాటి వర్షానికి జలమయమై ప్రజలు రాకపోకలకు నరకయాతనమైంది. పలుసార్లు అధికారులకు విన్నవించిన అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా కాలయాపన చేస్తున్నారు. స్థానిక ప్రజలైతే గత వైసిపి ప్రభుత్వం లో



మంజూరైనటువంటి రోడ్డు పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిందని ప్రస్తుతం ఉన్న అధికారపక్ష నాయకులు బలంగా వినిపించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఎలా ఉందో అలాగే రోడ్డు ఉండడం చూసి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వచ్చి పరిశీలన చేయడం మంజరైందని చెప్పడం ఇందులోనే రెండు సంవత్సరాలు గడిచిపోయాయి అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించినటువంటి అధికారులు స్పందించి ఈ రోడ్డును బాగు చేపియాలని డిమాండ్ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం నాయకులు ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్టమొదటిసారిగా ఈ రోడ్డును మంజూరు చేసి పనుల ప్రారంభిస్తామన్నారు ఇంతవరకు కాలేదు అని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.రోడ్డు బాగు చేయండి మహాప్రభు పరమేశ్వరప్ప గౌడునకుంట గత నాలుగు సంవత్సరాల నుంచి ప్రభుత్వాలు మారిన ఈ రోడ్డు స్థితిగతులు మారలేదు. వెంటనే పాలకులు అధికారులు స్పందించి రోడ్డు మంజూరు చేయించి రోడ్డు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. పలుసార్లు అధికారులు వచ్చి ఎంక్వయిరీలు చేసిన ఇంతవరకు ఓ గుంత కూడా పూడ్చలేదని అని వారు గుర్తు చేశారు. కొర్దిపాటి వర్షానికి గుంతలలో నీరు నిలబడటంతోద్విచక్ర వాహనము వెళ్లాలన్న భయమేస్తుందని ఆయన తెలియజేశారు. తద్వారా వెంటనే ఈ రోడ్డును మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ఆయన విన్నవించారు. పాత రేట కాబట్టి కాంట్రాక్టర్ ముందుకు రావట్లేదు ఆర్ అండ్ బి డి ఈ లక్ష్మీనారాయణ ఈ రోడ్డు 2018 సంవత్సరం రేటు ప్రకారంగా మంజూరైనది. కే సి వి ఆర్ అనే కాంట్రాక్టర్ కు ఈ రోడ్డు టెండర్ అయింది. పాత రేటు కావడంతో ఇతను పనులు ప్రారంభించకుండా ఆగిపోయిందని మడకశిర ఆర్ అండ్ బి డివిజన్ డి ఈ లక్ష్మీనారాయణ వివరణ అడగగా చరవాణిలో తెలియజేశారు. అతి త్వరలోనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ రోడ్డు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

# సింగల్ విండో అధ్యక్షుడు గణేష్



అమరాపురం జూన్ 7 కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భముగా వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు కార్యక్రమం చేయడం ఆహాస్పదంగా ఉంది అని సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ ఓ ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం సార్వత్రికల ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసిందని ఆయన గుర్తుచేసుకున్నారు. అన్నా క్యాంటీన్ 4వేల పెన్షన్ ఉచిత సిలిండర్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మెగా డీఎస్సీ వంటి అనేక ప్రజల సంక్షేమ పథకాలను అందించినటువంటి ఘనత కూటమి ప్రభుత్వం చేసింది రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేశారని ఆయన తెలియజేశారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రానికి సుమారు పారిశ్రామికలు ఫ్యాక్టరీలు వచ్చాయని తెలియజేశారు.

## తులసిధాం వృద్ధాశ్రమానికి తన వంతు చేత అందించిన కంప్యూటర్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు హుదుగురు పురుషోత్తం



అమరాపురం జూన్ 7 అమరాపురం పట్టణంలో గల ఎస్ ఎల్ ఎన్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఉదుగూరు పురుషోత్తం మరియు కోచింగ్ లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు, మడకశిరాలోని తులసీదామ వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు బియ్యం దుస్తులు మరియు ఫర్నిచర్లను విరాళంగా అందజేసి అనాధ వృద్ధులకు సహాయం అందించారు. ప్రతి' ఏడాది అనవాయితిగా ఇంగ్లీష్ మీడియం కంప్యూటర్ సెంటర్ విద్యార్థులతో కలిసి నిర్వాహకులు వృద్ధాశ్రమానికి సహాయంఅందిస్తున్నారు. కన్న కొడుకుల నుండి దూరమై అనాథన్లుగా మారిన వృద్ధులకు అండగా నిలుస్తున్న తులసీదామా వృద్ధాశ్రమానికి తమ వంతు చేయూత ఇవ్వడమే ఏకైక లక్ష్యమని నిర్వాహకులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## గిరిజన ముద్దుబిడ్డ బద్దె నాయక్ సేవలు ప్రశంసనీయం

రాష్ట్రపతి ద్రౌపతమురుము మేడమ్ చేతుల మీదుగా సేవా అవార్డు గ్రహీత తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా సేవా అవార్డు అందుకున్న







కళ్యాణదుర్గం జూన్ 7 ఆపద్బాంధవుడు బద్దె నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలునిరుపేదల జీవితాల్లో పేదరికాన్ని తరిమికొట్టడానికి విద్య, ఆరోగ్యం రెండు కళ్లు లాంటివి అన్ని భావించిన. బద్దె నాయక్ సరైన విద్య వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తే, మంచి ఆరోగ్యం ఆ జీవితాలకు శ్రీరామరక్షగా నిలుస్తుంది.విద్య జీవితాన్ని మారుస్తుందనీ నాణ్యమైన విద్య పేదరికాన్ని నిర్మూలించి, పేద విద్యార్థుల్లో ధైర్యం నింపడానికి, ఉన్నత విద్యను అందించడానికి బద్దే నాయక్ సేవల ప్రశంసనీయం ఇన్ఫినిటీ ట్రస్ట్ ద్వారా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు.ఆరోగ్యం పేద కుటుంబాలను ఆకస్మిక రోగాలు, ఖరీదైన వైద్య ఖర్చుల నుండి రక్షించడానికి : కార్పొరేట్ వైద్యం అందుకోలేని నిరుపేదలకు ఆపద్బాంధవుడుగా కొండంత అండగా నిలుస్తున్నాడు ఈ రెండింటి కలయికతోనే నిరుపేదలు సమాజంలో సగర్వంగా, ఆరోగ్యంగా, ఉన్నతంగా జీవించే అవకాశం కలుగుతుందనీ భావించి ముందుకు వెళు తున్నా ఈరోజు ఈ ఆపద్బాంధవుడు బుద్దే నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినప్రజా సంఘాల నాయకులు జి.ఎస్.ఎస్ అధ్యక్షులు తిప్పేస్వామి నాయక్ బానావత్ వాలే నాయక్ ఎల్.ఆర్.ఎఫ్ ఏరి స్వామి తిప్పేస్వామి పాలవాయి సుధాకర్ చిన్న బేరీల తిమ్మ వెంకటంపల్లి కురుబ రామలింగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బెస్త కులస్తులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుంది




అనంతపురం రూరల్ జూన్ బెస్త సంఘం జిల్లా అధ్యక్షుడిగా చేపల హరి ప్రమాణ స్వీకారంచేపల హరికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూటమి ప్రభుత్వం బెస్త కులస్తులకు, మత్స్యకారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని



అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం జిల్లా బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ , ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు , ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ , టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు , గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం , టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ , టిడిపి నాయకులు, బిసి సంఘాల నాయకులతో కలిసి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొని నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చేపల హరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ, బెస్త సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చేపల హరి సేవా దృక్పథం కలిగిన నాయకుడని కొనియాడారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత పార్టీ యూనిట్ ఇన్‌చార్జిగా సమర్థవంతంగా పనిచేశారని, ప్రస్తుతం క్లస్టర్ ఇన్‌చార్జిగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాంటి వ్యక్తిని జిల్లా బెస్త సేవా సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. చేపల హరిని అధ్యక్షుడిగా ఎన్నుకున్న జిల్లా వ్యాప్తంగా ఉన్న బెస్త కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరై నూతన అధ్యక్షుడిని ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బెస్త సామాజిక వర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. బెస్త సంఘం నాయకులు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం చేసిన విజ్ఞప్తిని వెంటనే సానుకూలంగా స్వీకరించినట్లు తెలిపారు. ఎంపీ నిధుల ద్వారా రూ.80 లక్షలు, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా కాంపౌండ్ వాల్ మరియు ఇతర మౌలిక సదుపాయాల కోసం రూ.35 లక్షలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. మొత్తంగా రూ.1.15 కోట్లతో ఆధునిక సౌకర్యాలతో కూడిన బెస్త కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, బెస్త సేవా సంఘం ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో బెస్త సామాజిక వర్గానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

## రాప్తాడు శాసనసభ్యురాలు సునీతతో నూతన తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ భేటీ



అనంతపురం రూరల్ జూన్ 07 అనంతపురం రూరల్ మండల తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాప్తాడు శాసనసభ్యురాలు సునీత ను అనంతపురం నగరంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు కావలసిన ధ్రువ పత్రాలను త్వరితగతిన జారీ చేయాలని కార్యాలయానికి ఈ సందర్భంగా తెలియజేశారు.

## అక్షరం ముక్క రాని జీవీఎంసీ ఉద్యోగి అగనంపూడిలో ఆర్ ఐ గా చలామణి....?

### అ ఆ లు రాని ఆర్ ఐ కి అవినీతి ఫైల్స్కి తోడైనా అడ్మిన్.....(దిలీప్) ?

### అనకాపల్లిలో రాని పని అగనంపూడి లో ఎలా వస్తుంది....?




విశాఖపట్నం జూన్ 07 ( గేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్లో అ ఆ రాని వారికీ కూడా ఉన్నతి పదవులు కట్టబేడు తున్నారు అంటే నమ్మశక్యంగా లేదు కదా అయితే ఇది నమ్మకానే నమ్మించే సత్యం. కొత్తగా ఏర్పడిన జీవీఎంసీ అగనంపూడి జోనల్ కార్యాలయంలో ఒక అక్షరం ముక్క రాని ఉద్యోగిని ఉన్నతి పదువులు అయినా ఒక జోన్ మొత్తానికి ఆర్ ఐ నియమించడంతో జోనల్ కార్యాలయ సిబ్బంది ప్రజలు కంగుతిన్నారు. వివరాల్లోకి వెళితే అగనంపూడి జోనల్ కార్యాలయంలో ఒక రెవిన్యూ అధికారికి ( శేఖర్ ) విద్యా అర్హతలు ఉన్నాయో లేవో ఆ దేవుడికే ఎరుక కానీ ఈ ఆర్ ఐ ఉద్యోగానికి ఇతడు అర్హుడు కాడు అనే నోరువిప్పితే అక్షరం ముక్క రాని ఈ జీవీఎంసీ ఉద్యోగిని ఎవరు రికమాండేషన్ చేసారో అని స్థానికులు మండిపడుతున్నారు. కనీసం డాకుమెంట్స్ చదవలేని వ్యక్తికి ఈ పదివి కట్టబెట్టడం సరికాదు అని అన్ని జోనల్ కార్యాలయంలో అడ్మిన్లకు ఆర్ ఐ ఇంచార్జి ఇచ్చినట్టే ఈ జీవీఎంసీ అగనంపూడి జోనల్ పరిధిలో అనేక మంది సచివాలయం ఉద్యోగులు ఉన్నతి చదువులు చదువుకొని ఉన్నారు అని రెవిన్యూ విభాగంలో ఎంతో అనుభవజ్ఞులు ఉన్న ఈ అక్షరం ముక్క రాని వ్యక్తికి ఈ పదవి కట్టబెట్టడం సరికాదు అని స్థానికులు మండిపడుతున్నారు. ఈ ఆర్ ఐ లాగిన్ లోకి వెళ్లిన ఫైల్స్ ను మినిమం కంప్యూటర్ వాడటం తెలియని ఆర్ ఐ శేఖర్ కి ఒక అడ్మిన్ సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆర్ ఐ లాగిన్ ఐడి బయట వ్యక్తులకు తెలిస్తే తప్పుడు ఫైల్స్ ఎన్నో పైకి పంపించ్చే అవకాశం లేకపోలేదు. గతంలో శ్రీకాంత్ ఆర్ ఓ రిటైర్ అయ్యాక కొన్ని నెలలు ఈ ఆర్ ఓ పోస్ట్ కాలిగా ఉండటంతో ఈ అ ఆలు రాని ఆర్ ఐ అడ్మిన్ దిలీప్తో కలిసి కొన్ని అవినీతి ఫైల్స్ను అప్రూవల్ చేసి వేలకు వేలు అమాయకపు ప్రజల వద్దా దండుకున్నారు అని కూడా ఆరోపణలు వినిపించడం జరిగింది.ఇలాంటి అక్షరం ముక్క రాని ఆర్ ఐ లని పెట్టి ఎటువంటి డాకుమెంట్స్ అయినా తనిఖీ ఎలా చేయగలరు అని ఇప్పటికైనా చదువు అనుభవం ఉన్న ఉద్యగిని నియమించి అగనంపూడి జోనల్ కార్యాలయాన్ని రెవిన్యూ విభాగాన్ని మంచిగా తీర్చిదిద్దాలి అని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## కుప్పం సమన్వయ సమావేశంలో ప్రతిభ చాటిన క్లస్టర్, యూనిట్ నాయకులు



కుప్పం,/ జూన్ 07 కుప్పం నియోజకవర్గ క్లస్టర్, యూనిట్ సమన్వయ సమావేశాన్ని ఆదివారం నాడు విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కుప్పం నియోజకవర్గ పరిధిలోని టిడిపి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకలాపాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాయకులకు ర్యాంకులు ప్రకటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వారిని అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన పనితీరు మూల్యాంకనంలో 10వ క్లస్టర్ ఇన్‌చార్జ్ సోమశేఖర్ ప్రథమ స్థానం సాధించగా, 6వ యూనిట్ స్థాయిలో ఆర్.ఆర్. రవి ద్వితీయ స్థానం సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా క్లస్టర్, యూనిట్ స్థాయిలో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చూపిన చొరవకు ముఖ్యమంత్రి ప్రశంసలు అందించినట్టు తెలిపారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకత్వాన్ని అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చినట్టు తెలిపారు. సమావేశంలో కుప్పం నియోజకవర్గం రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించడం వెనుక పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణుల సమిష్టి కృషి ఉందని, నేడు నాయకులు సాధించిన విజయానికి వారందరి సహకారం ఉందని, తమ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుపతిలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ బోర్డు సమావేశం




కుప్పం,/ జూన్ 07 రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ బోర్డు సమావేశం ఆదివారం తిరుపతిలోని మారస సరోవర్ ప్రీమియర్ హోటల్‌లో కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కుప్పం నుండి రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ బోర్డు సభ్యులు చెక్కునత్తం మణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మొదలియార్ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించామన్నారు. సమాజ అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాల పెంపు కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న బీసీ జాబితాలో మొదలియార్ కులాన్ని ఇతర వెనుకబడిన వర్గాల (ఓబీసీ) జాబితాలో చేర్చాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించినట్టు తెలిపారు. ఈ మేరకు సంబంధిత అంశాన్ని బీసీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి సిఫార్సు చేయాలని నిర్ణయించామన్నారు. సంఘం బలోపేతం, సభ్యుల ఐక్యత, అభివృద్ధి లక్ష్యంగా వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో మొదలియార్ సంఘ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ సమావేశాల ద్వారా సంఘ సభ్యులను చైతన్యపరిచి, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్లు వినోద్, పాల్గొని సమావేశ చర్చల్లో తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## ప్రజల విజ్ఞప్తితో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు



కుప్పం,/ జూన్ 07 పట్టణంలోని 19వ వార్డు ప్యాలెస్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలో చిన్న ఓం శక్తి ఆలయం సమీపంలో వాహనాలు అధిక వేగంతో ప్రయాణించడం వల్ల స్థానిక ప్రజలు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆలయానికి వచ్చే భక్తులు, వృద్ధులు, చిన్నారులు రహదారి దాటే సమయంలో ప్రమాదాల భయం నెలకొంది. ఈ సమస్యను స్థానికులు 19వ వార్డు కౌన్సిలర్ జిమ్ దాము దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఫిర్యాదుపై వెంటనే స్పందించిన కౌన్సిలర్ సంబంధిత అధికారులతో మాట్లాడి అక్కడ స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయించారు. స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు కావడంతో వాహనాల వేగం నియంత్రణలోకి వచ్చి ప్రమాదాల ముప్పు తగ్గిందని స్థానికులు తెలిపారు. ప్రజల సమస్యను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టిన కౌన్సిలర్‌కు వార్డు వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా స్పందిస్తూ వార్డులో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు స్థానికులు పేర్కొన్నారు.

## యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు పాల్గొంటారు



మార్కాపురం జిల్లా స్టాఫర్ ఉప్పలపాటి రమేష్ జూన్ 7- మార్కాపురం జిల్లా యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు,నిర్వహించబడుతుందన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసి అందజేయాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, వినతులను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు తీసుకురావడమే లక్ష్యం - పెనమలూరు సిఐ యన్ వెంకటనారాయణ



కృష్ణాజిల్లా పెనమలూరు మండలం జూన్ 7 పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. పెనమలూరు పోలీస్ స్టేషన్ సిఐ యన్. వెంకటనారాయణ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లందరినీ పిలిపించి వారి ప్రస్తుత జీవన విధానం, కార్యకలాపాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాత నేర ప్రవర్తనను, అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా మానుకుని, సామాన్య పౌరుల్లా బాధ్యతాయుతంగా జీవించాలని వారికి హితవు పలికారు. చట్ట వ్యతిరేక పనులకు దూరంగా ఉంటూ, కుటుంబాలతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. ఇకపైనా ఎవరైనా గొడవలకు దిగినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు.

## యువ కవి కొమ్ము.రవి కి రాజమండ్రిలో ఘన సన్మానం...

-- శ్రీ శ్రీ కళా వేదిక 7 వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలలో పాల్గొన్న యువ కవి కొమ్ము.రవి..



బోనకల్ :శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సాహితి సేవా సంస్థ ,చైతన్య సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ ,రాజమహేంద్రవరం లో తెలుగు భాష, సంస్కృతి, వైభవం, సాహిత్యం, కళలు, తెలుగు సాంప్రదాయాలు వైభవం లో భాగంగా జూన్ 6,7 -2026 జరుగుతున్న 7 వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన యువ కవి కొమ్ము.రవి కార్యక్రమంలో పాల్గొని కవితా గానం చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమునకు దేశ, విదేశాల నుండి కవులు,కళాకారులు ,రాజకీయ ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొని సభలను విజయవంతం చెయ్యటం జరిగింది. ప్రదర్శన అనంతరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ అధినేత కే.వి.వి సత్యనారాయణరాజు(చైతన్య రాజు) శ్రీ శ్రీ కళావేదిక సి. ఈ. ఓ కళారత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ జాతీయ అధ్యక్షరాలు ఈశ్వరి భూషణం ఇతర ప్రముఖులు తో తెలంగాణ రాష్టం ముష్టికుంట్ల చెందిన యువ కవి కొమ్ము.రవి ని ఘనంగా సన్మానించటం జరిగింది.

## మహిళాభ్యున్నతికై అంబేద్కర్ కృషిని కొనసాగిద్దాం...

### -పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు...



బోనకల్ :బోనకల్ మహిళల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన కృషిని అభ్యుదయ వాదులు కొనసాగించాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం స్థానిక సి.పి.ఎం కార్యాలయంలో మహిళాభ్యున్నతి - అంబేద్కర్ కృషి అనే అంశంపై స్టడీ సర్కిల్ జరిగింది. కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి, సామాజిక శాస్త్రవేత్త కాగా కేవలం దళిత నాయకుడిగా చూస్తూ దళిత వాడల్లో ఆయన విగ్రహాలు పెట్టడం తప్పన్నారు. అంబేద్కర్ అంటే రిజర్వేషన్ మాత్రమే గుర్తుకు రావడం అంటే ఆయనను సంపూర్ణంగా అధ్యయనం చేయకపోవడం వల్ల జరిగే లోపం అన్నారు. జాతీయ నేతల్లో సమగ్ర దేశాభివృద్ధి, అణచివేత, పీడన, మూఢత్వం, అసమానతలన్నింటిపైనా తనదైనశైలిలో పరిష్కారాలు సూచించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఓ సమాజం ఎంతగా అభివృద్ధి చెందింది అన్నది ఆ సమాజంలో స్త్రీల పరిస్థితిని బట్టి అంచనా వేయాలన్న మేధావి అంబేద్కర్ అన్నారు. స్త్రీలు హక్కులు, అభ్యున్నతి కోసం పరిష్కారం చెప్పడమే కాకుండా హిందూ కోడ్ బిల్లు రూపొందించారని గుర్తు చేశారు. ఆ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందనందున నిరసనగా న్యాయశాఖ మంత్రి పదవికి ఏకంగా రాజీనామా చేసిన ధీశాలి అన్నారు. ప్రపంచ పార్లమెంటరీ చరిత్రలో ఇది అరుదైన ఘట్టం అన్నారు.మహిళా విద్య, రాజకీయ, ఆర్థిక అవకాశాలు, సమాన పని, వేతనాలు, ప్రసూతి సెలవులు, గర్భిణీ స్త్రీలకు రక్షణ, ఆస్తి హక్కు, వారసత్వపు హక్కు, దత్తత హక్కు, సమాన గౌరవం కోసం చట్టాలు రూపొందించి పార్లమెంట్ లో వాటి ఆమోదం కోసం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ కు భారతదేశంలో మహిళలు ఋణపడి ఉంటారన్నారు. బోధించు-సమీకరించు-పోరాడు అన్న అంబేద్కర్ పిలుపు వింటే కేవలం దళితుల కోసం మాత్రమే కాకుండా భారత దేశం సమగ్ర అభివృద్ధి కోసం అంబేద్కర్ సూచించిన విషయాల్లో యువత, మహిళలు ముందుండి పోరాడాలన్నారు. మహిళలు చదువుకుని చైతన్యం పొంది పోరాటాల్లో భాగస్వామ్యం వహిస్తే మెరుగైన సమాజం ఏర్పడడం ఖాయమని తెలిపారు. చదువుకున్న తల్లి పిల్లల పెంపకంలో ఆడా,మగా సమానంగా పెంచుతుందని, బానిస, మత ఛాందస భావాలను మెదళ్ళకు నుండి సమూలంగా ప్రక్షాళన చేసి సమగ్రంగా, చైతన్యవంతంగా ఆలోచింపజేసే భావి భారత పౌరులను తయారు చేయగలుగుతుంది న్నారు. మత ఛాందసం, పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించే టీవీ సీరియల్స్ వల్ల మహిళలే మహిళలకు శత్రువులన్నట్లు పరిస్థితి ఉందన్నారు. మహిళలు చైతన్యం పెంచుకుని అభ్యుదయ శక్తులతో కలిసి సమాజంలో మత ఛాందసం, మూఢత్వం, మహిళలపై జరుగుతున్న అకృత్యాలకు సంపూర్ణంగా చెక్ పెట్టేందుకు పోరాటాలలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత, కృష్ణవేణి, సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ , వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, సిఐటియు మండల నాయకులు గుగులోత్ నరేష్, బూర్గుల అప్పాచారి, కుక్కల కోటేశ్వరరావు, బొప్పాల రమేష్, అజెయ్ కుమార్, జయరాజ్, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పకట్లపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సమావేశం...

-- సర్పంచ్ కాటేపల్లి అశ్విని మరియు ఉప సర్పంచ్ పల్లా కొండలరావు అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ....




బోనకల్ మండల పరిధిలో ఉన్న చొప్పకట్లపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ అధ్యక్షతన శనివారం నాడు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మరి ఉప సర్పంచ్ మాట్లాడుతూ చెత్త నిర్వహణ ఇంటి చెత్తను 4 రకాలుగా వేరు చేసి ఇవ్వడం, రీసైక్లింగ్ మరియు కంపోస్ట్ తయారీపై అవగాహన కల్పించారు. వార్షాకాలం సన్నద్ధత: డ్రైనేజీల శుభ్రత, రోడ్ల మరమ్మతులు మరియు నీరు నిల్వ కాకుండా తీసుకునే చర్యల గురించి వివరించారు. తాగునీటి సరఫరా:ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు అందించడం మరియు నీటి నాణ్యత పరీక్షలపై చర్చించారు. విపత్తు నిర్వహణ: భారీ వర్షాలు, వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు అత్యవసర సేవల గురించి తెలియజేశారు. మొక్కల పెంపకం: గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. గ్రామ అభివృద్ధి పరిశుభ్రత మరియు ప్రజల భద్రత కోసం గ్రామస్థులందరూ పంచాయతీకి సహకరించాలని కోరారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి ప్రత్యేక సమావేశం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను , ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని గ్రామ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం విశేషం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉండే సామాజిక స్పృహ, సమస్యలు ఋుూదుర్కునే ధైర్యం ప్రయివేట్ విద్యార్థులకు ఉండదని ఉప సర్పంచ్ పల్లా కొండలరావు అన్నారు. సర్పంచ్ కాటేపల్లి అశ్విని, వార్డు సభ్యులు దారగాని నారాయణ, కొండేటి అప్పారావులు మాట్లాడుతూ చొప్పకట్లపాలెంలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించగా గ్రామ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పల్లా కొండలరావు, గ్రామ సెక్రెటరీ శివశంకర్, వార్డ్ మెంబర్స్,వివిధ శాఖల అధికారులు, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## సంతలో ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ...



అశ్వరావుపేట అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వారి సుఖదుఃఖాల్లో భాగస్వామ్యం కావడం లక్ష్యంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండ, ములకలపల్లి నాలుగు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. పలు గ్రామాల్లో నిర్వహించిన శుభకార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ధైర్యం చెప్పారు. వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో పాల్గొని ప్రజలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. సీతారామపురం గ్రామ సర్పంచ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు మరింత చేరువగా ఉండాలని పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా పట్వారిగూడెం వారపు సంతను సందర్శించిన ఎమ్మెల్యే వ్యాపారులు, రైతులు, కొనుగోలుదారులతో ఆప్యాయంగా మాట్లాడారు. సంతలో వస్తువుల ధరలు, ప్రజల అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు. తన ఇంటికి అవసరమైన నిత్యావసర వస్తువులను స్వయంగా కొనుగోలు చేసి సామాన్య ప్రజలతో కలిసి సంతలో సమయం గడిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు...

-- ?లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి..
-- ?విద్యపై పెట్టే ప్రతి రూపాయి..
భవిష్యత్ తరాల కోసం పెట్టుబడి...
-- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..





బోనకల్ జూన్ 07 పతినిధి:రాష్ట్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు కేవలం భవనాలు కావని, అవి రేపటి తరాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దే 'దార్శనిక దేవాలయాలు' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివర్ణించారు. విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గ పరిధిలోని బోనకల్లు మండలం లక్ష్మీపురంలోని ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

### నాణ్యతతో.. వేగంగా పూర్తి చేయాలి..

నిర్మాణ దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలోని భవన సముదాయాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాలినడకన తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్ విభాగాలు, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ నిర్మాణ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వేదికలుగా నిలిచే మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ ల్యాబ్ భవనాల పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, నిబంధనల ప్రకారం అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని స్పష్టం చేశారు. పనులను మరింత వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని అధికారులు, గుత్తేదారులను (కాంట్రాక్టర్లను) ఆదేశించారు.? ఆలోచనే ఒక పెట్టుబడి!విద్య కోసం ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి.. కేవలం వ్యయం కాదు, అది రాబోయే భవిష్యత్ తరాలను శక్తివంతంగా నిర్మించడం కోసం పెట్టే అద్భుతమైన పెట్టుబడి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ?లక్ష్మీపురం స్కూల్ ఆవరణ అంతా తిరుగుతూ పనుల ప్రగతిని స్వయంగా అంచనా వేసిన డిప్యూటీ సీఎం. సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్, మెకానికల్ ల్యాబ్ భవనాల నిర్మాణ నాణ్యతపై అధికారులకు కీలక సూచనలు. గడువులోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని గుత్తేదారులకు డిప్యూటీ సీఎం స్పష్టంగా చెప్పారు.



# సెమీకండక్టర్ దిగ్గజంగా భారత్!

- పదేళ్లలోరూ.14.25 లక్షల కోట్ల విలువే లక్ష్యం
- రూ.17.5 లక్షల కోట్ల పెట్టుబడులు కావాలి
- మూడో వంతు ప్రభుత్వమే సమకూర్చాలి
- నీతి ఆయోగ్ నివేదిక సూచన



న్యూఢిల్లీ: సెమీకండక్టర్ రంగంలో భారత్ కేవలం భాగస్వామ్యానికే పరిమితం కాకుండా దిగ్గజంగా ఎదగాలని, 2035 నాటికి 120--150 బిలియన్ డాలర్ల (రూ.14.25 లక్షల కోట్లు సుమారు) విలువైన సెమీకండక్టర్ వ్యాల్యూచైన్ నిర్మించుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని నీతి ఆయోగ్ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇందుకు అవసరమైన పెట్టుబడుల్లో మూడింట ఒక వంతును ప్రభుత్వమే సమకూర్చడం ద్వారా యాంకర్ పాత్రను పోషించాలంటూ, తద్వారా ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని కల్పించొచ్చని పేర్కొంది. 'భారత్ దేశ సెమీకండక్టర్ పరిశ్రమ భవిష్యత్' పేరుతో ఒక నివేదికను నీతి ఆయోగ్ రూపొందించింది. అంతర్జాతీయంగా పోటీనివ్వగలిగిన సెమీకండక్టర్ వ్యవస్థను దేశీయంగా నిర్మించుకునేందుకు 135--180 బిలియన్ డాలర్ల (రూ.17.10 లక్షల కోట్లు) పెట్టుబడులు వచ్చే దశాబ్ద కాలంలో అవసరమవుతాయని తెలిపింది. ముఖ్యంగా డిజైన్, ఫ్యాబ్రికేషన్, అత్యాధునిక ప్యాకేజింగ్, మేటీరియల్స్, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఈ మేరకు పెట్టుబడులు కావాల్సి ఉంటుందని పేర్కొంది.

## దిగుమతులను తగ్గించుకోవాలి..

ప్రస్తుతం భారత్‌లో సెమీకండక్టర్ల డిమాండ్ వేగంగా పెరుగుతుండగా, ఇందులో 90 నుంచి 95 శాతం వరకు దిగుమతుల ద్వారానే తీర్చుకుంటున్నట్టు నీతి ఆయోగ్ నివేదిక తెలిపింది. దీనివల్ల భారీగా విదేశీ మారకద్రవ్యం తరలిపోవడమే కాకుండా, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో అడ్డంకులు ఏర్పడినప్పుడు దేశ రక్షణ, డిజిటల్ రంగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందని హెచ్చరించింది. 2035 నాటికి దేశీయ సెమీకండక్టర్ మార్కెట్ 200 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న అంచనా వ్యక్తం చేస్తూ.. ఈ డిమాండ్‌ను దేశీయంగానే తీర్చుకునే విధంగా పరిశ్రమను నిర్మించుకోవాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. దేశీయంగా డిమాండ్ స్థాయిలో ఉత్పాదకత లేకపోవడాన్ని గొప్ప అవకాశంగా మలుచుకోవాలని సూచించింది.

## టెక్నాలజీలో స్వావలంబనతోనే వికసిత్ భారత్

బ్లాక్‌బాక్స్ సాంకేతికతల దిగుమతులపై ఆధారపడడం వికసిత్ భారత్ లక్ష్య సాధనకు పెద్ద అవరోధమని నీతి ఆయోగ్ వైస్‌చ ఐర్మన్ అశోక లాహిరి పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించేందుకు సాంకేతిక సౌర్వభౌమత్వం పునాది కావాలన్నారు. అది మౌలిక వసతుల నుంచే ఆరంభం కావాలన్నారు. సరికొత్త పరిశోధనలు, సొంత డిజైన్ల సృష్టి, దీర్ఘకాలిక పెట్టుబడులను ఆకర్షించే స్థిరమైన విధానాలు, అధునాతన ప్యాకేజింగ్ మరియు కాంపౌండ్ సెమీకండక్టర్ల ఉత్పత్తి, నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధి అవసరమని ఈ నివేదిక సూచించింది. భారతదేశం కేవలం చిప్స్ వినియోగించే దేశంగా కాకుండా, ప్రపంచ సెమీకండక్టర్ సరఫరా వ్యవస్థలో ఒక తప్పనిసరి భాగస్వామిగా మారాలనే తమ సంకల్పాన్ని ఈ నివేదిక చాటిచెబుతున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నివేదిక విడుదల సందర్భంగా పేర్కొన్నారు. సెమీ కండక్టర్లకు సంబంధించి పూర్తి స్థాయి ఎకోసిస్టమ్‌ను (డిజైన్, నైపుణ్య వనరులు, మెటీరియల్స్, ఎక్విప్‌మెంట్, ఫ్యాబ్, ప్యాకేజింగ్) నిర్మించడంపై తాము దృష్టి పెట్టినట్టు కేంద్ర ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# స్మార్ట్ గార్డెన్.. మట్టిలేకుండానే మినీ తోట!








మొక్కలకు నీళ్లు పోయడం నుంచి, పక్షులకు ఆహారం పెట్టడం వరకు... ఇప్పుడు ప్రకృతి పరిరక్షణ కూడా హైటెక్ అయిపోయింది! ఇంట్లోనే ఉంటూ తక్కువ కష్టంతో ఎక్కువ గ్రీనరీని ఎంజాయ్ చేయాలనుకునేవారి కోసం వచ్చేసిన సూపర్ నేచర్ గ్యాడ్జెట్స్ ఇవీ! రోబోటిక్ తోటమాలిఈ వేసవి ఎండల్లో మీరు మాత్రం హాయిగా రూమ్‌లోనో కూర్చుంటే, ఎవరైనా పైపు పట్టుకుని తోటలో నిలబడితే బాగుండు! అని అనుకుంటున్నారా! అందుకే మీ మొక్కలకు నీళ్లు పోసే బాధ్యతను మోయడానికి వచ్చేసింది ఈ సోలార్ స్మార్ట్ వైఫై స్ప్రింక్లర్ టైమర్! ఇది మీ గార్డెన్‌కు ఒక చిన్న డిజిటల్ తోటమాలి లాంటిది. దీనికి జీతం అక్కర్లేదు, కరెంట్ బిల్లుల తలనొప్పి లేదు, ఇందులోని సోలార్ ప్యానెల్‌తో ఎండలోనే ఆటోమేటిక్‌గా రీచార్జ్ అవుతుంది. పైగా మొబైల్ యాప్‌తో కనెక్ట్ చేసి ఎక్కడి నుంచైనా నీళ్లు ఎప్పుడు పట్టాలో కంట్రోల్ చేయొచ్చు. లేదంటే వాయిస్ కంట్రోల్‌తో సోఫాలో కూర్చునే 'అలెక్సా.. మొక్కలకు నీళ్లు పోయ్!' అని చెప్పేస్తే సరిపోతుంది. 'రెయిన్ డిలే' ఫీచర్‌తో 'వర్షం పడుతోంది కదా.. ఎందుకు మళ్లీ నీళ్లు!' అన్నట్టుగా ఆగిపోతుంది. ఐపీ65 వాటర్‌ప్రూఫ్ బాడీ, బలమైన బ్రాస్ ఇన్లెట్‌తో ఎండా వానలకు తట్టుకునే ఈ రోబోటిక్ తోటమాలి ధర రూ. 10,180 మాత్రమే!

## పక్షుల కోసం స్మార్ట్ హోటల్!

ఉదయం కిటికీ దగ్గరకు వచ్చే పిచ్చుకలు, చిన్న చిన్న పక్షులను దగ్గరగా చూడాలని అనిపిస్తుందా? అయితే మీ ఇంటికే చిన్న బర్డ్ థియేటర్‌లా మారిపోయే ఈ సోలార్ ఏఐ బర్డ్ ఫీడర్ మీ కోసం! ఇది కేవలం గింజలు పెట్టే పాత్ర మాత్రమే కాదు, పక్షుల ప్రపంచాన్ని మీ కళ్ల ముందుకు తీసుకొచ్చే స్మార్ట్ గాడ్జెట్. దీనిలో ఉన్న కెమెరా పక్షులు వచ్చి గింజలు తింటున్న ప్రతి క్యూట్ మూమెంట్‌ను క్యాప్చర్ చేస్తుంది. పైగా ఇందులో ఉన్న ఏఐ టెక్నాలజీ ఏ పక్షి వచ్చిందో కూడా గుర్తించగలదు. సోలార్ పవర్‌తో పనిచేయడం వల్ల బ్యాటరీల తలనొప్పి ఉండదు. వర్షం, ఎండలకు తట్టుకునే వెదర్‌ప్రూఫ్ మెటల్ బాడీతో తయారైన ఈ స్మార్ట్ ఫీడర్ ధర రూ. 7,000 మాత్రమే!

## మట్టిలేకుండానే మినీ తోట!

ఇంట్లోనే తాజా పుదీనా, తులసి లేదా చిన్న చిన్న కూరగాయలు పెంచుకోవాలని ఉందా? కానీ మట్టి, కుండీలు, రోజూ నీళ్లు పోసే టెన్షన్ వద్దనుకుంటున్నారా? అయితే ఈ హైడ్రోపోనిక్ గ్రోయింగ్ సిస్టమ్ మీ కోసం! ఇది మీ ఇంట్లోనే ఒక చిన్న స్మార్ట్ ఫార్మ్‌లా పనిచేస్తుంది. ఇందులో మొత్తం 12 ప్లాంటింగ్ స్టేషన్స్ ఉంటాయి. మట్టికి బదులుగా నీరు, పోషకాలు, ఎల్‌ఈడీ కాంతితో మొక్కలు వేగంగా పెరిగేలా చేస్తుంది. ఇందులో ఉన్న స్మార్ట్ ఎల్‌ఈడీ లైట్లు సూర్యరశ్మిలా పనిచేసి మొక్కలకు అవసరమైన కాంతిని ఇస్తాయి. 4.2 లీటర్ల పెద్ద వాటర్ ట్యాంక్, ఆటోమేటిక్ వాటర్ సర్క్యులేషన్ సిస్టమ్‌తో మొక్కలకు కావాల్సిన నీరు, ఆక్సిజన్ నిరంతరం అందుతాయి. లైట్ స్టాండ్ ఎత్తును కూడా మొక్కల పెరుగుదలకు తగ్గట్టు మార్చుకోవచ్చు. ధర రూ. 14,000 మాత్రమే!

# ఒక కొత్త రక్కసి.. ఇదొక మహా ప్రళయం!




మానవ మేధస్సుకు మరణశాసనం రాయడానికి ఒక కొత్త రక్కసి పుట్టుకొచ్చింది. దాని పేరు 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'... క్లుప్తంగా 'ఏఐ'...కంప్యూటర్లు వచ్చాయి, ఇంటర్నెట్ వచ్చింది, స్మార్ట్‌ఫోన్లు వచ్చాయి... ప్రపంచం మారింది. కానీ ఇప్పుడు వస్తున్న ఏఐ ఆ మార్పు లాంటిది కాదు. ఇది మానవ జాతి ఉనికినే, శ్రమనే, ఉపాధినే నిలువునా మింగేసే ఒక మహా ప్రళయం. టెక్నాలజీ పెరుగుతోంది... కానీ మనుషులు తరిగిపోతున్నారు. లాభాలు కురుస్తున్నాయి... కానీ ఉపాధి మాయమవుతుంది. విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ ఒక సందర్భంలో చాలా స్పష్టంగా హెచ్చరించారు: "పూర్తి స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందితే... అది మానవ జాతి అంతానికే నాంది కాగలదు. అది మనుషులను అధిగమించి, తనను తాను రీ-డిజైన్ చేసుకుంటూ వెళ్తుంది. మితమైన జీవ పరిణామం ఉన్న మనుషులు దానితో పోటీ పడలేరని" ఇవాళ హాకింగ్ అన్న మాటలు అక్షరసత్యం అవుతున్నాయి. యంత్రం మనిషికి సాయం చేయాలి... కానీ మనుషులనే నామరూపాలు లేకుండా తుడిచేస్తుంటే, ప్రపంచ దేశాల పాలకులు ఎందుకు గుడ్డివాళ్లుగా మిగిలిపోయారు? కోట్లాది మంది ఉద్యోగాలకు ముప్పు వాటిల్లుతుంటే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటి? అసలు కొనుగోలు శక్తి లేని సమాజంలో ఏఐ కంపెనీలు లాభాలు ఎలా ఆర్జిస్తాయి? ఈ ప్రాథమిక ఆర్థిక సూత్రం కార్పొరేట్ శక్తులకు, పాలకులకు ఎందుకు అర్థం కావడం లేదు? ఏఐతో మానవ వనరులకు పెను ముప్పు వాటిల్లుతుందనేది ఇవాళ ఊహ కాదు... కళ్ల ముందు కనిపిస్తున్న పచ్చి నిజం. మరి ఈ నిజం మన కంటికి కనిపిస్తున్నప్పుడు, ప్రపంచ దేశాలను ఏలుతున్న పాలకుల కళ్లకు ఎందుకు కనిపించడం లేదు? అమెరికా అధ్యక్షుడి నుంచి భారత ప్రధాని వరకు, యూరప్ దేశాల నేతల నుంచి ఆసియా పాలకుల వరకు... అందరూ ఏఐ సదస్సుల్లో పాల్గొంటూ, టెక్నాలజీని పొగుడుతూ కాలం గడుపుతున్నారు తప్ప, దాని వల్ల రాబోయే సామాజిక వినాశనాన్ని ఎందుకు అడ్డుకోవడం లేదు? విఖ్యాత ఫ్రెంచ్ తత్వవేత్త జీన్-జాక్వెస్ రూసో ఒక మాట అన్నారు: "ప్రజలు శాసనాలు చేసే పాలకులను ఎన్నుకుంటారు... కానీ ఆ పాలకులు ప్రజలను కాక, ధనవంతుల ప్రయోజనాలను రక్షించడానికి చట్టాలు చేస్తారు. " ఇవాళ ప్రపంచ పాలకుల పరిస్థితి సరిగ్గా అలాగే ఉంది. ఏఐ వల్ల సమాజంలో నిరుద్యోగం పెరిగి, నేరాలు ఎక్కువై, అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని తెలిసి కూడా పాలకులు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఎందుకంటే, పాలకులకు ఎన్నికల వెనుక, వారి అధికార పీఠాల వెనుక ఈ భారీ టెక్ కార్పొరేట్ కంపెనీల లాబీయింగ్ ఉంది. మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా, ఓపెన్ ఏఐ వంటి సంస్థల లాభాల కోసం ప్రపంచ జనాభాలో సగానికి పైగా ఉన్న శ్రమజీవుల జీవితాలను బలిపీఠం ఎక్కిస్తున్నారు. అంతర్జాతీయ నివేదికల ప్రకారం... ప్రపంచవ్యాప్తంగా దాదాపు 60 శాతం ఉద్యోగాలు ఏఐ వల్ల ప్రభావితం కానున్నాయి. అంటే సగానికి పైగా మానవ వనరులు పనికిరాకుండా పోతాయి. ఈ మానవ వనరులను తుడిచిపెట్టడానికి ప్రపంచ ప్రసిద్ధి చెందిన టెక్ కంపెనీలు ఎంతెంత మొత్తాన్ని పెట్టుబడులుగా తగలేస్తున్నాయో తెలిస్తే మనం విస్తుపోవాల్సిందే. మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా, అమెజాన్ వంటి సంస్థలు కేవలం ఏఐ డేటా సెంటర్లు, చిప్‌ల కోసమే ఏడాదికి వందల బిలియన్ డాలర్లను... అంటే భారతీయ కరెన్సీలో లక్షల కోట్ల రూపాయలను నీళ్లప్రాయంగా ఖర్చు చేస్తున్నాయి. ఒక్క మైక్రోసాఫ్ట్ సంస్థే ఓపెన్ ఏఐ భాగస్వామ్యంతో వంద బిలియన్ డాలర్ల వ్యయంతో 'స్టార్‌గేట్' అనే భారీ ఏఐ సూపర్ కంప్యూటర్ ప్రాజెక్ట్‌కు తెరలేపింది. గూగుల్, మెటా సంస్థలు తమ సంప్రదాయ వ్యాపారాలను పక్కనబెట్టి, కేవలం ఏఐ మౌలిక సదుపాయాల కోసమే తమ వార్షిక మూలధన వ్యయాన్ని 40 బిలియన్ డాలర్లకు పైగా పెంచేసాయి. మానవాళి ఆకలిని తీర్చడానికి, పేదరికాన్ని నిర్మూలించడానికి పైసా విదల్చని ఈ కార్పొరేట్ శక్తులు... మనుషుల ఉద్యోగాలను ఊడబీకడానికి మాత్రం అక్షరాలా లక్షల కోట్లను తగలేస్తున్నాయి. మరి ఒక దేశానికి అత్యంత కీలకమైన మానవ వనరులను ఈ విధంగా విచ్ఛిన్నం చేస్తుంటే, సమాజంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయి. ఆకలి కేకలు ఎక్కువైతే తిరుగుబాట్లు వస్తాయి. ఇంతటి భయానక దుష్పరిణామాలు పొంచి ఉన్నా, పాలకులు కేవలం టెక్నాలజీ భ్రమల్లో బతుకుతుండటం ఈ శతాబ్దపు అతిపెద్ద విషాదం. ఏఐ పేరుతో, ఆటోమేషన్ పేరుతో కంపెనీలు సింపుల్‌గా ఒక ప్రెస్ నోట్ వదులుతున్నాయి... "మేము ఖర్చులు తగ్గించుకుంటున్నాం... ఉద్యోగులను తొలగిస్తున్నాం" అని. కానీ, ఆ లే ఆఫ్ లేఖ వెనుక ఉన్న ఒక కుటుంబం ఏమైపోవాలి? ఆ ఉద్యోగి నమ్ముకున్న తల్లిదండ్రులు, చదువుకుంటున్న పిల్లలు, కట్టాల్సిన ఇళ్ల లోన్లు, కార్ లోన్లు, రేపటి పూట అహారం... వీటన్నిటికీ సమాధానం ఎవరు చెబుతారు? ఈ నేపథ్యంలోనే వాంచన నగరమైన వాటికన్ నుండి పోప్ లూథర్ శ×ఎ తన చారిత్రాత్మక పత్రం "మాగ్నిఫికా హ్యూమానిటాస్" ద్వారా ప్రపంచాన్ని తీవ్రంగా హెచ్చరించారు. సాంకేతికత వేగాన్ని, సమర్థతను మాత్రమే కొలమానంగా తీసుకోకూడదని, కార్మికుడి గౌరవాన్ని, సమాజంలో పాల్గొనే హక్కును గౌరవించాలని స్పష్టం చేశారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పేరుతో జరుగుతున్న "నూతన బానిసత్వాన్ని" పోప్ తీవ్రంగా ఖండించారు. కేవలం టెక్నాలజీ ప్రవాహం నిరంతరాయంగా సాగడం కోసం దారుణమైన పరిస్థితుల్లో ఖనిజాలను వెలికితీస్తూ, డేటా లేబిలింగ్ చేస్తూ శ్రమిస్తున్న అట్టడుగు వర్గాల శారీరక శ్రమను, వారి గాయాలను ప్రపంచ కార్పొరేట్ శక్తులు విస్మరిస్తున్నాయని నిలదీశారు. ప్రముఖ సామాజిక తత్వవేత్త, రచయిత యువల్ నోవా హరారి తన హెచ్చరికలో ఒక భయంకరమైన పదాన్ని వాడారు. ఏఐ వల్ల భవిష్యత్తులో సమాజంలో "యూస్‌లెస్ క్లాస్" అంటే 'అనవసరమైన శ్రమ జీవుల వర్గం' ఒకటి తయారవుతుందని అన్నారు. అంటే మనుషులకు ఉద్యోగాలే లేకపోవడమే కాదు, అసలు వారు ఆర్థిక వ్యవస్థకు 'అనవసరమైన వారిగా' మారిపోయే ప్రమాదం ఉంది. కానీ ఇవాళ కార్పొరేట్ శక్తులకు సమాజం అంటే మనుషులు కాదు... వారి లాభాల బ్యాలెన్స్ షీట్లు మాత్రమే! సొంత లాభం కోసం పొరుగువాని పొట్ట కొట్టడమే ఏఐ కంపెనీల ఏకైక లక్ష్యంగా మారింది. ఒక్కో ఉద్యోగం పోయినప్పుడు కేవలం ఒక వ్యక్తి మాత్రమే రోడ్డున పడటం లేదు, ఆ వ్యక్తిని నమ్ముకున్న ఒక కుటుంబం నిలువునా కూలిపోతోంది. విద్యావంతులైన యువత, రాత్రి పగలు కష్టపడి చదివి నైపుణ్యాలు సంపాదించుకున్న టెక్ నిపుణులు... ఇవాళ ఏఐ టూల్స్ కారణంగా క్షణాల్లో ఉద్యోగాలు కోల్పోతున్నారు. ఆ కుటుంబాల ఆక్రందనలు, ఆ తల్లిదండ్రుల కన్నీళ్లు పాలకులకు వినిపించడం లేదా? ఏఐ తీసుకొచ్చిన ఈ కృత్రిమ మేధస్సు వల్ల మనుషుల జీవితాల్లో సహజమైన ఆనందం కరువైపోతోంది. నిరాశ, నిస్పృహలతో యువత ప్రాణాలు తీసుకుంటుంటే, ఈ టెక్నాలజీ ప్రగతి సాధించినట్లు ఎలా అనుకుంటాం? ఇప్పుడు ఒక ప్రాథమిక ఆర్థిక శాస్త్ర ప్రశ్నను మనం పాలకుల ముందు, ఏఐ కంపెనీల ముందు ఉంచాలి. మానవ వనరులే సర్వస్వం అనుకుంటే... ఏఐ కారణంగా ఆ మానవ వనరుల ఉపాధి దెబ్బతిని, వారి ఆదాయాలు పడిపోతే, సమాజంలో కొనుగోలు శక్తి ఏమైపోవాలి? ఆర్థిక శాస్త్ర పితామహుడు ఆడమ్ స్మిత్ తన 'వెల్త్ ఆఫ్ నేషన్స్'లో స్పష్టంగా చెప్పారు. "ఏ సమాజంలోనైనా మెజారిటీ ప్రజలు పేదరికంలో, బాధల్లో ఉంటే ఆ సమాజం ఎప్పటికీ వర్ధిల్లదు. వినియోగదారుడి డిమాండ్ మాత్రమే మార్కెట్‌ను నడిపిస్తుంది అని" పెట్టుబడిదారీ విధానంలో ఒక పెద్ద లోపం ఉంది... దాన్ని ఈ ఏఐ కంపెనీలు పూర్తిగా మర్చిపోయాయి. మనుషులకు ఉద్యోగాలు లేకపోతే వారికి జీతాలు రావు. జీతాలు రాకపోతే వారి ఆదాయం సున్నా అవుతుంది. ఆదాయం లేనప్పుడు మనుషులు కేవలం తినడానికి తిండి మాత్రమే కొనుక్కుంటారు తప్ప... కార్లు, బైకులు, బట్టలు, ఫోన్లు, విలాసవంతమైన వస్తువులు ఏవీ కొనలేరు. అంటే అన్ని రంగాలు తిరోగమనంలో పడతాయి. రియల్ ఎస్టేట్ కూలిపోతుంది, ఆటోమొబైల్ రంగం దెబ్బతింటుంది, మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్ పడిపోతుంది. మరి సమాజంలో వినియోగమే లేనప్పుడు, మార్కెట్ మొత్తం తిరోగమనంలో పడినప్పుడు... ఈ ఏఐ కంపెనీలకి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది? వందల బిలియన్ డాలర్లు తగలేసి వారు తయారు చేసిన సాఫ్ట్‌వేర్లను, టూల్స్‌ను కొనే నాథుడు ఎవరు ఉంటారు? మనుషుల పొట్ట కొట్టి, వారి ఆదాయాన్ని లాగేసుకుని... కార్పొరేట్ సంస్థలు ఎవరికి తమ ఉత్పత్తులను అమ్ముకుంటాయి? రోబోలు రోబోలకి అమ్ముకుంటాయా? సాఫ్ట్‌వేర్లు సాఫ్ట్‌వేర్లతో వ్యాపారం చేస్తాయా? ఎంతటి మూర్ఖత్వం! మానవ వనరుల వినాశనం అంటే అది చివరకు ఏఐ కంపెనీల వినాశనానికే దారితీస్తుందనే కనీస లాజిక్‌ను ఇటు కంపెనీలు, అటు పాలకులు ఎలా మర్చిపోయారు? సరే... అంతా ఏఐ అనుకుందాం. పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతి పనికీ ఏఐ టూల్స్ వాడదాం. కానీ ఉచితంగా ఏదీ రాదు కదా! ప్రతి ఏఐ సాఫ్ట్‌వేర్‌కు, ప్రతి యాప్‌కు సబ్‌స్క్రిప్షన్ ఫీజు కట్టాలి, డబ్బు చెల్లించాలి. మరి సాధారణ ప్రజల దగ్గర వ్యాపారాలు లేనప్పుడు, ఉద్యోగాలు లేనప్పుడు... వినియోగదారులు ఆ ఏఐ కంపెనీలకి డబ్బు ఎలా చెల్లిస్తారు? ప్రముఖ ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ ఆర్థిక మాంద్యం సమయంలో ఒక అద్భుతమైన సూత్రాన్ని ప్రతిపాదించారు. ప్రభుత్వాలు ప్రజల చేతుల్లో డబ్బు పెట్టాలి, అప్పుడే మార్కెట్లో డిమాండ్ పెరుగుతుంది, ఆర్థిక వ్యవస్థ బతుకుతుంది. కానీ ఇవాళ ఏఐ చేస్తున్నది దీనికి రివర్స్. ప్రజల చేతుల్లో ఉన్న డబ్బును లాగేసుకుంటోంది. చిన్న చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి రంగాలు ఏఐ చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయి. ఒక చిన్న డిజైనర్, ఒక చిన్న అకౌంటెంట్, ఒక చిన్న లీగల్ అడ్వైజర్... వీరంతా ఇవాళ ఉపాధి కోల్పోతున్నారు. మరి సమాజంలో చలామణీ అయ్యే డబ్బు మొత్తం నలుగురైదుగురు టెక్ బిలియనీర్ల అకౌంట్లలోకి వెళ్ళిపోతే... మార్కెట్లో లిక్విడిటీ ఏమైపోవాలి? వ్యాపారాలు లేని సమాజంలో వినియోగదారుడు ఏఐ సేవలను వాడుకోవడానికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తాడు? ఇది కేవలం ఆర్థిక సంక్షోభం కాదు... సమాజాన్ని ఆత్మహత్యల వైపు నడిపించే ఒక దుర్మార్గపు వ్యూహం. ఇప్పటికే ఏఐ పేరుతో ప్రపంచవ్యాప్తంగా వేలాది మందిని, భారతదేశంలో కూడా లక్షలాది మంది టెక్ నిపుణులను కంపెనీలు లే ఆఫ్స్ పేరుతో నికృష్టంగా రోడ్డున పడేశారు. ఏ తప్పు చేయని టెక్ నిపుణులు ఇవాళ నిరాశలో మునిగిపోయారు. మరి ఈ విద్యావంతులు, బుద్ధిజీవులు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యువత... ఉద్యోగాలు లేక, వేరే వ్యాపకాలకు దిగితే సమాజానికి ఎంత పెద్ద నష్టం జరుగుతుందో పాలకులు ఎందుకు గ్రహించడం లేదు? మహాత్మా గాంధీ ఒక అద్భుతమైన మాట చెప్పారు. "పని లేని మేధస్సు... సాతాను కర్మాగారం. నైతికత లేని విజ్ఞానం సమాజానికి తీవ్రమైన హాని చేస్తుందని" ఒక మేధావికి, ఒక సాంకేతిక నిపుణుడికి సరైన పని కల్పించకపోతే... ఆ మేధస్సు వినాశనానికి దారితీసే అవకాశం ఉంది. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, సమాజంలో అశాంతి పెరగడానికి ఈ నిరుద్యోగమే కారణం కాదా? చదువుకున్న యువత సమాజంపై కక్ష పెంచుకునేలా పాలకులు ఎందుకు ప్రవర్తిస్తున్నారు? వారు వేరే అసాంఘిక వ్యాపకాలకు దిగితే, సమాజంలో శాంతిభద్రతలు క్షీణిస్తే... ఆ నష్టాన్ని ప్రభుత్వాలు భరించగలవా? లే ఆఫ్స్ అనేవి కేవలం కంపెనీల అంతర్గత విషయం కాదు... అవి సమాజ పునాదులను కదిలించే సామాజిక విపత్తులు. దీనిని పాలకులు గుర్తించకపోవడం వారి మేధో దివాలాకోరుతనానికి నిదర్శనం. ఇక అన్నిటికంటే భయంకరమైన అంశం... భవిష్యత్తు తరాల పరిస్థితి ఏంటి? ప్రతి చిన్న విషయానికి, హోంవర్క్ దగ్గర నుంచి రీసెర్చ్ వరకు అన్నిటికీ ఏఐ టూల్స్ వాడేస్తుంటే... భవిష్యత్తు తరాలు పూర్తిగా తమ సొంత ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను కోల్పోయి, టెక్నాలజీకి బానిసలయ్యే ప్రమాదం ఉంది కదా! ఆ విషయం ఈ పాలకులకు ఎందుకు పట్టడం లేదు? సిలికాన్ వ్యాలీ సృష్టించిన ఈ సాంకేతిక ఏకరూపత వెనుక బైబిల్ లోని "టవర్ ఆఫ్ బాబెల్" నాటి అహంకారం దాగి ఉందని పోప్ లూథర్ హెచ్చరించారు. మానవాళి ఒకే సాంకేతిక భాషతో దైవత్వాన్ని సవాలు చేయాలని చూస్తే అది తీవ్రమైన విచ్ఛిన్నానికే దారితీస్తుంది. పైగా, బాల్య దశలో సాంకేతిక పరిజ్ఞానానికి మితిమీరి గురికావడం వల్ల నిద్రలేమి, ఏకాగ్రత లోపించడం, మానసిక బంధాలు తెగిపోవడం వంటి భయంకరమైన మానసిక రుగ్మతలు ఉత్పన్నమవుతున్నాయని వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒకచోట హెచ్చరించారు. సాంకేతికత మన మానవ సంబంధాలను, మానవ మేధస్సును దాటి వెళ్ళిపోయిన రోజు... ప్రపంచం కేవలం మూర్ఖుల తరంతో నిండిపోతుందని. ఇవాళ ఐన్‌స్టీన్ అన్న ఆ మూర్ఖుల తరం కళ్లముందే తయారవుతోంది. మనుషులు ఆలోచించడం మానేస్తున్నారు. మెదడుకు పని పెట్టడం లేదు. కంపెనీలు కేవలం ప్రస్తుత లాభాలను చూసుకుని మురిసిపోతున్నాయి... కానీ రేపు పొద్దున, భవిష్యత్ తరాల నుంచి సరికొత్త మానవ మేధస్సు, సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలు రాకపోతే... టెక్నాలజీ అక్కడితో ఆగిపోదా? ఏఐ అనేది మనిషి సృష్టించిన డేటా ఆధారంగానే పనిచేస్తుంది. మరి మనుషులే కొత్తగా ఆలోచించడం మానేస్తే... ఏఐకి కొత్త డేటా ఎక్కడి నుంచి వస్తుంది? టెక్నాలజీ అక్కడితో స్తంభించిపోదా? మానవ మేధస్సు లేని రోజున ఏ సాంకేతికత అయినా ఒక జడపదార్థం మాత్రమే అవుతుంది. అసలు సమాజ శ్రేయస్సును కాంక్షించని ఈ ఏఐ కార్పొరేట్ కంపెనీల కూటమికి ప్రభుత్వాలు ఎందుకు అంతగా ప్రాధాన్యత ఇస్తున్నాయి? దేశంలో పేదరికం ఉంది, తాగునీటి కొరత ఉంది, వైద్య సదుపాయాలు లేవు... వీటన్నిటినీ వదిలేసి, ఏఐ రీసెర్చ్ సెంటర్ల కోసం, గ్లోబల్ టెక్ సదస్సుల కోసం వందల కోట్ల ప్రజా ధనాన్ని ప్రభుత్వాలు ఎందుకు తగలేస్తున్నాయి? ప్రముఖ ఆర్థికవేత్త నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ ఒక అద్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. "అభివృద్ధి అంటే కేవలం సాంకేతికత లేదా మార్కెట్ విస్తరణ కాదు... మానవ సామర్థ్యాలను, వారి జీవన ప్రమాణాలను పెంపొందించడమే అసలైన అభివృద్ధి అని" కానీ ఇవాళ ప్రభుత్వాలు అమర్త్యసేన్ మాటలను తుంగలో తొక్కాయి. సామాన్య ప్రజల శ్రేయస్సును కాదని, కేవలం కొద్దిమంది టెక్ దిగ్గజాల ప్రయోజనాల కోసమే పాలసీలు మారుస్తున్నాయి. నైపుణ్యం ఉన్న టెక్ నిపుణుల అభిప్రాయాలను, వారి ఆందోళనలను కనీసం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాల ఈ కార్పొరేట్ అనుకూల విధానాలు మారకపోతే... చరిత్ర పాలకులను క్షమించదు. టెక్నాలజీ అనేది మనిషి జీవితాన్ని సుఖమయం చేయడానికి రావాలి కానీ... మనిషి జీవితాన్నే శూన్యం చేయడానికి కాదు. పోప్ లూథర్ తన సందేశం ముగింపులో అన్నట్లు, మనుషులు ఎంత బలహీనులైనా, పరిమితులు ఉన్నవారైనా... మనిషి స్థానాన్ని, వారి సామర్థ్యాన్ని, ముఖ్యంగా ప్రేమానురాగాలను ఏ యంత్రమూ భర్తీ చేయలేదు, భర్తీ చేయకూడదు. నైపుణ్యం ఉన్న మానవ వనరులే ఏ దేశానికైనా అసలైన బలం. ఆ బలాన్ని బలహీనతగా మార్చే ఏ సాంకేతికత అయినా సమాజానికి ప్రమాదకరమే. ఇప్పటికైనా ప్రపంచ పాలకులు, మన దేశ పాలకులు కళ్ళు తెరవాలి. ఏఐ పేరుతో జరుగుతున్న ఈ మానవ వనరుల వినాశనాన్ని, కార్పొరేట్ అత్యాశను అడ్డుకోవడానికి కఠినమైన నియంత్రణ చట్టాలు తీసుకురావాలి. లేకపోతే... రేపు పొద్దున రోబోలు రాజ్యమేలుతుంటాయి, మనుషులు ఆకలితో అలమటిస్తుంటారు. ఆ రోజున పాలకులారా... చరిత్ర మిమ్మల్ని క్షమించదు!

ఇప్పటికే ఏఐ పేరుతో ప్రపంచవ్యాప్తంగా వేలాది మందిని, భారతదేశంలో కూడా లక్షలాది మంది టెక్ నిపుణులను కంపెనీలు లే ఆఫ్స్ పేరుతో నికృష్టంగా రోడ్డున పడేశారు. ఏ తప్పు చేయని టెక్ నిపుణులు ఇవాళ నిరాశలో మునిగిపోయారు. మరి ఈ విద్యావంతులు, బుద్ధిజీవులు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యువత... ఉద్యోగాలు లేక, వేరే వ్యాపకాలకు దిగితే సమాజానికి ఎంత పెద్ద నష్టం జరుగుతుందో పాలకులు ఎందుకు గ్రహించడం లేదు? మహాత్మా గాంధీ ఒక అద్భుతమైన మాట చెప్పారు. "పని లేని మేధస్సు... సాతాను కర్మాగారం. నైతికత లేని విజ్ఞానం సమాజానికి తీవ్రమైన హాని చేస్తుందని" ఒక మేధావికి, ఒక సాంకేతిక నిపుణుడికి సరైన పని కల్పించకపోతే... ఆ మేధస్సు వినాశనానికి దారితీసే అవకాశం ఉంది. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, సమాజంలో అశాంతి పెరగడానికి ఈ నిరుద్యోగమే కారణం కాదా? చదువుకున్న యువత సమాజంపై కక్ష పెంచుకునేలా పాలకులు ఎందుకు ప్రవర్తిస్తున్నారు? వారు వేరే అసాంఘిక వ్యాపకాలకు దిగితే, సమాజంలో శాంతిభద్రతలు క్షీణిస్తే... ఆ నష్టాన్ని ప్రభుత్వాలు భరించగలవా? లే ఆఫ్స్ అనేవి కేవలం కంపెనీల అంతర్గత విషయం కాదు... అవి సమాజ పునాదులను కదిలించే సామాజిక విపత్తులు. దీనిని పాలకులు గుర్తించకపోవడం వారి మేధో దివాలాకోరుతనానికి నిదర్శనం. ఇక అన్నిటికంటే భయంకరమైన అంశం... భవిష్యత్తు తరాల పరిస్థితి ఏంటి? ప్రతి చిన్న విషయానికి, హోంవర్క్ దగ్గర నుంచి రీసెర్చ్ వరకు అన్నిటికీ ఏఐ టూల్స్ వాడేస్తుంటే... భవిష్యత్తు తరాలు పూర్తిగా తమ సొంత ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను కోల్పోయి, టెక్నాలజీకి బానిసలయ్యే ప్రమాదం ఉంది కదా! ఆ విషయం ఈ పాలకులకు ఎందుకు పట్టడం లేదు? సిలికాన్ వ్యాలీ సృష్టించిన ఈ సాంకేతిక ఏకరూపత వెనుక బైబిల్ లోని "టవర్ ఆఫ్ బాబెల్" నాటి అహంకారం దాగి ఉందని పోప్ లూథర్ హెచ్చరించారు. మానవాళి ఒకే సాంకేతిక భాషతో దైవత్వాన్ని సవాలు చేయాలని చూస్తే అది తీవ్రమైన విచ్ఛిన్నానికే దారితీస్తుంది. పైగా, బాల్య దశలో సాంకేతిక పరిజ్ఞానానికి మితిమీరి గురికావడం వల్ల నిద్రలేమి, ఏకాగ్రత లోపించడం, మానసిక బంధాలు తెగిపోవడం వంటి భయంకరమైన మానసిక రుగ్మతలు ఉత్పన్నమవుతున్నాయని వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒకచోట హెచ్చరించారు. సాంకేతికత మన మానవ సంబంధాలను, మానవ మేధస్సును దాటి వెళ్ళిపోయిన రోజు... ప్రపంచం కేవలం మూర్ఖుల తరంతో నిండిపోతుందని. ఇవాళ ఐన్‌స్టీన్ అన్న ఆ మూర్ఖుల తరం కళ్లముందే తయారవుతోంది. మనుషులు ఆలోచించడం మానేస్తున్నారు. మెదడుకు పని పెట్టడం లేదు. కంపెనీలు కేవలం ప్రస్తుత లాభాలను చూసుకుని మురిసిపోతున్నాయి. కానీ రేపు పొద్దున, భవిష్యత్ తరాల నుంచి సరికొత్త మానవ మేధస్సు, సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలు రాకపోతే... టెక్నాలజీ అక్కడితో ఆగిపోదా? ఏఐ అనేది మనిషి సృష్టించిన డేటా ఆధారంగానే పనిచేస్తుంది. మరి మనుషులే కొత్తగా ఆలోచించడం మానేస్తే... ఏఐకి కొత్త డేటా ఎక్కడి నుంచి వస్తుంది? టెక్నాలజీ అక్కడితో స్తంభించిపోదా? మానవ మేధస్సు లేని రోజున ఏ సాంకేతికత అయినా ఒక జడపదార్థం మాత్రమే అవుతుంది. అసలు సమాజ శ్రేయస్సును కాంక్షించని ఈ ఏఐ కార్పొరేట్ కంపెనీల కూటమికి ప్రభుత్వాలు ఎందుకు అంతగా ప్రాధాన్యత ఇస్తున్నాయి? దేశంలో పేదరికం ఉంది, తాగునీటి కొరత ఉంది, వైద్య సదుపాయాలు లేవు... వీటన్నిటినీ వదిలేసి, ఏఐ రీసెర్చ్ సెంటర్ల కోసం, గ్లోబల్ టెక్ సదస్సుల కోసం వందల కోట్ల ప్రజా ధనాన్ని ప్రభుత్వాలు ఎందుకు తగలేస్తున్నాయి? ప్రముఖ ఆర్థికవేత్త నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ ఒక అద్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. "అభివృద్ధి అంటే కేవలం సాంకేతికత లేదా మార్కెట్ విస్తరణ కాదు... మానవ సామర్థ్యాలను, వారి జీవన ప్రమాణాలను పెంపొందించడమే అసలైన అభివృద్ధి అని" కానీ ఇవాళ ప్రభుత్వాలు అమర్త్యసేన్ మాటలను తుంగలో తొక్కాయి. సామాన్య ప్రజల శ్రేయస్సును కాదని, కేవలం కొద్దిమంది టెక్ దిగ్గజాల ప్రయోజనాల కోసమే పాలసీలు మారుస్తున్నాయి. నైపుణ్యం ఉన్న టెక్ నిపుణుల అభిప్రాయాలను, వారి ఆందోళనలను కనీసం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాల ఈ కార్పొరేట్ అనుకూల విధానాలు మారకపోతే... చరిత్ర పాలకులను క్షమించదు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

సోమవారం -13 -జూన్ - 2026

# పాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో కొత్త అడుగు.. నూతన ఔషధంతో రెట్టింపైన జీవన కాలం..



ఇటీవలి కాలంలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో పెద్దగా పురోగతి కనిపించకపోవడంతో ఈ వ్యాధిని ఎదుర్కొంటున్న రోగులకు కొత్త ఆశలు చాలా అరుదుగా లభించాయి. అయితే తాజాగా నిర్వహించిన ఒక అంతర్జాతీయ అధ్యయనం ఫలితాలు వైద్య రంగంలో ఆశాజనక సంకేతాలను పంపించాయి. డారాక్సాన్‌రాసిబ్ అనే ప్రయోగాత్మక ట్యాబ్లెట్ అధునాతన దశలో ఉన్న ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ రోగుల జీవితకాలాన్ని గణనీయంగా పెంచగలుగుతుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ ఔషధం క్యాన్సర్ కణాల పెరుగుదలకు కారణమయ్యే KRAS అనే జన్యు మార్పు చెందిన ప్రోటీన్‌ను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తుంది. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసుల్లో 90 శాతానికి పైగా ఈ ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుండగా, దాన్ని లక్ష్యంగా చేసుకునే సమర్థవంతమైన చికిత్సను అభివృద్ధి చేయడం దశాబ్దాలుగా సవాలుగానే ఉంది.

## 500 మందిపై అధ్యయనం..

మెటాస్టాటిక్ ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 500 మంది రోగులపై నిర్వహించిన అధ్యయనంలో, ఒక వర్గానికి డారాక్సాన్‌రాసిబ్ ట్యాబ్లెట్లను ఇవ్వగా, మరొక వర్గానికి అదనపు కీమోథెరపీ అందించారు. గత చికిత్సలకు స్పందించడం ఆపేసిన రోగులనే ఈ పరిశోధనలో ఎంపిక చేశారు. అధ్యయనం ప్రకారం, డారాక్సాన్‌రాసిబ్ తీసుకున్న రోగులు సగటున 13.2 నెలలు జీవించగా, కీమోథెరపీ పొందిన రోగులు 6.7 నెలలు మాత్రమే జీవించారు. అంటే ఈ కొత్త ఔషధం జీవనకాలాన్ని దాదాపు రెండింతలు పెంచినట్లు గుర్తించారు. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో కీమోథెరపీపై ఇంత స్పష్టమైన ఆధిక్యం చూపిన తొలి ఔషధంగా ఇది నిలిచింది. ఈ ట్యాబ్లెట్లను తీసుకున్న రోగుల్లో కణతుల పరిమాణం తగ్గడంతోపాటు నొప్పి కూడా తగ్గినట్లు పరిశోధకులు తెలిపారు. అంతేకాకుండా, వారి జీవన నాణ్యత మెరుగుపడిందని, చికిత్సను ఎక్కువకాలం కొనసాగించగలిగారని వెల్లడించారు. పరిశోధన విశ్లేషణ పూర్తయ్యే సమయానికి కూడా పలువురు రోగులు ఈ ఔషధాన్ని కొనసాగిస్తుండడం గమనార్హం.

## కీమో సైడ్ ఎఫెక్ట్స్ కన్నా తక్కువే..

అయితే ఈ ఔషధం పూర్తిస్థాయి నివారణను అందించకపోయినా, దాని ప్రభావం కాలక్రమేణా తగ్గిపోయే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. అయినప్పటికీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సలతో పోలిస్తే దీన్ని ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. డారాక్సాన్‌రాసిబ్ వాడకంలో ప్రధానంగా చర్మంపై తీవ్రమైన దద్దుర్లు, నోటి పుండ్లు వంటి దుష్ప్రభావాలు కనిపించాయి. అయితే తీవ్రమైన కీమోథెరపీ దుష్ప్రభావాలతో పోలిస్తే ఇవి తక్కువగా ఉన్నాయని అధ్యయనం సూచించింది. ఈ పరిశోధనకు ఔషధ తయారీ సంస్థ రివల్యూషన్స్ మెడిసిన్స్ నిధులు సమకూర్చింది. అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ ఈ ఔషధానికి వేగవంతమైన సమీక్ష ప్రక్రియను చేపట్టాలని యోచిస్తోంది. అంతవరకు అర్హత కలిగిన రోగులకు ప్రత్యేక అనుమతుల ద్వారా ఈ చికిత్స అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు కొనసాగుతున్నాయి.

## క్యాన్సర్ పరిశోధనలకు మరింత ఊతం..

ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన క్యాన్సర్లలో ఒకటి. ప్రారంభ దశలో గుర్తించడం కష్టమవడం వల్ల ఇది తరచూ ఇతర అవయవాలకు వ్యాపించిన తర్వాతే బయటపడుతుంది. అమెరికాలో ఈ ఏడాది సుమారు 67 వేల కొత్త కేసులు నమోదయ్యే అవకాశం ఉండగా, 52 వేల మందికి పైగా ఈ వ్యాధితో మరణించే అవకాశముందని అంచనా. కొత్త ఔషధం విజయంతో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ పరిశోధనలకు మరింత ఊతం లభించే అవకాశముంది. ప్రస్తుతం KRAS జన్యు మార్పులను లక్ష్యంగా చేసుకుని పలు కొత్త ఔషధాలు అభివృద్ధి దశలో ఉన్నాయి. అలాగే శస్త్రచికిత్స అనంతరం క్యాన్సర్ మళ్లీ రాకుండా నిరోధించేందుకు రోగనిరోధక వ్యవస్థను శిక్షణ ఇచ్చే వ్యాక్సిన్లపై కూడా పరిశోధనలు కొనసాగుతున్నాయి. డారాక్సాన్‌రాసిబ్ పూర్తి నివారణ కాకపోయినా, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో కొత్త అధ్యాయానికి నాంది పలికే అవకాశమున్న కీలక అభివృద్ధిగా వైద్య నిపుణులు భావిస్తున్నారు.

# సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఆరోగ్య పద్ధతులను ఫాలో అవుతున్నారా.. అయితే జాగ్రత్త..



సోషల్ మీడియా యుగంలో ఆరోగ్యానికి సంబంధించిన చిట్కాలు, ట్రెండ్‌లు, తక్షణ ఫలితాలు ఇస్తాయనే వాదనలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ ఆరోగ్యం లేదా గట్ హెల్త్‌కు సంబంధించిన అనేక సలహాలు సోషల్ మీడియా వేదికలపై వైరల్ అవుతున్నాయి. అయితే వాటిలో ప్రతి ట్రెండ్‌కు శాస్త్రీయ ఆధారాలు ఉండవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంటర్నెట్‌లో విస్తృతంగా ప్రచారం పొందుతున్న కొన్ని గట్ హెల్త్ ట్రెండ్‌లు వాస్తవానికి ప్రయోజనాల కంటే సమస్యలను ఎక్కువగా కలిగించే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం చాలామంది ఫైబర్ మ్యాక్సింగ్ పేరుతో ఒకేసారి అధిక మొత్తంలో ఫైబర్ తీసుకోవడం ప్రారంభిస్తున్నారు. సైలియం, ఇన్యులిన్, చియా గింజలు వంటి ఫైబర్ అధికంగా ఉండే పదార్థాలను ఒకే స్మూతీలో కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని భావిస్తున్నారు. అయితే ఒక్కసారిగా అధిక ఫైబర్ తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. గట్ మైక్రోబయోమ్ కొత్త ఆహార మార్పులకు అలవాటు పడేందుకు సమయం అవసరం. అందుకే ఫైబర్ మోతాదును క్రమంగా పెంచుకోవడం మంచిది.

## పచ్చి పాలు వద్దు..

మరోవైపు ప్రతి వంటకాన్ని బీఫ్ టాలోలో వండే అలవాటు కూడా సోషల్ మీడియాలో ప్రాచుర్యం పొందుతోంది. అయితే ఇందులో సంతృప్త కొవ్వులు అధికంగా ఉండటంతో అధిక మోతాదులో తీసుకుంటే గట్‌లో హానికరమైన బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా పేగుల రక్షణ వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది. పాశ్చరైజ్ చేయని పచ్చి పాలు గట్ ఆరోగ్యానికి మేలు చేస్తాయనే నమ్మకం కూడా ఇటీవలి కాలంలో బాగా వ్యాపించింది. అయితే ఇలాంటి పాలలో సాల్మొనెల్లా, ఈ-కోలి, లిస్టీరియా వంటి ప్రమాదకర బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. ఇవి తీవ్రమైన జీర్ణ సంబంధిత ఇన్‌ఫెక్షన్లకు కారణమవుతాయి. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, బలహీన రోగనిరోధక శక్తి ఉన్నవారికి ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది.

## క్లోరోఫిల్ వాటర్ సేఫ్ కాదు..

అలాగే గట్ డీటాక్స్ పేరుతో క్లోరోఫిల్ వాటర్ తాగడం కూడా ఇటీవల ట్రెండ్‌గా మారింది. అయితే మన జీర్ణవ్యవస్థకు ప్రత్యేకంగా డీటాక్స్ అవసరం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్లోరోఫిల్ వాటర్ వల్ల గట్ ఆరోగ్యం మెరుగుపడుతుందనే అంశానికి సరైన శాస్త్రీయ ఆధారాలు లేవు. దీనికి బదులుగా సహజ కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవడం మరింత ప్రయోజనకరం. సోషల్ మీడియాలో వైరల్ అయిన బీన్‌టాక్ ఛాలెంజ్ లో రోజుకు రెండు కప్పుల బీన్స్ తినాలని ప్రోత్సహిస్తున్నారు. బీన్స్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉండటం నిజమే అయినప్పటికీ, ఒక్కసారిగా అంత మోతాదులో తీసుకోవడం చాలామందిలో కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల బీన్స్ వినియోగాన్ని కూడా క్రమంగా పెంచుకోవడం ఉత్తమం.

## హెర్బల్ ఉత్పత్తులు..

ఇక పారాసైట్ క్లెన్స్ పేరుతో మార్కెట్లో లభించే కొన్ని హెర్బల్ ఉత్పత్తులు కూడా విస్తృత ప్రచారం పొందుతున్నాయి. సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల్లో కనిపించే చాలా జీర్ణ సమస్యలకు పరాన్నజీవులు కారణం కావు. ఇలాంటి క్లెన్స్ ఉత్పత్తులు పేగులను చికాకు పెట్టడమే కాకుండా, పోషకాహార లోపాలకు కూడా దారితీసే అవకాశం ఉంటుంది. గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సోషల్ మీడియాలో కనిపించే ప్రతి ట్రెండ్‌ను అనుసరించాల్సిన అవసరం లేదు. శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఆహారపు అలవాట్లు, సమతుల ఆహారం, తగినంత నీరు, క్రమమైన వ్యాయామం వంటి దీర్ఘకాలిక ఆరోగ్యకరమైన పద్ధతులే జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

# ఏఐ క్లిక్.. ప్రాజెక్టుకు కిక్

**ఇంజనీరింగ్ విద్యలో సరికొత్త ఒరవడి**

**ఓపెన్ ఏఐతో డీ బగ్గింగ్.. గిట్‌హబ్‌తో ప్రాజెక్టులో స్పీడ్ క్యాన్వా మేజిక్‌తో సూపర్ డిజైన్..రోబోటిక్స్‌కు ఆటోమేటెడ్ కోడ్**

**అన్ని ఇంజనీరింగ్ కాలేజీల్లోనూ వాడాలంటూ వర్సిటీలకు ఏఐసీటీఈ సూచన**

ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రాజెక్టు వర్క్ స్వరూపం పూర్తిగా మారబోతోంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై ఆధారపడాల్సిన పరిస్థితి వస్తోంది. దీనికోసం కొన్ని ప్రత్యేక టూల్స్ కూడా సిద్ధమయ్యాయి. దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీలు ఇప్పటికే ఏఐ ఆధారిత ప్రాజెక్టు వర్క్‌లు చేస్తున్నాయి. విద్యార్థి సృజనాత్మకతకు కొత్త సాంకేతికత ఉపయోగపడుతోందని నిపుణులు అంటున్నారు. ఇటీవల దీనిపై అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) అధ్యయనం చేసింది. ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలో లభించే సరికొత్త టూల్స్‌ను అన్ని కాలేజీలు అనుసరించాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. ఈ మేరకు ఇటీవల దేశంలోని అన్ని యూనివర్సిటీలకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజనీరింగ్ విద్యలో నైపుణ్యం పెంచేందుకు ప్రాజెక్టు వర్క్ కీలకం. టెక్నాలజీ మార్పులకు అనుగుణంగా ఏఐ ద్వారా దీనిని చేయడం వల్ల నాణ్యత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

## విభిన్న టూల్స్

ఇంజనీరింగ్ విద్యార్థులకు తొలి ఏడాది నుంచి ప్రాజెక్టు వర్క్ చేయడానికి, అవసరమైన సలహాలు ఇవ్వడానికి అనేక టూల్స్ సిద్ధంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించిన ప్రతి డేటాను క్లౌడ్ ద్వారా ఏఐ తీసుకుంటుంది. కేవలం విద్యార్థి చదివే రాష్ట్రానికే పరిమితం కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమాచార సేకరణకు ఏఐ టూల్స్ ఉపయోగపడతాయి. ప్రపంచ స్థాయిలో ఇంజనీరింగ్ విద్య, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని వాటిని రూపొందించారు.



‘ ఓపెన్ ఏఐ రూపొందించిన చాట్ జీపీటీ ద్వారా ప్రాజెక్ట్ ఐడియాలు, కోడింగ్, డీ బగ్గింగ్, డాక్యుమెంటేషన్ పనులు సులభమవుతాయి.

‘ గిట్‌హబ్ కాపిలాట్ కోడ్ ఆటోమేటిక్‌గా పనులను సూచిస్తూ సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టుల అభివృద్ధిని వేగవంతం చేస్తోంది.

‘ గూగుల్ జెమినీ డేటా విశ్లేషణ, సాంకేతిక నివేదికలు, ప్రజెంటేషన్ల తయారీలో ఉపయోగపడుతోంది.

‘ ఆంత్రోపిక్ అభివృద్ధి చేసిన క్లాడ్ పెద్ద డాక్యుమెంట్లను విశ్లేషించడం, పరిశోధన నివేదికలను రూపొందించడంలో సహకరిస్తోంది.

‘ పర్‌ప్లెక్సిటీ ఏఐ పరిశోధనకు అవసరమైన మూలాలను వేగంగా గుర్తించి సమాచారాన్ని అందిస్తోంది.

‘ కాన్వా మేజిక్ డిజైన్ ప్రాజెక్టు ప్రజెంటేషన్లు, పోస్టర్లు, డిజైన్‌లను ఏఐ సహాయంతో రూపొందిస్తోంది.

## కోడింగ్‌లోనూ ఏఐ కీలకం

కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు కోడ్ అభివృద్ధికి ఏఐను విస్తృతంగా ఉపయోగిస్తుండగా, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ విద్యార్థులు కూడా వెనుకబడటం లేదు. సర్క్యూట్ డిజైన్ల కోసం ఏఐ ఆధారిత సిమ్యులేషన్ టూల్స్ వాడుతున్నారు. రొబోటిక్స్ ప్రాజెక్టులకు ఆటోమేటెడ్ కోడ్ జనరేషన్ వాడకం పెరిగింది. క్యాడ్ మోడలింగ్‌కు జనరేటివ్ డిజైన్ సాఫ్ట్‌వేర్, ఐవోటీ ప్రాజెక్టులకు సెన్సార్ ఇంటిగ్రేషన్ సూచనలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. డేటా సైన్స్ ప్రాజెక్టులకు ఆటోమేటెడ్ అనలిటిక్స్ ప్లాట్‌ఫాంలు అందుబాటులో ఉన్నాయి. వచ్చే ఐదేళ్లలో ఇంజనీరింగ్ ప్రాజెక్టు వర్క్‌లో ఏఐ కీలకంగా మారనుంది. సమస్య ఎంపిక నుంచి ప్రొటోటైప్ రూపకల్పన, పరీక్షలు, డాక్యుమెంటేషన్, ప్రజెంటేషన్ వరకు ప్రతి దశలో ఏఐ సహాయకారిగా వ్యవహరించే పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ఇంజనీరింగ్ విద్యలో సృజనాత్మకత, ఆవిష్కరణ, పరిశ్రమ అనుసంధానం కొత్త స్థాయికి చేరుకునే అవకాశం ఉందని విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# ఏఐ రేసులో గూగుల్ మహా వ్యూహం




కృత్రిమ మేధ(ఏఐ) రంగంలో గ్లోబల్ లీడర్‌గా నిలిచేందుకు గూగుల్ మాతృ సంస్థ ‘ఆల్ఫాబెట్ ఇంక్’ కళ్లు చెదిరే స్థాయి పెట్టుబడులకు తెరలేపింది. ఏఐ వ్యయ ప్రణాళికల కోసం నిధుల సమీకరణను భారీగా పెంచుతూ సంచలన నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల క్రితమే ప్రకటించిన 80 బిలియన్ డాలర్ల ఆఫర్‌ను, తాజాగా 84.75 బిలియన్ డాలర్లకు (సుమారు 85 బిలియన్ డాలర్లు) పెంచుతున్నట్లు సంస్థ ప్రకటించింది. సాధారణంగా భారీ టెక్ కంపెనీలు షేర్ల బైబ్యాక్‌లకే మొగ్గు చూపుతాయి. కానీ అందుకు భిన్నంగా ఆల్ఫాబెట్ ఇంత పెద్ద మొత్తంలో ఈక్విటీని ఆఫర్ చేయడం ద్వారా మార్కెట్ నుంచి నగదు సేకరించడం టెక్ చరిత్రలోనే అత్యంత అరుదైన పరిణామంగా నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## నిధుల సమీకరణను విశ్లేషిస్తే..

ఈ మెగా ఫండ్ రైజింగ్ ప్లాన్‌ను ఆల్ఫాబెట్ అత్యంత వ్యూహాత్మకంగా విభజించింది. ఈ ఏడాది మూడో త్రైమాసికం (క్యూ3) నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రోగ్రామ్ ద్వారా బహిరంగ మార్కెట్లో నేరుగా వాటాలను విక్రయించి 40 బిలియన్ డాలర్లు సేకరిస్తారు. ప్రఖ్యాత ఇన్వెస్టర్ వారెన్ బఫెట్‌కు చెందిన బెర్క్‌షైర్ హాత్వే ఇంక్‌తో 10 బిలియన్ డాలర్ల విలువైన భారీ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. క్లాస్ ఏ కామన్ స్టాక్, క్లాస్ సీ క్యాపిటల్ షేర్ల రూపంలో 18 బిలియన్ డాలర్లను సేకరించబోతున్నట్లు తెలుస్తుంది. మిగిలిన 16.75 బిలియన్ డాలర్లను డిపాజిటరీ షేర్ల ద్వారా భర్తీ చేయనున్నారు.

## మెగా డీల్

బ్లూమ్‌బెర్గ్ డేటా ప్రకారం.. ఆల్ఫాబెట్ గతంలో అనుకున్న 80 బిలియన్ డాలర్ల మార్కుతోనే గ్లోబల్ ఈక్విటీ క్యాపిటల్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద లావాదేవీగా రికార్డు సృష్టించడానికి సిద్ధమైంది. గతంలో బ్రెజిలియన్ చమురు దిగ్గజం ‘పెట్రోలియో బ్రెసిలిరో ఎస్ఏ’(పెట్రోబ్రాస్) సాధించిన 70 బిలియన్ డాలర్ల రికార్డు అమ్మకాలను ఆల్ఫాబెట్ తాజా ఆఫర్ వెనక్కి నెట్టేయనుంది. సాధారణంగా గూగుల్ లాంటి క్యాష్-రిచ్ కంపెనీలు తమ షేర్ల విలువను పెంచడానికి బైబ్యాక్ విధానాన్ని ఎంచుకుంటాయి. కానీ, దానికి భిన్నంగా ఈక్విటీని విక్రయించి 85 బిలియన్ డాలర్ల భారీ నిధులు సమకూర్చుకుంటోందంటే.. ఏఐ రేసులో ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో నిలవాలనే గూగుల్ దూకుడు స్పష్టమవుతోందని కొందరు నిపుణులు చెబుతున్నారు.

## ఎన్విడియాకు గట్టి పోటీ.. సొంత చిప్‌లపై గురి!

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏఐ ప్రాసెసర్ల మార్కెట్లో ఎన్విడియా కార్ప్ ఆధిపత్యం నడుస్తోంది. అయితే, విపరీతమైన కంప్యూటింగ్ శక్తి అవసరమయ్యే ఈ పరిశ్రమలో ఎన్విడియాకు ప్రత్యామ్నాయంగా గూగుల్ తన సొంత ఏఐ చిప్‌లైన ‘టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లు’(టీపీయూ)పై దృష్టి పెట్టింది. ఈ అంతర్గత చిప్స్ టెక్నాలజీని తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికే ఈ నిధులను ప్రధానంగా వినియోగించనున్నట్లు సమాచారం. మరోవైపు, జనరేటివ్ ఏఐ సాంకేతికతను పూర్తిస్థాయిలో అందిపుచ్చుకోవడానికి గూగుల్‌తో పాటు మైక్రోసాఫ్ట్, మెటా వంటి మెగా కంపెనీలు కూడా ఏఐ డేటా సెంటర్ల నిర్మాణంలో పోటీ పడుతున్నాయి. దీనివల్ల పరిశ్రమలో మూలధన వ్యయాలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి.

# ప్రయోగం నుంచి వినియోగం వైపు

**ఏఐ మోడల్స్‌ని ఉపయోగించడంలో ముందున్న ఐటీ కంపెనీలు**

**లిస్టులో టీసీఎస్, ఇన్ఫీ, విప్రో**

**3 లక్షలకు పైగా ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ అందుబాటులో**

న్యూఢిల్లీ: దేశీ ఐటీ పరిశ్రమ కృత్రిమ మేధ (ఏఐ) ప్రాజెక్టులను ప్రయోగాత్మకంగా పరీక్షించే దశ నుంచి క్రమంగా విస్తృతంగా వినియోగించే దశ వైపు మళ్లుతున్నాయి. సంస్థాగతంగా కార్యకలాపాలకు సంబంధించి పూర్తి స్థాయిలో ఏఐ ఏజెంట్లను అనుసంధానం చేసుకుంటున్నాయి. గత ఆరు నెలల వ్యవధిలో దేశీ ఐటీ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, విప్రో సంస్థలు మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్ వినియోగాన్ని మూడు లక్షల మందికి పైగా ఉద్యోగులకు అందుబాటులోకి తెచ్చాయి. తద్వారా అంతర్జాతీయంగా భారీ స్థాయిలో ఏఐని వినియోగిస్తున్న దిగ్గజాల సరసన చేరాయి. భారత్‌లో గణనీయంగా సిబ్బంది ఉన్న యాక్సెంచర్ కూడా వేల కొద్దీ ఉద్యోగులకు కోపైలట్‌ని అందుబాటులోకి తెచ్చే ప్రక్రియ చేపట్టింది. ‘రోజువారీ ఉత్పాదకతను పెంచుకునేందుకు, కలిసి పనిచేయడాన్ని ప్రోత్సహించేందుకు, తెలివిగా నిర్ణయాలను తీసుకోవడంలోను తోడ్పడేందుకు మేము 1,00,000 మంది సిబ్బందికి మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్‌ని అందుబాటులోకి తెచ్చాం‘ అని టీసీఎస్ సీఈవో కె. కృతివాసన్ తెలిపారు. సంస్థ రోజువారీ కార్యకలాపాల్లో టెక్నాలజీని భారీగా వినియోగించడం ద్వారా అవకాశాలను మరింతగా అందిపుచ్చుకోవచ్చని ఇన్ఫోసిస్ సీఈవో సలిల్ పరేఖ్ తెలిపారు. ఏఐని తాము రోజువారీ పనుల్లో అనుసంధానిస్తున్నామని, తద్వారా ఉత్పాదకతను పెంచుకోవడం, నిర్ణయాలను పక్కాగా అమలుచేయడం, ఆవిష్కరణలను వేగవంతం చేయడంలాంటి అంశాలకు ఏఐ ఉపయోగపడుతుందని విప్రో సీఈవో శ్రీని పల్లియా తెలిపారు.

## కలిసి పని చేసే హైబ్రిడ్ విధానం..

ఏఐ కార్యకలాపాలను కేవలం స్టాండెలోన్ సాధనాలుగా కాకుండా మనుషులు, ఏజెంట్లు కలిసి



పని చేసే విధానంగా తీర్చిదిద్దుకోవడంపై కంపెనీలు కసరత్తు చేస్తున్నాయి. మైక్రోసాఫ్ట్‌కి చెందిన వర్క్ ట్రెండ్స్ ఇండెక్స్ 2026 ప్రకారం ఈ తరహా ఏఐ వినియోగం .. ప్రాథమిక ఆటోమేషన్ పరిధిని దాటి విశ్లేషణ, సమస్యల పరిష్కారంలాంటి పనులను సులభతరం చేస్తోంది. కంపెనీవ్యాప్తంగా ఏఐని ఉపయోగించడం వల్ల దేశీ ఐటీ దిగ్గజాలకు భారీగా ఆదా అవుతోంది. ప్రతి మూడు నెలలకు 2,50,000 ఫుల్ టైమ్ పనిదినాల సమయం ఆదా అవుతోందని విప్రో తెలిపారు. అలాగే తమ సిబ్బంది 29,000 పైగా కస్టమ్ ఏఐ ఏజెంట్లను రూపొందించినట్లు వివరించారు. ఇక టీసీఎస్ విషయానికొస్తే.. నిర్దిష్ట పని పూర్తి చేసేందుకు పట్టే సమయం దాదాపు 35 శాతం మేర తగ్గింది. దేశీ ఐటీ పరిశ్రమ పరిమాణం దాదాపు 300 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

## ఏఐ డీప్‌ఫేక్‌లతో వ్యాపారానికి రిస్కు విప్రో వెల్లడి

ఏఐ వినియోగం వేగవంతం కావడమనేది రిస్న?కలతో కూడుకున్న వ్యవహారమని ఐటీ దిగ్గజం విప్రో హెచ్చరించింది. లోపభూయిష్టమైన అల్గోరిథంలు, పక్షపాత ధోరణులు, మారిపోతున్న నిబంధనలు, డీప్‌ఫేక్‌లు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మొదలైన వాటి రీత్యా తమ వ్యాపారానికి లీగల్‌గా, ఆర్థికంగా, పేరు ప్రతిష్ఠలపరంగా ముప్పు వాటిల్లే అవకాశం ఉందని 2025--26 ఆర్థిక సంవత్సరం వార్షిక నివేదికలో కంపెనీ పేర్కొంది. తమ క్లయింట్లకు అందించే సేవల్లోనూ, అంతర్గతంగా కార్యకలాపాల్లోను జనరేటివ్, అటానామస్ ఏఐని విస్తృతంగా వినియోగిస్తున్నప్పటికీ ఈ సాంకేతికత విషయంలో అనిశ్చితి నెలకొందని వివరించింది. పరిమిత స్థాయి మానవ జోక్యంతో ఏఐ సిస్టమ్‌లు పని చేయడం వల్ల అనుకోని ఫలితాలు వచ్చే రిస్న?కలు ఉన్నాయని పేర్కొంది.

ఈ సర్వీసుల్లో లోపాల వల్ల ప్రాజెక్టుల్లో జాప్యం లాంటి రిస్కులు ఉండొచ్చని విప్రో తెలిపింది.

## కొన్ని సర్వీసులకు డిమాండ్ తగ్గుతుంది

ఏఐ ఆటోమేషన్ పెరగడం, సామర్థ్యాలు మెరుగుపడటం, క్లయింట్ టూల్స్‌ని వినియోగించడం లాంటి అంశాల వల్ల నిర్దిష్ట కోర్ సర్వీసులకు డిమాండ్ తగ్గొచ్చని విప్రో పేర్కొంది. ఫలితంగా ధరలు, లాభాల మార్జిన్లు, సర్వీసులపై ప్రతికూల ప్రభావం పడొచ్చని వివరించింది. అలాగే ఏఐ వినియోగంతో లీగల్, నియంత్రణ సంస్థ నిబంధనల అమలుపరంగా కూడా సవాళ్లు ఎదురుకావచ్చని పేర్కొంది. ఒకవేళ ఏఐ ఎనబుల్డ్ సొల్యూషన్స్ వల్ల క్లయింట్లకు, వారి కస్టమర్లకు లేదా థర్డ్ పార?టలకు హాని జరిగితే తమ సంస్థ లిటిగేషన్లు, నియంత్రణ సంస్థ చర్యలను ఎదుర్కొనాల్సి రావొచ్చని విప్రో తెలిపింది. విప్రో ఐటీ సర్వీసుల్లో 62 శాతం ఆదాయం అమెరికన్ దేశాల నుంచి, 27 శాతం యూరప్ దేశాల నుంచి ఉంటోంది. అయితే, పశ్చిమాసియా, దక్షిణాసియాలో ఉద్రిక్తతల వల్ల సరఫరా వ్యవస్థ దెబ్బతినొచ్చని, ద్రవ్యోల్బణపరమైన ఒత్తిడిళ్లు పెరగొచ్చని, వ్యాపారాలపై విశ్వసనీయత తగ్గొచ్చని విప్రో పేర్కొంది. ఫలితంగా క్లయింట్లు టెక్నాలజీపై వ్యయాలను తగ్గించుకోవడానికి లేదా జాప్యం చేయడానికి దారి తీయొచ్చని వివరించింది. ఇక దేశీయంగా పెరుగుతున్న వేతన వ్యయాల కారణంగా అమెరికా, యూరప్‌లోని టెక్ కంపెనీలతో పోలిస్తే మన కంపెనీలకు పోటీపడే సామ ర్థ్యాలు తగ్గొచ్చని తెలిపింది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\